RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 55, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, శుక్రవారం - 30 - మే - 2025 , వెల రూ.5/-

# బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్..కవిత

- లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపమా?
- జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే వ్యతిరేకించా
- కడుపులో బిడ్డను పెట్టుకుని ఉద్యమంలో పనిచేశా
- భారాస ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్: భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు తాను అంతర్గతంగా ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ ఎలా లీక్ అయిందని ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. కట్టడి చేయమంటే పెయిడ్ సోషల్ మీడియాలో విమర్శిస్తున్నారని ఆరోపించారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు.

**లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపమా?**

"కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే నేతలెవరూ స్పందించకపోతే ఎలా? నాకు నీతులు చెబుతూ కోవర్టులు ఉన్నారంటున్నారు. నా మీద పడి ఏడిస్తే ఎలా?ఇంటి ఆడబిడ్డ గురించి

మిగతా.. 2లో

# ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

## కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా

- ★రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం
- ★అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు
- ★వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది
- ★2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి
- ★వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు
- ★ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం



కడప: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేవుని గడపలో తొలి మహానాడు సూపర్ హిట్ అయిందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. మహానాడు బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ...



కడప..తెలుగుదేశం పార్టీ అడ్డా అన్నారు. అది నిరూపించేందుకే ఇక్కడ మహానాడు నిర్వహించామన్నారు. " అన్ని దారులు కడపవైపే ఉన్నాయి.. పార్టీ శ్రేణులతో కడప దిగ్బంధమైంది. కడప గడపలో మార్పు కనిపిస్తోంది. అహంకారంతో విర్రవీగే వారికి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారు. వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే

మిగతా.. 2లో



## ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదు

- కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు
- బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం
- తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తాది
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం వ్యాఖ్యలపై స్పందించిన ఈటల..!

# తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం

## పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం




- ➤పాకిస్థాన్ వైమానిక స్థావరాలను ధ్వంసం చేశాం: మోదీ
- ➤తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి 'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చాం
- ➤ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడింది
- ➤సిక్కిం 50వ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో వర్చువల్‌గా ప్రధాని ప్రసంగం

ఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడిని మానవత్వంపై జరిగిన ఘోరమైన దాడిగా అభివర్ణించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఈ దాడిలో తల్లుల సిందూరాన్ని దూరం చేసిన వారికి 'ఆపరేషన్ సిందూర్' రూపంలో గట్టి సమాధానం ఇచ్చామని స్పష్టం చేశారు. ఉగ్రవాదులు మన దేశాన్ని విభజించాలని చూశారని, మతం పేరుతో పాకిస్థాన్ విభజన రాజకీయాలకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను

మిగతా.. 2లో

# మాస్ జాతర మహానాడు అదిరిపోయింది

## "తిరుమల తొలి గడప.. దేవుని కడప



పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది

దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నా

వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు

కడప: దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. "తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది.

మిగతా.. 2లో

## పీఓకేను గురుదక్షిణగా ఇవ్వండి

### ఆర్మీ చీఫ్‌ను కోరిన జగద్గురు రాంభద్రాచార్య

ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది చిత్రకూట్ ఆశ్రమ సందర్శన



జగద్గురు ఆశీస్సులు అందుకున్న ఆర్మీ చీఫ్

జగద్గురు రాంభద్రాచార్య నుంచి రామ్ మంత్ర దీక్ష

## 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జీడీపీ వృద్ధి 6.5 శాతం



- ఆర్‌బీఐ వార్షిక నివేదికలో కీలక విషయాలు: భారత్ జీడీపీ వృద్ధి ఇలా..
- భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి.. ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది

## చంద్రబాబుకు అన్ని విధాలా విజయం చేకూరాలి పవన్ కల్యాణ్

- టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఏకగ్రీవ ఎన్నిక



- అభినందనలు తెలిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్
- చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి వరం అని కితాబు



## ఏపీలో ఆదివారం కూడా రేషన్ షాపులు ఓపెన్

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ సరుకుల పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అనుకూలంగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల ద్వారానే నిత్యావసర వస్తువులను పంపిణీ చేయనున్న తరుణంలో, లబ్ధిదారుల

మిగతా.. 2లో

# గిగ్ వర్కర్ల హక్కులకు కాంగ్రెస్ పెద్దపీట

- ▶▶గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, న్యాయమైన ఒప్పందాలకు ఆర్డినెన్స్ హామీ
- ▶▶రాజస్థాన్, కర్ణాటక బాటలో తెలంగాణ కూడా నడుస్తుందన్న రాహుల్
- ▶▶ప్రతి రాష్ట్రంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టీకరణ



ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గిగ్ వర్కర్ల (ఆన్‌లైన్ వేదికల ద్వారా పనిచేసేవారు) హక్కులు, సంక్షేమంపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా గిగ్ కార్మికులు తనతో పంచుకున్న ఆవేదనను ఆయన గుర్తుచేసుకున్నారు. "మాకు రేటింగ్ కాదు, హక్కులు కావాలి. మేము మనుషులమే కానీ, బానిసలం కాదు" అని వారు వ్యక్తం చేసిన అభిప్రాయాలు తన మదిలో బలంగా నాటుకుపోయాయని రాహుల్ గాంధీ తన ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల హక్కులు,

మిగతా.. 2లో

## పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

- ➤ రాజ్‌నాథ్ కీలక వ్యాఖ్యలు
- ➤పీఓకే త్వరలోనే రాజకీయంగా భారత్‌లో ఏకమవుతుందని ధీమా వ్యక్తం చేసిన రక్షణ మంత్రి
- ➤"ఆపరేషన్ సిందూర్"తో మన దేశీయ వ్యవస్థల శక్తి ప్రపంచానికి తెలిసిందన్న వ్యాఖ్య
- ➤దేశ రక్షణకు "మేకిన్ ఇండియా" కీలకమని రుజువైందని వెల్లడి



ఢిల్లీ: భౌగోళికంగా వేరుపడి ఉన్నప్పటికీ, పీఓకే ప్రజలు మనవారేనని, ఏదో ఒకరోజు రాజకీయంగా భారత్‌లో తప్పక ఏకమవుతారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజు ఎంతో దూరంలో లేదని, పీఓకే దానంతటధ అదే తిరిగి వస్తుందని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీఓకే ప్రజలకు భారత్‌తో విడదీయరాని, దృఢమైన సంబంధాలున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. "గ్రేట్ ఇండియా నిర్మించాలన్నదే మా సంకల్పం. పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు.

మిగతా.. 2లో



## భారత్‌లో 24 కోట్లకు పైగా ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారు

- సౌదీ అరేబియాలో పాకిస్థాన్ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ఎంపీ ఒవైసీ
- భారత్‌లో 24 కోట్ల మంది ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారని స్పష్టం
- ఉగ్రవాద సంస్థలకు పాక్ అండదండలు, దక్షిణాసియాలో అస్థిరతకు కారణం

నేటి శుభోదయ

శుక్రవారం - 30 - మే - 2025

## 2025-26 ఆర్థిక సంవత్సరంలో
# భారతదేశ జీడీపీ వృద్ధి 6.5 శాతం

ఢిల్లీ: భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి.. ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇక మన ముందు ఉన్న లక్ష్యం జర్మనీని అధిగమించడమే. ఈ తరుణంలో 'రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉంటుందనే విషయాన్ని'2024-2025 వార్షిక నివేదిక'లో వెల్లడించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. అంతే కాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థ.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని.. తద్వారా స్థిరమైన వృద్ధి సాధ్యమవుతుందని నివేదికలో వెల్లడించింది. మార్కెట్ అస్థిరతలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య విచ్ఛిన్నం, సరఫరా గొలుసుల అంతరాయాలు, వాతావరణ ప్రేరిత అనిశ్చితులు మొదలైనవన్నీ ద్రవ్యోల్బణంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. అయితే ఆర్థిక ఏకీకరణ మార్గంలో ప్రభుత్వం నిరంతరం మూలధనంపై దృష్టి పెట్టడం, వినియోగదారులు - వ్యాపార ఆశావాదాన్ని బలోపేతం చేయడం, బలమైన స్థూల ఆర్థిక ప్రాథమిక అంశాలన్నీ సజావుగా ముందుకు సాగితే.. 2025-26లో భారత ఆర్థిక వ్యవస్థ దృక్పథం ఆశాజనకంగానే ఉందని స్పష్టం చేసింది. 2025-26లో వ్యవసాయ రంగానికి అవకాశాలు అనుకూలంగా కనిపిస్తున్నాయి. దీనికి కారణం నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ఎక్కువగా ఉండటం మాత్రమే కాకుండా.. ఉత్పాదకతను పెంచే ప్రభుత్వ విధానాలు కూడా అని ఆర్‌బీఐ పేర్కొంది. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడానికి వివిధ కొత్త చొరవలను ప్రకటించారని కూడా వెల్లడించింది. టారిఫ్ విధానాలలో మార్పులు ఆర్థిక మార్కెట్లలో అప్పుడప్పుడు అస్థిరతలకు దారితీయవచ్చు. అయితే ఈ ఏడాది కేంద్ర బడ్జెట్?లో ప్రకటించిన నేషనల్ మాన్యుఫ్యాక్చరింగ్ మిషన్.. మేక్ ఇన్ ఇండియా వంటివి తయారీ రంగాన్ని మరింత బలపరుస్తాయి. తద్వారా.. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. భారత్ ఇప్పటికే అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఇందులో యూఎస్ఏ మాత్రమే కాకుండా.. ఒమన్, పెరూ, ఈయూ మొదలైన దేశాలు ఉన్నాయి. ఈ వాణిజ్య ఒప్పందాలు ఆర్థిక వృద్ధికి దోహదపడతాయి. 2024-25లో దేశంలో అనేక ఆర్థిక ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ.. ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపులు కూడా దేశంలో అధికంగా ఉన్నాయి. మొత్తం మీద భారత్ ఆర్థిక వ్యవస్థలో పురోగతి ఉంటుందని ఆర్‌బీఐ వెల్లడించింది.

# పీఓకేను గురుదక్షిణగా ఇవ్వండి
## ఆర్మీ చీఫ్‌ను కోరిన జగద్గురు రాంభద్రాచార్య

ఢిల్లీ: భారత సైన్యాధిపతి (సీఓఏఎస్) జనరల్ ఉపేంద్ర ద్వివేది నిన్న మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్‌లో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు జగద్గురు రాంభద్రాచార్యను కలిసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)ను తిరిగి భారతదేశంలో కలపాలని, దానిని తనకు గురుదక్షిణగా సమర్పించాలని జగద్గురు రాంభద్రాచార్య ఆర్మీ చీఫ్‌ను కోరారు. ఈ సంఘటన ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జనరల్ ఉపేంద్ర ద్వివేది చిత్రకూట్‌లోని జగద్గురు ఆశ్రమానికి విచ్చేసినప్పుడు, ఆయనకు స్వామీజీ ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. లంకకు వెళ్లే ముందు హనుమంతునికి ఏ రామ్ మంత్ర దీక్షను ఇచ్చారో, అదే దీక్షను జనరల్ ద్వివేదికి కూడా ఇచ్చినట్లు జగద్గురు రాంభద్రాచార్య తెలిపారు. అనంతరం వారిద్దరి మధ్య ఆధ్యాత్మిక విషయాలపై చర్చ జరిగింది. ఆశ్రమంలోని ఇతర సాధువులు, విద్యార్థులతో కూడా ఆర్మీ చీఫ్ ముచ్చటించారు. ఈ భేటీ సందర్భంగా జగద్గురు రాంభద్రాచార్య, పీఓకేను తిరిగి సాధించి, దానిని తనకు గురుదక్షిణగా ఇవ్వాలని జనరల్ ద్వివేదిని కోరారు. హిందూ సంప్రదాయంలో గురువుకు శిష్యుడు సమర్పించే కానుక లేదా గౌరవాన్ని గురుదక్షిణ అంటారు. జగద్గురు రాంభద్రాచార్య ప్రఖ్యాత హిందూ ఆధ్యాత్మికవేత్త, సంస్కృత పండితుడు మరియు తత్వవేత్త. ఆయన అనేక గ్రంథాలను రచించారు. ఆయన వాక్కుకు దేశవ్యాప్తంగా విశేష ఆదరణ ఉంది. ఆర్మీ చీఫ్‌కు ఆయన చేసిన ఈ విజ్ఞప్తి ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## భారత్‌లో 24 కోట్లకు పైగా
# ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారు

హైదరాబాద్: భారత్, పాకిస్థాన్ మధ్య వివాదాన్ని హిందూ-ముస్లిం సమస్యగా చిత్రీకరిస్తూ పాకిస్థాన్ చేస్తున్న కుట్రపూరిత ప్రచారాన్ని ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. భారత్‌లో 24 కోట్లకు పైగా ముస్లింలు గర్వంగా జీవిస్తున్నారని, ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఇస్లామిక్ పండితులు ఇక్కడ ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత ప్రభుత్వం చేపట్టిన అంతర్జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా సౌదీ అరేబియాలో పర్యటిస్తున్న భారత ప్రతినిధి బృందంలో ఒవైసీ సభ్యుడిగా ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఒక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మేము ముస్లిం దేశం, భారతదేశం కాదంటూ పాకిస్థాన్ అరబ్ ప్రపంచానికి, ముస్లిం దేశాలకు తప్పుడు సందేశం ఇవ్వడం అత్యంత దురదృష్టకరం. భారతదేశంలో 24 కోట్ల మంది గర్వపడే భారతీయ ముస్లింలు నివసిస్తున్నారు. ప్రపంచంలోని ఏ పండితులను చూసుకున్నా మా ఇస్లామిక్ పండితులు గొప్పవారు. వారు అత్యుత్తమ అరబిక్ భాష మాట్లాడగలరు. తాము ముస్లిం దేశం కాబట్టే భారత్ తమను దెబ్బతీస్తోందని పాకిస్థాన్ చేస్తున్నది పూర్తిగా తప్పుడు ప్రచారం" అని ఒవైసీ అన్నారు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం పాకిస్థాన్ మానుకుంటే దక్షిణాసియాలో స్థిరత్వం నెలకొంటుందని ఆయన హితవు పలికారు. పాకిస్థాన్ సైనిక శక్తి గురించి ఆ దేశం చేస్తున్న ప్రగల్భాలను కూడా ఒవైసీ తోసిపుచ్చారు. "మే 9న ఏం జరిగింది? వారి తొమ్మిది వైమానిక స్థావరాలు లక్ష్యంగా చేసుకున్నాం. భారత్ తలచుకుంటే ఆ వైమానిక స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేయగలిగేది. కానీ, 'మేము మిమ్మల్ని హెచ్చరిస్తున్నాం, అలా చేయకండి, మమ్మల్ని ఆ మార్గంలోకి నెట్టకండి' అని వారికి చెప్పాలనుకున్నాం. తొమ్మిది ఉగ్రవాద సంస్థల ప్రధాన కార్యాలయాలపై దాడులు జరిగాయి. మరో దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే, హతమైన ఉగ్రవాదులకు నమాజ్ చేయించిన వ్యక్తి అమెరికాచే గుర్తించబడిన ఉగ్రవాది" అని ఒవైసీ వివరించారు.

# ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదు

హైదరాబాద్: ఇవాళ ఎవరు కొత్త పార్టీ పెట్టినా నమ్మే పరిస్థితి లేదని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ, బీజేపీలో కలుపుతున్నారన్న వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. కవిత జైల్లో ఉన్నప్పుడు విలీనం కోసం బీఆర్ఎస్ ప్రయత్నం చేయొచ్చన్నారు.. బీజేపీ నుంచి ఎవరూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తానని కవిత అంటోందని.. కవిత కలిసి ఏం చేస్తదని విమర్శించారు. అందులో కొందరు చనిపోయారని.. కొందరు ఇంకెక్కడో ఉన్నారో తెలియదు, మరి కొందరు పార్టీలు మారారని చెప్పారు. బీజేపీ ప్రజాస్వామిక పార్టీ, స్ట్రైట్ ఫైట్ తప్పా స్ట్రీట్ ఫైట్ ఉండదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ కుట్రలు, కుతంత్రాలతో కూడిన రాజకీయం చేయదని వెల్లడించారు. రాష్ట్రాన్ని పదేళ్లలో కేసీఆర్ ముంచితే.. పది నెలలోనే రేవంత్ ముంచాడని ఎద్దేవా చేశారు. వీళ్లకు మరోసారి ఓటు వేయద్దొని ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. పక్క రాష్ట్రం కేంద్ర సహకారంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఇక్కడ మాత్రం అప్పులతో ఇబ్బంది పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ వస్తేనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కవిత విలీనం కామెంట్లపై ఈటల రాజేందర్ స్పందించారు.. గాలి వార్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి.. తెలిస్తే చెబుతా కానీ, తెలియకుండా ఏం చెప్పాలి.. నేను జిమేదార్ ఉన్న రాజకీయ నాయకుడిని.. వాస్తవం ఉంటే మాట్లాడతా, లేకుండా మాట్లాడనని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బీజేపీ పార్లమెంట్ సభ్యుడిగా వెళ్తానని, గతంలో మంత్రిగా బాధ్యతగల వ్యక్తిగా విచారణకు వెళ్తానన్నారు. న్యాయం, చట్టాన్ని గౌరవించే పార్టీ బీజేపీ అని పునరుద్ఘాటించారు.

## బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక సారథి
# మహమ్మద్ యూనస్ కీలక వ్యాఖ్యలు

బంగ్లాదేశ్: రాజకీయంగా అస్థిరత నెలకొన్న బంగ్లాదేశ్‌లో ఎన్నికల నిర్వహణ డిమాండ్లు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో దేశ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలో ఈ ఏడాది డిసెంబర్ నుంచి 2026 జూన్ మధ్య కాలంలో ఎన్నికలు జరగవచ్చని ఆయన తెలిపారు. జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. "కొన్ని సంస్కరణలు చేపడుతున్నామని, అవి పూర్తయిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని" యూనస్ చెప్పారు. గత ఏడాది రిజర్వేషన్ల అంశంపై విద్యార్థులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారడంతో వందలాది మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో అప్పటి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో ఆమె దేశం విడిచి, ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. షేక్ హసీనా రాజీనామాతో బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ ప్రభుత్వం పడిపోయింది. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం కొనసాగుతోంది.

# చంద్రబాబుకు అన్ని విధాలా విజయం చేకూరాలి

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. చంద్రబాబు నాయుడి అపారమైన అనుభవ సంపత్తి, దూరదృష్టితో కూడిన నాయకత్వం రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మార్గదర్శకంగా నిలుస్తుందని పవన్ ప్రశంసించారు. ఈ మేరకు ఆయన ఈరోజు ఎక్స్ వేదికగా స్పందించారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి ఆశయాలతో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు గారి ప్రగతిశీల నాయకత్వంలో నాలుగు దశాబ్దాలుగా అప్రతిహతంగా ప్రజాక్షేత్రంలో నిలిచిందని పవన్ కల్యాణ్ కొనియాడారు. 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయం సాధించిన అనంతరం జరుగుతున్న ఈ తొలి మహానాడు వేదికగా, చంద్రబాబు నాయుడు 12వ సారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడి గత పాలనను పవన్ గుర్తుచేసుకున్నారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను 'సైబరాబాద్'గా తీర్చిదిద్ది, ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. మైక్రోసాఫ్ట్, ఐబీఎం, డెల్ వంటి ప్రపంచ ప్రసిద్ధ ఐటీ సంస్థలను రాష్ట్రానికి తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1999లోనే 'ఆంధ్రప్రదేశ్ విజన్ 2020' దార్శనిక పత్రాన్ని రూపొందించి, ఆర్థిక సంస్కరణలు, సాంకేతికత ఆధారిత అభివృద్ధికి బాటలు వేశారు" అని పవన్ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడికి ప్రజాసేవ పట్ల ఉన్న అచంచలమైన నిబద్ధత, ఆయన అనుభవ సంపద ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిశానిర్దేశం చేస్తాయని పవన్ అన్నారు. దేశాభివృద్ధికి చంద్రబాబు మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తూ, నూతన బాధ్యతల్లో ఆయనకు అన్ని విధాలా విజయం చేకూరాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ శుభ తరుణంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలందరికీ పవన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్..

మొదటి పేజి తరువాయి



నా మీద పడి ఏడిస్తే ఎలా?ఇంటి ఆడబిడ్డ గురించి ఎలా పడితే అలా మాట్లాడిస్తే అది మర్యాదేనా? లిక్కర్ కేసు సమయంలో రాజీనామా చేస్తానంటే కేసీఆర్ వద్దని వారించారు. ఎంపీగా పోటీ చేస్తే సొంత పార్టీ వాళ్లే కుట్రపూరితంగా ఓడించారు. అదే జిల్లాలో ప్రొటోకాల్ ఉండాలని కేసీఆర్ ఎమ్మెల్సీ ఇచ్చారు. లీకు వీరులను ఎండగట్టమంటే నాపై ప్రతాపం చూపుతున్నారు. కాంగ్రెస్, భాజపాపై మాట్లాడాలి కానీ.. నాపై దాడి చేస్తే ఎలా?

జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే వ్యతిరేకించా

భారాసను గంపగుత్తగా భాజపాకు అప్పగించాలన్న ప్రయత్నం జరుగుతోంది. జైలులో ఉన్నప్పుడే ఆ ప్రతిపాదన వస్తే నేను వ్యతిరేకించాను. భాజపాలో భారాస విలీనం కాకుండా స్వతంత్రంగా ఉండాలన్నదే నా అభిమతం. నాపై దుష్ప్రచారం చేస్తున్నా పార్టీ స్పందించలేదు. నన్ను పార్టీ నుంచి ఎవరు బయటకు పంపుతారు?.. అంత సీన్ లేదు. కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపినట్లు జరుగుతున్న ప్రచారం శుద్ధ అబద్ధం. భారాసలో కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు.. ఆయన నాయకత్వంలోనే పనిచేస్తాను. వెన్నుపోటు పొడవడం నా లక్షణం కాదు... నేరుగానే పోరాడతాను. కొత్త పార్టీ అవసరం లేదు.. ఉన్న పార్టీని బాగా చూసుకుంటే చాలు. లేఖలో నేను చేసిన సూచనల్లో ఒక్కటైనా తప్పుందా? కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లు అయ్యారా? కడుపులో విషం పెట్టుకుని బయటకు నవ్వుతూ ఉండలేను. నా తండ్రికి వందల లేఖలు రాశాను.. తప్పేంటి?సాధారణంగా కేసీఆర్ లేఖను చదివాక చింపుతారు. ఈసారి అలా చింపలేదు. కుట్ర ఎవరు చేశారో నాకు తెలియదు... బయటపెట్టాలని అంటున్నాను. లీకు వీరుడా.. లీకు వీరులా? అనేది తెలియాలి.

కడుపులో బిడ్డను పెట్టుకుని ఉద్యమంలో పనిచేశా

దేశం వెలుపల ఐటీ సెల్‌లు పెట్టి నాపై పోరాడుతామంటే ఎలా?దొంగల్ని పట్టుకోమంటే చేతగాక నాపై ప్రతాపం చూపితే ఎలా? పార్టీ నాది అని ప్రతి ఒక్కరూ పోరాడితేనే ఫలితం ఉంటుంది. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తే.. కేవలం 'ఎక్స్'లో పోస్టు పెట్టి వదిలేస్తే ఎలా? నేను ఏనాడూ పదవుల కోసం పోరాడలేదు. కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ ఉద్యమంలో సైనికురాలిగా పనిచేశాను. నన్ను విమర్శిస్తున్న నేతలు కేసీఆర్ నీడన ఉన్నారు తప్ప.. చేసిన కార్యక్రమాలు ఏమున్నాయి? వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఇవ్వాల్సిన ప్రొటోకాల్.. గౌరవం ఉంటుంది. తెలంగాణ జాగృతి ఉద్యమ సంస్థ.. అది ఇవాళ పుట్టింది కాదు. పార్టీ చేయని కార్యక్రమాలను జాగృతి తరఫున చేస్తున్నాను. సాంస్కృతిక, సమకాలీన అంశాలపై బలంగా పోరాడాం.

నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర..

నా తండ్రిని, నా కుటుంబాన్ని వదిలి నేనెందుకు వెళ్తాను?నా కుటుంబానికి నన్ను దూరం చేసే ప్రయత్నం జరుగుతోంది. దూరం చేస్తే ఎవరికి లాభం జరుగుతుందో ఆలోచించుకోవాలి. నన్ను, కేసీఆర్‌ను విడదీసే కుట్ర చేస్తున్నారు. నేను ఎవరి నాయకత్వం కింద పనిచేయను.. కేసీఆర్ మాత్రమే నాకు నాయకుడు. దామోదర్‌రావు, గండ్ర మోహన్‌రావును ఎవరు పంపారో నాకు తెలియదు. వాళ్లిద్దరూ ఎవరికి దగ్గరో తెలుసు కదా! వేరే నేత అంశంలో స్పందించిన పార్టీ.. నా విషయంలో ఎందుకు స్పందించడం లేదు? భారాస బలహీనమైతే కాంగ్రెస్, భాజపాలకు లాభం చేకూరుతుంది. కేసీఆర్ ఎలాంటి తప్పు చేయలేదు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి కానీ.. 'ఎక్స్'లో పోస్టులకు పరిమితమైతే ఎలా?" అని కవిత ఘాటుగా వ్యాఖ్యానించారు.

**బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్లాన్..**

అలాగే, పార్టీ చేసే పనులు నేను సగం చేస్తున్నాను. అందుకే తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుంది. కేసీఆర్‌కి కాళేశ్వరం నోటీసులు ఇస్తే.. పార్టీ పరంగా ఏం చేశారు?. తెలంగాణ తల్లి విగ్రహం మారిస్తే.. ఈ బీఆర్ఎస్ పార్టీ ఏం చేసింది?. అదానీ టీ షర్ట్స్ వేసుకొని హంగామా చేసి వదిలేశారు.పార్టీ కోసం కేసీఆర్‌కు వంద లేఖలైనా రాస్తాను. నేను 25 ఏళ్ల నుంచి కేసీఆర్‌కు లేఖలు రాస్తున్నాను. ప్రతీసారి లేఖలు చూడగానే కేసీఆర్ వాటిని చించేస్తారు.. కానీ, ఈసారి ఏమైందో లేఖ బయటకు వచ్చింది. అలాంటి లేఖను ఎందుకు బయట పెట్టారు. నేను జైలులో ఉన్న సమయంలో బీఆర్ఎస్‌ను బీజేపీలో కలపాలనే ప్రతిపాదన వచ్చింది. కానీ, నేను బీజేపీలో? కలపవద్దని చెప్పాను. వందకు 101 శాతం బీఆర్ఎస్‌ను బీజేపీలో కలిపే ప్రయత్నం జరుగుతోంది. నేను పార్టీలో ఉంటే బీఆర్ఎస్.. బీజేపీలో కలిసే అవకాశం ఉండదు. నేను ఉంటే అది కుదరని పని.. అందుకే నన్ను కేసీఆర్‌కు దూరం చేయాలని చూస్తున్నారు. నేను కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తాను. ఇవాళ తెలంగాణ వ్యతిరేకులు పనిచేస్తున్నారు. అది అడ్డుకునే ప్రయత్నం పార్టీ చేయట్లేదు. కేసీఆర్‌ను ఎప్పుడు కలిసేది ఇప్పుడు చెప్పలేను.. డెడ్‌లైన్ అంటూ ఏమీ లేదు' అని చెప్పుకొచ్చారు.

# ఒక్కో ఇటుక పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

మొదటి పేజి తరువాయి



వైకాపాకు రాయలసీమలో 7 సీట్లు వస్తే.. కడప జిల్లాలోనే కూటమి 7 గెలిచింది. 2029 ఎన్నికల్లో ఉమ్మడి కడపలో పదికి పది స్థానాలు గెలవాలి. తెదేపా కార్యకర్తలే నా బలం, బలగం. మొన్నటి విజయం వెనుక కార్యకర్తల పోరాటం, త్యాగం, కష్టం ఉంది. గత పాలనలో హింసా రాజకీయాలు, కేసులు, అణచివేతలు రాజ్యమేలాయి. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిస్తామని తెదేపా, జనసేన, భాజపా కూటమి ఏర్పాటు చేసి ప్రజలముందుకొచ్చాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అదిరిపోయే విజయం సాధించాం. విధ్వంస రాష్ట్రం పునర్నిర్మాణానికి పనిచేస్తున్నాం. వైనాట్ గొడ్డలిపోట్లు అనేవి మన విధానం కాదు. ప్రతిక్షణం కష్టపడి పనిచేయడం మన విధానం. కష్టాలు చూసి బెదిరిపోలేదు.. సవాళ్లు చూసి పారిపోలేదు. క్లైమోర్ మైన్లకే భయపడలేదు.. సమస్యలకు భయపడతానా. ఇటుక, ఇటుక పేర్చుతూ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం. పేద ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడం నా జీవిత ఆశయం. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నా కష్టం నాకోసం కాదు.. నన్ను నమ్మిన జనం కోసం. మనం కలిసికట్టుగా ఉంటే.. వైకాపా అడ్రస్సే ఉండదు" అని చంద్రబాబు అన్నారు.

రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం

"ప్రజలకు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందిస్తాం. జూన్ 12 నాటికి 500 సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తాయి. వాట్సప్‌లో హాయ్ అని పెడితే పనులు జరుగుతాయి. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. దేశానికి ఉగ్రవాదుల వల్ల చాలా నష్టం. రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదుల వల్ల కూడా అంతే నష్టం. ఆర్థిక ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తాం. రాజకీయాల ముసుగులో ల్యాండ్, శాండ్, మైన్స్ దోచేశారు. డ్రగ్స్, గంజాయి అమ్మితే అదే చివరి రోజని హెచ్చరిస్తున్నా. ఆడబిడ్డల జోలికి వస్తే అవే వారికి అంతిమ గడియలు. గత పాలనలో భూతానికి పరిశ్రమలు వెనకడుగు వేశాయి. భూతాన్ని శాశ్వతంగా భూస్థాపితం చేస్తున్నామని హామీ ఇచ్చా. రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత నాది. రాయల సీమను రాష్ట్రానికి మణిహారంగా మారుస్తాం. రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది. ఆరు నెలల్లో కడప హజ్‌హౌస్ పూర్తి చేస్తాం. కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుంది. జూన్ 12లోగా కడపలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభిస్తాం" అని సీఎం ప్రకటించారు.

# పీఓకే ప్రజలు మనవాళ్లే, తిరిగి వస్తారు

మొదటి పేజి తరువాయి

పీఓకేలో కొందరు మాత్రమే తప్పుదారి పట్టారు. మనం ఏదైనా చేయగలం, అయితే శక్తితో పాటు సంయమనం కూడా చాలా ముఖ్యం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. దేశ రక్షణ రంగంలో "మేకిన్ ఇండియా" కార్యక్రమం ప్రాముఖ్యతను "ఆపరేషన్ సిందూర్" నిరూపించిందని ఆయన తెలిపారు. "మనం ఇప్పుడు మన దేశంలోనే ఫైటర్ జెట్లు, మిసైల్ సిస్టమ్స్ నిర్మించుకుంటున్నాం. అంతేకాకుండా, కొత్త తరం యుద్ధ టెక్నాలజీలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించాం," అని మంత్రి వివరించారు. "ఆపరేషన్ సిందూర్" సమయంలో వినియోగించిన దేశీయంగా అభివృద్ధి చేసిన వ్యవస్థలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేశాయని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. "శత్రువుల రక్షణ కవచాన్ని ఛేదించుకుని మనం ఎంత దూరం వెళ్లగలమో నిరూపించాం. టెర్రరిస్టు స్థావరాలను, ఆ తర్వాత శత్రువులకు చెందిన సైనిక స్థావరాలను ఎలా ధ్వంసం చేశామో మీరంతా చూశారు. మేం ఇంకా చాలా చేయగలం. బలం, నిగ్రహం మధ్య సమన్వయాన్ని ప్రపంచానికి చాటిచెప్పాం" అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాద వ్యాపారాన్ని నడపడానికి పెద్దగా ఖర్చు కాకపోవచ్చు కానీ, దాని వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఈ విషయం ఇప్పుడు పాకిస్థాన్‌కు బాగా అర్థమవుతోందని హెచ్చరించారు.

# గిగ్ వర్కర్ల హక్కులకు కాంగ్రెస్ పెద్దపీట

మొదటి పేజి తరువాయి

కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ వర్కర్ల హక్కులు, గౌరవం, భద్రతకు హామీ ఇస్తూ ఒక ఆర్డినెన్స్ జారీ చేయడం చారిత్రాత్మక ముందడుగు అని రాహుల్ ప్రశంసించారు. ఎండ, వాన, చలి వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని గిగ్ కార్మికులు మనకు ఆహారం, నిత్యావసర వస్తువులు చేరవేస్తారని ఆయన అన్నారు. అయినప్పటికీ, వారు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎలాంటి వివరణ లేకుండా యాప్‌ల నుంచి వారిని బ్లాక్ చేయడం, అనారోగ్యానికి గురైతే సెలవులు కూడా మంజూరు కాకపోవడం, వారికి చెల్లించే మొత్తాలు పారదర్శకత లేని అల్గోరిథమ్‌ల ద్వారా నిర్ణయించబడటం వంటివి గిగ్ వర్కర్ల ప్రధాన సమస్యలని ఆయన వివరించారు. కర్ణాటక ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఆర్డినెన్స్ ఈ పరిస్థితులను మార్చనుందని రాహుల్ గాంధీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ఆర్డినెన్స్ ద్వారా గిగ్ కార్మికులకు సామాజిక భద్రత, న్యాయమైన ఒప్పందాలు, చెల్లింపుల విషయంలో అల్గోరిథమిక్ పారదర్శకత, ఏకపక్షంగా యాప్‌ల నుంచి తొలగించకుండా రక్షణ వంటివి లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. టెక్నాలజీ అనేది ప్రజలకు సేవ చేసేదిగా ఉండాలని, ఈ విషయంలో రాజస్థాన్, కర్ణాటక రాష్ట్రాలు మార్గదర్శకంగా నిలిచాయని రాహుల్ అన్నారు. త్వరలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే బాటలో పయనిస్తుందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. గిగ్, ప్లాట్‌ఫామ్ ఆధారిత పనులు కొత్త అవకాశాలను సృష్టిస్తున్నప్పటికీ, అవి పని సంబంధాలను పునర్నిర్మిస్తున్నాయని పేర్కొన్నారు. కార్మికుల హక్కులే కేంద్రంగా ఈ వ్యవస్థలు ఉండాలని, ఈ విధానాన్ని ప్రతి రాష్ట్రానికి విస్తరిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## ఏపీలో ఆదివారం కూడా
# రేషన్ షాపులు ఓపెన్

మొదటి పేజి తరువాయి



పంపిణీ చేయనున్న తరుణంలో, లబ్ధిదారుల సౌకర్యార్థం మరో ముందడుగు వేసింది. ఇకపై ప్రతి నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లోనూ రేషన్ దుకాణాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయనిలి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. గురువారం నాడు విజయవాడలో రేషన్ షాపు ద్వారా సరుకుల పంపిణీ ట్రయల్ రన్‌ను పరిశీలించిన అనంతరం మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో రేషన్ వాహనాల కోసం పనులు మానుకుని గంటల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి ఉండేదని, ఆ ఇబ్బందులను తొలగించడమే కాకుండా, లబ్ధిదారులకు మరింత వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. "ప్రజల సౌలభ్యమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. జూన్ 1 నుంచి 15 రోజుల పాటు రేషన్ సరుకులు పంపిణీ చేస్తాం. ఈ పదిహేను రోజుల్లో ఆదివారంతో సహా అన్ని రోజులూ షాపులు తెరిచే ఉంటాయి. దీనివల్ల రోజువారీ పనులకు వెళ్లేవారు, కూలీలు, ప్రైవేటు ఉద్యోగులు తమకు వీలైన సమయంలో, ముఖ్యంగా సెలవు దినమైన ఆదివారం కూడా రేషన్ తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది" అని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. గతంలో చాలామంది లబ్ధిదారులు పనిదినాల్లో రేషన్ తీసుకోలేక ఇబ్బందులు పడేవారని, ఆదివారం షాపులు తెరిచి ఉంచడం వల్ల అలాంటి సమస్యలకు తెరపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా పట్టణ, నగర ప్రాంతాల్లోని ప్రైవేటు సంస్థల్లో పనిచేసే వారికి, వారాంతంలో మాత్రమే తీరిక దొరికే వారికి ఈ నిర్ణయం ఎంతో ఊరటనిస్తుందని అధికారులు చెబుతున్నారు. వృద్ధులు, దివ్యాంగులు షాపులకు రాలేని పక్షంలో, వారి ఇళ్ల వద్దకే సరుకులు అందజేసేలా డీలర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కూడా మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# తల్లుల కన్నీటికి బదులు తీర్చుకున్నాం

మొదటి పేజి తరువాయి




అయితే, భారతీయులంతా ఐక్యంగా నిలిచి వారి కుట్రలను తిప్పికొట్టారని, పాక్ వైమానిక స్థావరాలను కూడా ధ్వంసం చేశామని గుర్తు చేశారు. సిక్కిం రాష్ట్ర 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ వర్చువల్ పద్ధతిలో ప్రసంగించారు. వాస్తవానికి ఆయన సిక్కింలో నేరుగా పర్యటించాల్సి ఉన్నప్పటికీ, వాతావరణం అనుకూలించకపోవడంతో ఈ పర్యటన రద్దయింది. దీంతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిక్కిం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈశాన్య రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సిక్కింను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో ఒక ముఖ్యమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. "సిక్కింను కేవలం భారతదేశానికే కాకుండా, యావత్ ప్రపంచానికి ఒక హరిత ఆదర్శ రాష్ట్రంగా (గ్రీన్ మోడల్ స్టేట్) అభివృద్ధి చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ, పేదలు, రైతులు, మహిళలు, యువత అనే నాలుగు బలమైన మూలస్తంభాలపై ఇది రూపుదిద్దుకుంటోందని ప్రధాని వివరించారు. సిక్కిం రైతులు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు. ఇది రాష్ట్రంలోని యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిక్కిం ప్రజలకు ఆయన రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# మాస్ జాతర మహానాడు అదిరిపోయింది




కడప: దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. "తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోంది. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం.94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ ఆడుకునే పరిస్థితి. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు..ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు"

### సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం

" సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం" అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

### లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు

### చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య



చేవెళ్ల నియోజకవర్గం మే 29 **(నేటి శుభోదయ):** మొయినాబాద్ మునిసిపాలిటీ పెద్ద మంగళారం మరియు మొయినాబాద్ మండలం అమ్డాపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిబోయే లిఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన గురువారం చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ. రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. ప్రజాపాలనలో పేదలకు లబ్ధిచేకూరేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందిరమ్మ కమిటీలు, అధికారుల సమన్వయంతో పథకాన్ని ముందుకు తీసుకుపోతామన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వేముల మల్లికార్జున ఆధ్వర్యంలో
## మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప మహానగరంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి వరికుంటపాడు మండలం నల్లబోతుల వారి పల్లి గ్రామం నుంచి టిడిపి యువ నాయకులు డాక్టర్ వేముల మల్లికార్జున ఆధ్వర్యంలో భారీగా తరలిన వాహనాలు, నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా డాక్టర్ వేముల మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో 2025 మహానాడు సువర్ణ అక్షరాలతో లిఖించదగినది గా నిలిచిపోతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## మోపాడు రిజర్వాయర్ ఛైర్మన్ చుంచు కొండయ్య
## ఆధ్వర్యంలో మహానాడుకు బయలుదేరిన టీడీపీ నేతలు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప మహానగరంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి పామూరు మండలం నుంచి భారీగా వాహనాలు టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మోపాడు రిజర్వాయర్ ఛైర్మన్ చుంచు కొండయ్య ఆధ్వర్యంలో కంబాలదిన్నె పరిసర గ్రామాల నుంచి భారీగా టిడిపి నాయకులు కార్యకర్తలు మహానాడుకు తరలి వెళ్లారు

## రజాక్ భాష ఆధ్వర్యంలో కడప మహానాడుకు
## బయలుదేరిన టిడిపి నాయకులు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ సిఎస్ పురం): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప మహానగరంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం కోవిలంపాడు నుంచి ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి రజాక్ బాషా ఆధ్వర్యంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 మహానాడు కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినది గా నిలుస్తుందని వారన్నారు

## హిందూత్వ వాదాన్ని నర నరాన జీర్ణించుకొన్న వినాయక్ దామోదర్



మణికొండ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): సావర్కర్ - రాధాబాయి, దామోదర్ పంత్ పుణ్య దంపతులకు 1883 మే 28 రోజున మహారాష్ట్ర నాసిక్ జిల్లా భాగూరు గ్రామంలో జన్మించడం జరిగినది. 15 సంవత్సరాల చిరు ప్రాయంలో కుల దేవత అష్ట భుజాదేవి ముందు దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని సమర్పిస్తానని ప్రతిన భూనిన యోధుడు, 1857 లోని స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రను మరుగున పడకుండా తన రచనల ద్వారా ప్రజలను ఉత్తేజ పరచిన చరిత్రకారుడు. బ్రిటిష్ రాణికి విధేయత చూపనందుకు సావర్కర్‌కు బార్-ఎట్-లా డిగ్రీ నిరాకరణ చేసినను తన పంథాను మార్చుకొని సావర్కర్ ను అతని అనుచరుడు మదన్‌లాల్ ధింగ్రా కర్జన్ వైలీని



హతమార్చి నందుకు కారణముగా ఇతన్ని అరెస్టు చేసి స్టీమర్‌లో భారత్ కు తీసుకు వస్తుండగా సముద్రంలో దూకి తప్పించుకునే యత్నం చేసినందుకు యావజ్జీవ కారాగార రెండు పర్యాయాల శిక్ష విధించి అండమాన్ జైలులో వేసి నానా తిప్పలు పెట్టినారు. అటువంటి దేశభక్తుని జయంతినీ పురస్కరించుకొని బుధవారం రాత్రి మణికొండ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం వారు మర్రిచెట్టు కూడలి వద్ద అంజలి ఘటించి, దేశభక్తి నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలు దేరడం జరిగినది.

## అంచూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో
## మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు) : రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కడప మహానగరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి పామూరు పంచాయతీ పరిధిలోని గోపాలపురం టిడిపి యువ నాయకులు అంచూరి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భారీగా వాహనాలు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అంచూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కాంబినేషన్ లో అభివృద్ధి ,సంక్షేమం వేగంగా జరుగుతుందని అన్నారు. రానున్న రెండు మూడు నెలల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం శుభసూచకం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అంచూరి వెంకటరెడ్డి, కావిటి సుబ్బయ్య, మాలపాటి వెంకటేశ్వర్ రెడ్డి, షేక్ చిన్న హజరత్ తదితరులు పాల్గొన్నారు



## ఇనెలా 24,25న హైదరాబాద్ లో
## ధమ్మపద ఫీలోమత్ సొసైటీ (డీపీస్) ఆధ్వర్యంలో...

### విజవంతమైన 2 వ బ్యాచ్ ధమ్మాచారుల శిక్షణా శిభిరం.



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే(నేటి శుభోదయ): మే24,25 వ తేదీలలో హైదరాబాద్ సమీపంలో మంగళపల్లి, ఇబ్రహీంపట్నంలోని భారత్ ఇంజినీరింగ్ కాలేజీ లో... 2 వ బ్యాచ్ ‘ధమ్మాచారుల శిక్షణా శిభిరా’ నికి హాజరైన దమ్మమిత్రులు, పూజ్య భన్తే డా.నాగభూషణ , మీరట్ (డీపీఎస్ ఎక్స్ ఆఫీసియో సభ్యులు కూడా) గారు, ‘బుద్ధుడు-బౌద్ధ ధమ్మము’ గ్రంథం పై ప్రసంగించిన హన్మంతరావు (స్వేచ్ఛాలోచన పత్రిక ఎడిటర్) ,సీనియర్ బుద్ధిస్ట్, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ బాధ్యులు మరియు డీపీఎస్ అడ్వైజర్ తాడి సురేస్ ,తెలంగాణ లో గత బౌద్ధ వైభవం పై ప్రసంగించిన బుద్ధవనం స్థపతి శ్యామసుంధర్ రావు, పి ఎస్ ఎన్ మూర్తి,సుబ్బారాజు,13 సం.రాలుగా ట్యాంక్ బండ్ బాబాసాహెబ్ అంబేడ్కర్ కు నిత్య పూలమాల దాత ప్రవీణ్ 2 రోజుల శిక్షణా శిబిరంలో పాల్గొన్న వారికి కె కె రాజా ‘ధమ్మాచారి సర్టిఫికెట్’ లను ప్రధానం చేశారు. డీపీఎస్ బాధ్యులు తోకల సంజీవ్, డా.సృజన్, శీలం ప్రభాకర్,మట్ట శ్రీనివాస్, చైతన్య,వెంకట్,వివేక్ సామ్రాట్,సంతోష తదితరులు పాల్గొన్నారు.



## శంషాబాద్ 20వార్డులో ఇందిరమ్మా ఇళ్ల పత్రాలు పంపిణి



శంషాబాద్ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరుపేద బ్రతుకుల్లో వెలుగులు నింపుతున్నా యని శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఇందిరమ్మ పట్టాల పంపిణీ లో భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో అర్హులైన లబ్ధిదారులకు మందులను ఇందిరమ్మ పిల్ల పట్టాలను ఎమ్మెల్యే ప్రసాద్ గౌడ్ రేఖ గణేష్ గుప్తతో కలిసి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత బి ఆర్ఎస్ ప్రభుత్వం కంటే నాణ్యత ప్రమాణాలు పాటించి ఇండివిడ్యువల్ ఇళ్లను నిర్మిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంకే చెందుతుందని ఆయన అన్నారు. ఇందిరమ్మ పిల్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని అధికారులు సర్వే నిర్వహించి అర్హులైన వారిని గుర్తించారని అధికారులు గుర్తించిన లబ్ధిదారులకు ఇందిరమ్మ పట్టాలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బాంబే స్కీం కింద గృహాలు నిర్మించి ఇచ్చారంటే అది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇందిరమ్మ పేట తిరిగి నిర్మిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పాటిస్తూ నెరవేరుస్తుందని ఆయన కొనియాడారు. ఇందిరమ్మ పిల్ల కేటాయింపులో ఇలాంటి అవకతవ కలు జరుగుతుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారు లపై ఉందని ఆయన తెలిపారు. వీర మ్మ గృహాల నిర్మాణ చట్టాలు అందుకున్న ప్రజల సొట్టల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మాజీ చైర్మన్ కోలన్ శుష్మ మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిల్లన గ్రోవిల సంజయ్ యాదవ్, మున్సిపల్ అధికారుల బృందం వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## మల్లెబోయిన, ఆవుల వారి ఆధ్వర్యంలో
## మహానాడుకు భారీగా తరలిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు) : రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కడప మహానగరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి పామూరు మండలం తిరగల దిన్నె గ్రామం నుంచి మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, ఆవుల రవణమ్మ, ఎంపీటీసీ బొట్ల నాగార్జున ల ఆధ్వర్యంలో భారీగా వాహనాలు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కాంబినేషన్ లో అభివృద్ధి ,సంక్షేమం వేగంగా జరుగుతుందని అన్నారు. రానున్న రెండు మూడు నెలల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం శుభసూచకం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిరగల దిన్నె గ్రామస్తులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు



## పెద్ద షాపూర్ తాండ గ్రామపంచాయతీ ప్రజలకు శుభవార్త



శంషాబాద్ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): శంషాబాద్ మండల పరిధిలోని పెద్ద షాపూర్ తాండ గ్రామపంచాయతీ ప్రజల వినతి మేరకు సర్వే నంబర్ 220 లో “ 60” గజాల స్థలం చొప్పున ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోవడానికి శంషాబాద్ తహసీల్దార్ రవీందర్ దత్ అనుమతులు ఇవ్వడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయినా వాళ్లు 60 గజలలో ఇళ్ళు నిర్మించుకోండి అని ఎమ్మార్వో ఆదేశాలు జారీ చేశారు. ఇళ్ళు నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చిన ఎమ్మార్వో కు గ్రామపంచాయతీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు అంతా 60 గజాలు లోపు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవచ్చు అని పేర్కొన్నట్లు గ్రామపంచాయతీ నాయకులు రాము నాయక్ ఈ సందర్భంగా స్పష్టంచేశారు. ఈసందర్భంగాఅనుమతులు మంజూరుచేసిన ఎమ్మార్వో కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈ శ్రమ్ పోర్టల్ లో కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలి

### మంథని సహాయ కార్మిక అధికారి డీ. రవీందర్



మంథని, మే-29,**(నేటి శుభోదయ):** మంథని పరిధిలో కొరియర్, హోమ్ సర్వీసెస్, ఫుడ్ డెలివరీ, ఏసీ టెక్నీషియన్లు, గ్రాఫిక్ డిజైనర్స్, విడియో ఎడిటర్స్ వంటి విధులు నిర్వహించేవారు, ఈ శ్రమ్ పోర్టల్ లో వారి వివరాలను నమోదు చేసుకోవాలని మంథని సహాయ కార్మిక అధికారి డీ. రవీందర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ అమెజాన్, ఫ్లిప్ కార్ట్, జోమాటో, స్విగ్గీ వంటి సంస్థలలో పనిచేసే వారిని గిగ్ కార్మికులుగా గుర్తిస్తూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింప చేస్తుందన్నారు. కార్మికులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ లైన్ నెంబర్ 14434 కు పోన్ చేసి పరిష్కరించుకోవాలని సూచించారు.


సహాయ కార్మిక అధికారి డీ. రవీందర్

## శంషాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ
## సీనియర్ నాయకుడు శ్రీనివాసులు కలిసిన ఫహీమ్



శంషాబాద్ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): శంషాబాద్ మండల పెద్దతోప్ర గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ విద్యాల జయమ్మ భర్త విద్యాల శ్రీనివాస్ ప్రస్తుతం బి.ఆర్.ఎస్ పార్టీలో క్రియాశీలక పాత్రను పోషిస్తున్నారు. శంషాబాద్ మండల పరిధిలో చెప్పుకోదగ్గ నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది విద్యాల శ్రీనివాస్ అనే చెప్పాలి. తన తోటి ప్రజాప్రతినిధులు అంతా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కాంగ్రెస్ పార్టీలో చేరగా విద్యాల శ్రీనివాస్ మరికొందరు మాత్రం నేతలు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ తరుణంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అత్యంత సన్నిహితుడైన ఫాహీం ఈరోజు దిద్యాల శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆహ్వానించగా విద్యాల శ్రీనివాస్ తాను పార్టీ మారే ప్రసక్తే లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. నా రాజకీయ జీవితమంతా భారత రాష్ట్ర సమితి పార్టీలోనే కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇరువురి మధ్య కొంతసేపు చర్చలు జరిగాయి చర్చల అనంతరం విద్యాల శ్రీనివాస్ తాను భారత రాష్ట్ర సమితి పార్టీలోనే కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. అనంతరం ఫహీం దుద్యాల శ్రీనివాసును శాలువాతో సత్కరించారు.

## వికాసం దివ్యాంగుల పునరావస కేంద్రంలో
## దివ్యాంగులకు అన్నదానం



(నేటి శుభోదయ) పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :29: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలో గల వికాసం దివ్యాంగుల పునరావాస కేంద్రంలో గోలి లక్ష్మీనారాయణ ఎస్/0 నరహరి 20వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి పెద్ద కుమారుడైన గోలి రవికుమార్-లావణ్య (ఏ ఎస్ ఐ) ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పెద్దపల్లి పండ్లు చికెన్ బిర్యానీ తో భోజన ఏర్పాటు చేశారు.దివ్యాంగులు కూడా రవికుమార్ కి వారి వెంట వచ్చిన శ్రేయోభిలాషులకు తమ సంతోషం వ్యక్తం చేశారు. రవికుమార్ మాట్లాడుతూ ప్రార్థించే చేతుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని పెద్దలు అన్నట్లుగా బుద్ధి మాన్యతగల ఇలాంటి వారికి మంచి పౌష్టికాహారం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.

## అవ్వ, తాతలకు శుభవార్త

### ఈ నెల 31న పింఛన్ లు పంపిణీ:- ఎంపీడీఓ గంట శ్రీనివాస్ రెడ్డి



**(నేటి శుభోదయ):** 29 పల్నాడు జిల్లా కారంపూడి: జూన్ ఒకటో తారీకు ఆదివారం రావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 31న శనివారం పింఛన్ లు పంపిణీ చేయడం జరుగుతుందని కారంపూడి ఎంపీడీఓ గంట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పింఛన్ తీసుకునే ప్రతి ఒక్కరికి ఈనెల 31న పింఛన్ పంపిణీ చేయడం జరుగుతుంది కాబట్టి లబ్ధిదారులందరూ గమనించాలని అయన కోరారు.శనివారం ఉదయం 6 గంట నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## అమీన్ పీర్ దర్గాలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవి గారు ప్రత్యేక ప్రార్థనలు



### కడప జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం

అమీన్ పీర్ దర్గాలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవి ఆంజనేయులు ఈరోజు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ పవిత్రమైన దర్గాలో ఆయన కొద్దిసేపు గడిపి, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, శాంతి సౌభాగ్యాలు, అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు గారు పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్ జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు పాటు పలువురు స్థానిక నాయకులు, అధికారులు కూడా దర్గాను సందర్శించారు. దర్గా కమిటీ సభ్యులు ఆయనకు స్వాగతం పలికి, దర్గా విశిష్టతను వివరించారు. అనంతరం దర్గా నిర్వాహకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.







## రేషన్ దుకాణాల్లోనే సరకుల పంపిణీ

### తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్




**(నేటి శుభోదయ):** 29 పల్నాడు జిల్లా కారంపూడి: జూన్ 1 నుంచి రేషన్ దుకాణాల్లో డీలర్ల ద్వారా సరకులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ సరకుల పంప వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేసిందన్నారు.65 ఏళ్లు దాటిన వృద్ధులు, దివ్యాంగులకు డీలర్ల ద్వారా 5వ తేదీ లోపు ఇళ్ల వద్ద సరకులు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాబట్టి మండల ప్రజలందరూ తమ గ్రామాల్లోని తమ పరిధిలో ఉన్న రేషన్ షాపు వద్దకు వెళ్లి.. రేషన్ తీసుకోవాల్సిందిగా అయన కోరారు. రేషన్ షాప్ యాజమాన్యలు రేషన్ సరిగ్గా ఇవ్వకపోతే.. తాహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయవలసిందిగా అయన కోరారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి

## తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్ర మల్లు భట్టి విక్రమార్క

- జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచిత ఇసుక సరఫరా
- వానాకాలం ముందస్తు సాగుకు రైతులను సన్నద్ధం చేయాలి
- వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా చర్యలు
- నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి ,మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి





























ఖమ్మం ,(**నేటి శుభోదయ**): ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగు వంటి పలు అంశాలపై ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లతో కలిసి సమీక్షించారు. సమీక్ష లో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు పెట్టే లక్షల రూపాయల పెట్టుబడి, వారి కష్టం వృధా అవుతుందని అన్నారు. నకిలీ విత్తనాలు అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అవసరమైన సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారికి పుట్టగతులు లేకుండా చేయాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు కూడా పూర్తి చేశామని అన్నారు. 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు కట్టించే పథకం దేశంలో ఎక్కడా లేదని, ఒకేసారి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం చాలా సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. 22 వేల 500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరగాలని అన్నారు. మనిషికి భూమికు ఉన్న అనుబంధం గత ప్రభుత్వం ధరణి పేరుతో చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. భూ భారతి చట్టంతో ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజలకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందే వివిధ పథకాలు వివరించాలని అన్నారు. ఉదయం జాతీయ పతాకావిష్కరణతో పాటు సాయంత్రం అసెంబ్లీ నియోజకవర్గం హెడ్ క్వార్టర్ లో వేడుకలు నిర్వహణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఆసుపత్రి నిర్వహణ పకడ్బందీ ఉండాలని, అవసరమైన మందుల స్టాక్ పంపుతున్నామని, ప్రతి నెలా ఆరోగ్య శ్రీ, డ్రగ్స్ చెల్లింపులు పూర్తి చేస్తున్నామని అన్నారు. సమీక్ష లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖల మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాల పై తీసుకుంటున్న చర్యలు వెంటనే పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ర్యాండమ్ గా చెక్ చేయాలని, అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు చేరాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు పురోగతిని కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు బాగా జరుగుతున్నాయని, ఈ సంఖ్య మరింత పెరగాలని అన్నారు. రుతుపవనాలు ముందుగా వచ్చిన నేపథ్యంలో వానాకాలం పంట సాగుకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందు బాటులో పెట్టాలని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తున్నామని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం పనులు 200 కోట్లతో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. సమీక్ష లో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుత ఎరువుల, విత్తనాల కొరత రాకుండా జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉంటుందని అన్నారు. స్టాక్ వివరాలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తూ ప్రతి మండలంలో అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ అందుబాటులో ఉండాలని అన్నారు. సమీక్ష లో రెవెన్యూ , హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హై కోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని, లబ్దిదారులను పూర్తి పారదర్శకంగా, నిరు పేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ తడిచిన ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఉన్న సందేహాలను మంజూరు పత్రాల పంపిణీ సమయంలో నివృత్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ లో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేశామని, లక్షా 21 వేల మెట్రిక్ సన్న రకం ధాన్యం, 95 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి బోనస్ తో సహా చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో కూడా రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని అన్నారు. సన్న రకం ధాన్యంకు బోనస్ ప్రకటించడంతో ఖమ్మం జిల్లాలో సాగు పెరిగిందని, రాబోయే వానాకాలం పంట దాదాపు 6 లక్షల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందని, రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షిస్తున్నా మని కలెక్టర్ తెలిపారు. ఎక్కడా కల్తీ విత్తనాల విక్రయం జరగకుండా జాగ్రత్త వహిస్తున్నామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా కల్తీ విత్తనాలు విక్రయాలు జరిగితే వెంటనే సమాచారం తెలిసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఎరువుల లభ్యతపై రెగ్యులర్ గా సమీక్ష చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా చూస్తామని అన్నారు. నేలకొండపల్లి, బోనకల్ మండలాల్లో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవెన్యూ సదస్సులు నిర్వహించామని అన్నారు. భూ సమస్యలపై నేలకొండపల్లి మండలంలో ప్రజల నుంచి 3224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1791 సాధా బైనామా దరఖాస్తులు ఉన్నాయని, ఫీల్డ్ సర్వే చేసి డాక్యుమెంట్ ఉన్న అర్హులకు సమస్య పరిష్కరించి పట్టాలను పంపిణీ చేస్తామని అన్నారు. మిగిలిన 1433 పైగా దరఖాస్తులో ఎక్కువ శాతం సర్వే నెంబర్ విస్తీర్ణం, సర్వే నెంబర్ పాస్ బుక్ లో ఎక్కలేదని దరఖాస్తులు వచ్చాయని, క్షేత్ర స్థాయి ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 299 దరఖాస్తులు ఆమోదించామని, ప్రతి తిరస్కరించిన దరఖాస్తుకు కారణం స్పష్టంగా తెలియ జేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన 800 పైగా ఇండ్లలో 30 ఇండ్లు చివరి దశకు చేరుకున్నాయని అన్నారు. 200 పైగా లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణం చేపట్టామని అన్నారు. రాబోయే వానాకాలం లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వ ఉండకుండా పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టామని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై పటిష్టమైన విజిలెన్స్ ఏర్పాటు చేశామని అన్నారు. కోర్టు స్టే తొలగిన వెంటనే సుజాత నగర్ పైలెట్ మండలంలో సాధా బైనామా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలని అన్నారు. ఇంటి నిర్మాణ సామాగ్రి తక్కువ ధరకు పేదలకు అందించాలని అన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల రైస్ మిల్లుల వద్ద తరుగు పేరుతో ధాన్యం కోత విధిస్తున్నారని , దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉందని అన్నారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు సజావుగా జరిగిందని, యాసంగి సీజన్ లో కొంత ఇబ్బంది జరిగిందని, వచ్చే సీజన్ లో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ గత ప్రభుత్వం లో గృహలక్ష్మి క్రింద బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించి డబ్బులు రాకుండా నిలుపుదల అయిన వాటికి ఇల్లు పూర్తి చేసే విధంగా డబ్బులు మంజూరు చేయాలని, సత్తుపల్లి నియోజకవర్గ ప్రాంతంలో వైద్యుల కొరత ఉన్నదని, 100 పడకల ఆసుపత్రికి అనుగుణంగా వైద్యులను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్ రాజ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్ లు పి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఉమ్మడి జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు కీలక నేత హిడ్మా అరెస్టు

## కొరాపూట్‌లో హిడ్మాను అరెస్ట్ చేసిన పోలీసులు

## అతని వద్ద నుంచి భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం



కొరాపుట్, ఖమ్మం (**నేటి శుభోదయ**): మావోయిస్టు ?కీలక నేత హిడ్మా అరెస్టయ్యాడు. మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న హిడ్మాను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. ఒడిశా రాష్ట్రంలోని కోరాపుట్‌లో హిడ్మాను పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో హిడ్మా హతమైనట్లు వార్తలు వచ్చినా అది వాస్తవం కాదని తేలింది. అయితే అప్పట్నుంచి మోస్ట్‌వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న హిడ్మా తాజాగా ఒడిశా పోలీసులకు చిక్కాడు. చాలాకాలం పాటు కనీసం ఫోటో కూడా లేకుండా తిరిగిన నేపథ్యం హిడ్మాది. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా జేగురుగొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పువ్వర్తికి చెందిన ఆదివాసీ హిడ్మా. 5తరగతి వరకే చదువుకున్న హిడ్మా 25 ఏళ్ల వయసులోనే మావోయిస్టు పార్టీలో చేరాడు. ప్రస్తుతం ఆయన వయసు 44 ఏళ్లు. మావోయిస్టు పార్టీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ)%–%1వ బెటాలియన్‌కు కమాండర్‌గా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీలో సభ్యుడిగా పనిచేశాడు. మావోయిస్టుల టాక్టికల్ కౌంటర్ అఫెన్సివ్ క్యాంపెయిన్ కూడా హిడ్మా నేతృత్వంలోనే దాడులు నిర్వహిస్తోంది.

### చేతిలో నెంబర్ వన్ బెటాలియన్

దాదాపు మూడు దశాబ్దాలుగా ఛత్తీస్ఘడ్ మావోయిస్టు పార్టీలో అంచలంచెలుగా ఎదిగిన హిడ్మా ఆర్మీ స్ట్రాటజీలలో దిట్ట. మావో సిద్ధాంతాన్ని పెద్దగా చదువు కోకపోయినా తుపాకి ద్వారా పార్టీలో హిడ్మా పాపులారిటీ పెరుగుతూ వచ్చింది. సుక్మా జిల్లాలో పుట్టిన హిడ్మా 17ఏళ్ల వయసులోనే పీపుల్స్‌వార్‌లో దళ సభ్యుడిగా పార్టీలో చేరాడు. ఆ తరువాత మావోయిస్టు పార్టీలో అంచలంచెలుగా కీలక పాత్ర పోషించాడు. మావోయిస్టు పార్టీలో ఉన్న నెంబర్–1 బెటాలియన్ ప్రస్తుతం హిడ్మా చేతిలో ఉంది. హిడ్మా ఆదేశాలు ఇస్తే ఈ బెటాలియన్ ఎక్కడైనా విరుచుకుపడుతుంది. మావోయిస్టు పార్టీకి చెందిన అత్యంత భయంకరమైన బెటాలియన్‌గా సుగ్మా టీంకు పేరుంది. 2011లో ఛత్తీస్ఘడ్‌లోని సుక్మా జిల్లాలో జరిగిన చింతల్నార్ దాడిలో దాదాపు 75మంది సిఆర్ పిఎఫ్ జవాన్లు చనిపోయారు. అప్పట్లో సంచలనంగా మారిన ఈ దాడికి హిడ్మా నాయకత్వం వహించాడు. ఇక 2017లో జరిగిన బూర్కపాల్ దాడిలోనూ హిడ్మా పాత్ర ఉందని మావోయిస్టు పార్టీయే ప్రకటించింది. వందలమంది మిలిటెంట్లను గెరిల్లా ఆర్మీతో ఏకం చేసి దాడి చేయడం ఇతడి ప్రత్యేకత. హిడ్మా దాడి చేస్తే ఎవరూ తప్పించుకోరని మావోయిస్టు పార్టీలో ఒక నమ్మకం. ఛత్తీస్ఘడ్‌లో గత రెండు దశాబ్దాల్లో జరిగిన ప్రధాన హింసాకాండలకు హిడ్మాయే కారణం అని అక్కడి పోలీసులు చెబుతారు. చాలాకాలం వరకూ హిడ్మా గురించి మావోయిస్టు క్యాడర్లోనే చాలా మందికి తెలియదు. అయితే మావోయిస్టు కేంద్ర కమిటీలోకి హిడ్మాను తీసుకోవడంపై పార్టీలో అప్పట్లో చాలా విబేధాలు వచ్చాయి. మావోయిస్టు పార్టీలో అత్యంత నిర్ణాయకమైన కేంద్రకమిటీలోకి ఎలాంటి సిద్ధాంత జ్ఞానం లేని హిడ్మాను తీసుకోవడం అంటే హింసను ప్రోత్సహించడమే అని కొంత మంది మావోయిస్టు సానుభూతిపరులు విమర్శించారు. మావోయిస్టు పార్టీ సిద్ధాంతాన్ని వదిలి






పూర్తిగా హింసామార్గాన్ని అందుకుందని హిడ్మాకు వ్యతిరేకంగా వాదనలు వచ్చాయి. మనుషుల్ని చంపడంలో హిడ్మా చేసే హింస ఎంతో భయంకరంగా ఉంటుందని చెబుతారు. ముఖ్యంగా ఇన్ఫార్మర్ల నెపంతో హిడ్మా కిరాతక హత్యలకు పాల్పడినట్లు చాలా చర్చ ఉంది. తన నీడను కూడా హిడ్మా నమ్మడని దాదాపు 10మంది వరకు రాత్రింభవళ్లు హిడ్మాకు పహరా కాస్తారని మాజీ మావోలు చెబుతారు. హిడ్మా భార్య కూడా మావోయిస్టు పార్టీలోనే పనిచేస్తున్నారు. పీఎల్‌జీఏ సభ్యులకు శిక్షణ ఇచ్చేది హిడ్మానే. ఒక్కో బెటాలియన్ 200 మంది మావోయిస్టులుంటారు. కొత్తగా ఏ బెటాలియన్ పెట్టినా హిడ్మా ఆధ్వర్యంలోనే పూర్తి స్థాయి ట్రైనింగ్ ఉంటుంది. పీఎల్‌జీఏతోపాటు మిగిలిన సభ్యులకు కూడా ఫైరింగ్‌లో శిక్షణ ఇస్తాడు. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన 25 కుపైగా ఘటనలకు హిడ్మానే సూత్రధారి అని చెబుతారు. హిడ్మా నేతృత్వంలో జరిగిన కొన్ని ఘటనలు ఇవీ. 2010 ఏప్రిల్ 6న సుక్మా జిల్లా తాడిమెట్ల అటవీ ప్రాంతంలో మైన్ ప్రొటెక్షన్ వాహనాన్ని మందుపాతరలతో పేల్చివేసి, కాల్పులు జరిపిన ఘటన హిడ్మా ఆధ్వర్యంలోనే జరిగింది. ఇందులో 74 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు, ఒక సాధారణ పౌరుడు మృతి చెందాడు. 2017 మార్చి 12న సుక్మా జిల్లా బెజ్జి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొత్తచెరువు దగ్గర రోడ్డు నిర్మాణ పనులకు భద్రతగా వెళ్తున్న జవాన్లపై మందుపాతరతో దాడి జరిగింది. ఆ ఘటనలో 12మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లుమృతి చెందారు. 2017 ఏప్రిల్ 24న ఇదే జిల్లా చింతగుఫా పోలీస్‌స్టేషన్ పరిధిలోని బుర్కాపాల్ సమీపంలో రోడ్డు పనులకు భద్రతగా వెళ్తున్న సీఆర్‌పీఎఫ్ జవాన్లను చుట్టుముట్టి చేసిన దాడిలో 24 మంది జవాన్లు చనిపోయారు. 2018 మార్చి 13న సుక్మా జిల్లా కాసారం అటవీ ప్రాంతంలో మావోయిస్టులు మందుపాతర పేల్చడంతో 12 మంది జవాన్లు మృతి చెందారు. 2020 ఫిబ్రవరిలో ఇదే జిల్లా పిడిమెట అటవీ ప్రాంతంలో మందుపాతర పేల్చి, కాల్పులు జరపడంతో 12 మంది డీఆర్‌జీ జవాన్లు మృతి చెందారు. తాజాగా శనివారం జొన్నగూడెం దాడిలో 22 మంది జవాన్లు మృతి చెందారు.






# సోషల్ మీడియాలో తెనాలి ఇద్దరు సిఐలు బహిరంగంగా యువకులను కొట్టడంపై వివరణ ఇచ్చిన గుంటూరు జిల్లా ఎస్పీ

**ఒక్కొక్కరి మీద 10 కేసులు ఉన్నాయి... ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలి. గుంటూరు జిల్లా ఎస్పీ శ్రీ సతీష్ కుమార్.**



నిన్నటి రోజున (26.05.2025) సామాజిక మాధ్యమాల ద్వారా తెనాలి పోలీస్ వారు ముగ్గురు యువకులను కొట్టే దృశ్యాలు ప్రసారం కావడం జరిగినది. సదరు దృశ్యాన్ని పరిశీలించగా గత నెలలో జరిగినట్టుగా మా దృష్టికి వచ్చినది.విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ పై గంజాయి మత్తులో దాడికి పాల్పడినారని తెలిసింది. అది ఆమోదయోగ్యమైనది కాదు మరియు ఖండించదగినది. జరిగిన సంఘటన గురించి ప్రాథమికంగా విచారించగా వేము.నవీన్ ఏ కిల్లర్, చేట్లోలు. జాన్ విక్టర్, దోమ.రాకేష్, షేక్. కరీముల్లా అను నలుగురు వ్యక్తులు తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐతా నగర్ నందు గంజాయి తాగుతూ దానికి బానిసలుగా మారి సామాన్య ప్రజలపై తరచూ దాడులకు పాల్పడుతూ ఉంటున్నారు. ఈ క్రమంలో తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటూ తెనాలి 3వ టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కన్నా.చిరంజీవి అనే కానిస్టేబుల్ ఇంటికి వెళ్ళే సమయంలో అతనినీ అడ్డగించి అప్పటికే గంజాయి మత్తులో ఉన్న నలుగురు యువకులు అతనిపై అకస్మాత్తుగా దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈ ఘటనపై నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగినది. వీరిపై అప్పటికే తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు రౌడీషీట్స్ కూడా నమోదై ఉన్నాయి. ఈ వ్యక్తులు గంజాయి, హత్యాయత్నం, దోపిడి, కొట్లాటలు, దొంగతనాలు, ఆడవారిపై దాడి చేయడం వంటి పలు కేసులలో నిందితులుగా ఉంటూ, జైలు కూడా వెళ్లి రావడం జరిగినది.

1) వేము.నవీన్ ఏ కిల్లర్ పై 10 కేసులు.
2) చేట్లోలు. జాన్ విక్టర్ పై 10 కేసులు.
3) దోమ.రాకేష్ పై 09 కేసులు.

నోట్ :- వీరందరూ తెనాలి 2వ పట్టణ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లుగా ఉన్నారు.

4)షేక్. కరీముల్లా 01 కేసు.

నేర చరిత్ర కలిగి రౌడీ షీటర్లుగా ఉంటూ విధుల్లో ఉన్న ఒక కానిస్టేబుల్ పై దాడిచేయడం ఎంతో అమానుషం.

శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసు శాఖలో పనిచేసే కానిస్టేబుల్ పై దాడి చేశారంటే సామాన్యులను పరోక్షంగా భయభ్రాంతులకు గురి చేయడమే వారి ఉద్దేశంగా అనిపించింది.

## పోలేరమ్మ తల్లి తిరుణాల మహోత్సవలు



**జనసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన తిరుణాల మహోత్సవములు ముఖ్య అతిథులుగా పాల్గొన్న వినుకొండ నియోజకవర్గం జనసేన సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్**

**(నేటి శుభోదయ):** 29 పల్నాడు జిల్లా వినుకొండ: వినుకొండ నియోజకవర్గం వినుకొండ మండలం నడిగడ్డ గ్రామం పోలేరమ్మ తల్లి తిరునాళ్ళ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ కొంజేటి నాగశ్రీను రాయల్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేమూరి, కామేపల్లి, అంద్రా ఆధ్వర్యంలో భారీగా మహానాడుకు తరలిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): రాష్ట్ర చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో కడప మహానగరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం



వరికుంటపాడు మండలం నుంచి నక్కల గండి రిజర్వాయర్ చైర్మన్ వేమూరి మధుసూదన్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కామేపల్లి వెంకటరత్నం, టిడిపి సీనియర్ నాయకులు అంద్రా బాల గురువారెడ్డి ల ఆధ్వర్యంలో భారీగా వాహనాలు నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాంబినేషన్ లో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా రానున్న రెండు మూడు నెలల్లో తల్లికి వందనం, రైతు భరోసా, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం లాంటి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం శుభసూచకం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో విరువూరు సర్పంచ్ పాలకొల్లు భాస్కర్ రెడ్డి, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## రెండు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

అమరావతి,**(నేటి శుభోదయ):** మాధవరావు యెగినాటి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ఓవైపు రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు విస్తరించగా, మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. అల్పపీడనం ఉత్తరం వైపు కదులుతుందని, రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రానున్న రెండు రోజుల పాటు కోస్తాంధ్రలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది, భారీ వర్షాల నేపథ్యంలో ఆకస్మిక వరదలు, కోస్తాంధ్రలో భారీ వర్షాలతో పాటుగా, ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది . గురువారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తారు నుంచి భారీ వర్షాలు, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్సార్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో మోస్తారు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసాయి. అలాగే ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆకస్మిక వరదల అవకాశం ఉంది. గోదావరి, నాగావళి, వంశధార నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల్లో కొట్టుకుపోయే కేసులను తగ్గించడానికి, ప్రమాదాన్ని కలిగించే నీటి వనరులు తక్షణం గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచనలు జారీ చేసారు. ఈ హెచ్చరిక బోర్డుల్లో భద్రతా సూచనలు, సహాయం కోసం అత్యవసర నెంబర్ల సమాచారం ఉంటుంది.

## ఆకుపాటి తో సమావేశమైన పలువురు ప్రముఖులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ తో గురువారం పలువురు ప్రముఖులు



ఆకుపాటి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా పశుసంవర్ధక శాఖ మాజీ అధ్యక్షులు కుప్పరంగా సాయి, జరుగుమల్లి ఎంపీపీ బెల్లం సత్యం, మద్దిపాడు మాజీ ఎంపీపీ అప్పల కుమారస్వామ, నసిర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడపలో జరుగుతున్న 2025 మహానాడు కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని వారు అన్నారు. అనంతరం ప్రముఖుల అందరిని ఆకుపాటి ఘనంగా సన్మానించారు

## తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు



**(నేటి శుభోదయ):** ఈరోజు గుంటూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జన్మదినము సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన ఎస్పీ, ఇతర పోలీస్ అధికారులు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆయనకు గుంటూరు జిల్లాతో మంచి అనుబంధం ఉంది.ఆయన గుంటూరు పట్టణంలోని ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల నందు విద్య నభ్యసించినారు. సినిమా రంగం ద్వారా తెలుగు జాతి ఖ్యాతిని, తెలుగు భాష గొప్పదనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహానుభావుడు.నటుడుగా తెలుగు జాతి కీర్తిని పెంచి, ఒక సామాజిక వేత్తగా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాజకీయాలలో ముఖ్యమంత్రిగా పలు పథకాలను ప్రవేశపెట్టి ప్రజలందరికీ "తలలో నాలుకలా" దగ్గరయ్యారు అని అన్నారు

## టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలి



**(నేటి శుభోదయ):** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనర్ అడవితక్కెళ్లపాడులోని టిడ్కో గృహ సముదాయాలను జిఎంసి, టిడ్కో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి, మౌలిక వసతులపై ప్రజల తెలిపిన సమస్యలను తెలుసుకొని, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెల్లపాడులోని టిడ్కోఇళ్లల్లో షుమారు 13 వందల కుటుంబాలు నివాసం ఉంటున్నారని, సదరు ప్రాంతంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తక్షణం త్రాగునీటి సమస్య తీరేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. అలాగే పారిశుధ్య సమస్యలపై కూడా ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు అందుతున్నాయని, సదరు ప్రాంతంలో ప్రత్యేకంగా డ్రైవ్ చేపట్టి శుభ్రం చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.

## తెలంగాణలో "వీక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్" ప్రారంభమైంది



రాజేంద్రనగర్ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): తెలంగాణలో "వీక్షిత్ కృషి సంకల్ప్ అభియాన్"భారీ ప్రచారం మే 29 న కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ప్రారంభించారు. డాక్టర్ ఆర్ సి అగర్వాల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (వ్యవసాయ విద్య) మరియు యాక్టింగ్ డైరెక్టర్, ఐఏసి ఆర్ -నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ ) డాక్టర్ షేక్ ఎన్ మీరాతో కలిసి ఐసీఎఆర్ -వ్యవసాయ సాంకేతిక అప్లికేషన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఎటిఎఆర్ఐ , హైదరాబాద్, ఐసీఎఆర్ సంస్థలకు చెందిన ఇతర డైరెక్టర్స్ ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తెలంగాణలో, మే 29 నుండి జూన్ 12, 2025 వరకు ఈ అభియాన్ సందర్భంగా 64



కేవీకే ల ద్వారా 15 రోజుల ప్రచారంలో ఐసీఎఆర్ శాస్త్రవేత్తలతో సహా 216 నిపుణుల బృందాలు పాల్గొంటున్నాయి. ఐసీఎఆర్ - నార్మ నుండి 6 శాస్త్రవేత్తల బృందాలు తెలంగాణలోని వివిధ ప్రాంతాలలో అభియాన్‌లో చురుకుగా పాల్గొంటున్నాయి.

## రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను కలిసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి వారితో పాటు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి.కిషన్ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గుర్క. జైపాల్ యాదవ్ లు ను కలిసిన వారిలో ఉన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం,ఇబ్రహీంపట్నం,కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన ఫార్మసిటీ భూముల అంశాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి,ప్రస్తావించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ హయాంలో కేటాయించిన భూములకు కంపైన్సేషన్ ఇవ్వాలని ఎకరానికి గుంట చొప్పున ఇల్ల జాగను ఇల్లు కట్టుకోవడానికి కేటాయించి పట్టాలివ్వడం జరిగిందని అదేవిదంగా భూములు తీసుకున్న అందరికి పట్టాలు అందజేయలేదని మిగతా వారందరు కూడా పట్టాలు అందజేయాలని అట్లాగే ప్లేస్మెంట్ కూడా చూపించాలని కలెక్టర్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే ఫార్మసిటీకి ఇచ్చిన భూములను తిరిగి వెనక్కి ఇచ్చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం బాధాకరమన్నారు.కచ్చితంగా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సబిత ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.ముందుగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆ భూములను తిరిగి రైతులకు అప్పగించాలనీ, ఆ తర్వాత ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.అంతేకాకుండా, గుర్రంగూడ, కురుమల్గూడ ప్రాంతంలో 70 సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న రైతులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి నోటీసులు జారీ చేసి భూములు లాగేసుకోవడం సరైన పని కాదని, అట్టి భూములను ల్యాండ్‌పూలింగ్ విధానంలో తీసుకోవాలని కోరుతూ కలెక్టరికి ఫిర్యాదు చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## పేరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కడప మహానాడు కు తరలిన టిడిపి శ్రేణులు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కడప మహానగరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం గణేష్ పురం గ్రామం నుంచి టిడిపి యువ నాయకులు పేరం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా వాహనాలు నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పేరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల కాంబినేషన్ లో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా రానున్న రెండు మూడు నెలల్లో తల్లికి వందనం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయబోతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం శుభసూచకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ పురం టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

ఆంధ్రప్రదేశ్, అమరావతి,**(నేటి శుభోదయ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటి వరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.

## 30 రోజుల లోపు రావలసిన బకాయి వివరాలు అందించాలి

### కో ఆపరేటివ్ సొసైటీ లిక్విడేటర్ అఖిలా బేగం

ఖమ్మం,**(నేటి శుభోదయ):** కో-ఆపరేటివ్ సొసైటీల నుండి రావలసిన నగదు బకాయి వివరాలు 30 రోజుల లోపు అందించాలని కోపరేటివ్ సొసైటీ జూనియర్ ఇన్స్పెక్టర్, లిక్విడేటర్ ఎస్.డి. అఖిలా బేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రఘునాధపాలెం మండలంలోని పంగిడి ఎస్టీ మహిళ లేబర్ కాంట్రాక్ట్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ను అలాగే ఖమ్మంకు చెందిన శ్రీ కనకదుర్గ స్టోన్ క్వారీ లేబర్ కాంట్రాక్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, డిస్ట్రిక్ట్ పారామెడికల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ లను లిక్విడేషన్ చేయడానికి తనను లిక్విడేటర్ గా జిల్లా సహకార అధికారి తెలంగాణ సహకార సంఘంలో చట్టం 1964 ప్రకారం నియమించారని తెలిపారు. ఈ మూడు కో ఆపరేటివ్ సొసైటీలకి సంబంధించి ఎవరికైనా నగదు రావాల్సినది ఉంటే తగిన ఆధారాలతో లిక్విడేటర్ కు 30 రోజులలోగా జిల్లా సహకార అధికారి కార్యాలయం, ఖమ్మం పాత డిఆర్డిఏ ఆఫీస్ పక్కన కలిసి సమర్పించాలని లేనియెడల చెల్లింపులు ఏమీ లేవని భావించ బడుతుందని, గడువు లోపు ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే చెల్లింపులకు పరిశీలిస్తామని, ఇతర వివరాలకు సెల్ నెంబర్ 9676900083 నందు సంప్రదించాలని అఖిలా బేగం ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలు ఏత్తివేయాలనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేవై. ప్రణయ్



శంషాబాద్ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తోంది. రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణాగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు కార్యక్రమంలో కె.అనిల్, తరుణ్ పాల్గొన్నారు .

## డాక్టర్ పులిపాటి ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా హెూలీ స్పిరిట్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసలపూడి రమేష్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం కర్ణగిరి చర్చి ప్రాంగణంలో హెూలీ స్పిరిట్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ జన్మదిన వేడుకలను ఆత్మీయ సేవకుల మధ్యలో గురువారం ఘనంగా నిర్వహించారు . అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ సందర్భంగా మానవతా దృక్పథంతో హెూలీ స్పిరిట్ ట్రస్ట్ చైర్మన్ పసలపూడి రమేష్ ద్వారా ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇనుపనూరి నాగేశ్వరావు కుటుంబ సభ్యులకు రూ 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో పులిపాటి ప్రసాద్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ మహాసేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద సంజీవరావు , పి ఎస్ ఐ , దానియేలు , యూసఫ్ , శరత్ పాల్ , యేసయ్య , ఏసోబు అనేక మంది సేవకులు పాల్గొన్నారు .

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వటమే తన ధ్యేయం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఆమనగల్లు(నేటి శుభోదయ): కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కోసం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికి ఇండ్లు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో పని చేస్తుందని కల్వకుర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పర్సన్ యాట గీత,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,పీసీసీ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా,మున్సిపాలిటీ అధ్యక్షుడు వస్పుల మానయ్య,మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్,మున్సిపాలిటీ కమీషనర్ శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు,మాజీ ఎంపీపీ విజయ్,కృష్ణ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్,ఎన్.ఎస్.యు.ఐ ఫరీద్,అవ్వారి శివలింగం, కాలె మల్లయ్య,అప్పం శ్రీను,శ్రీను నాయక్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ లో కొనసాగుతున్న గుడ్ మార్నింగ్ మణికొండ



మణికొండ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): బి.ఆర్.ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అలుపెరుగక పార్టీ నేతలు ప్రతిరోజు ఉదయాన్నే స్థానిక బస్తీలలో పర్యటిస్తూ ప్రజలను స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. అందులో భాగంగానే నేడు కూడా అల్కాపూర్ టౌన్షిప్ లో పర్యటిస్తున్న సందర్భంగా దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలు లక్షలు పోసి మంచినీటి కనెక్షన్లు తీసుకొని చివరకు ప్రతినిత్యం ట్యాంకర్ల మీదే ఆధార పడాల్సిన దుస్థితి ఏర్పడిందని మరియు ట్యాంకర్లకు వేలకు వేలు ఖర్చు చేయడం జరుగుతోందని తెలిపారు. స్పోర్ట్స్ పార్కులో నిర్మించిన 2. 5 ఎం.ఎల్.డి మంచినీటి రిజర్వాయర్ ప్రారంభోత్సవం కేవలం కాగితాలకే పరిమితమై, మంచినీటి వసతి కోసం ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రజానీకానికి మంచినీరు అన్నది కంటి తుడుపు చర్యగానే మిగిలి పోయింది. మంచినీటి కనెక్షన్ కొరకు హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఆక్ట్ ప్రకారం అవసరం లేకున్నను వాల్వుల పేరుతో వేలకు వేలు కట్టించుకొని నెలలు తరబడి కనెక్షన్ ఇవ్వకుండా మీనమేషాలు లెక్కించడం శోచనీయం.



గతంలో ఉన్న అధికారులు సాంకేతిక పరంగా ఒక ఇంచ్ కనెక్షన్ ఇవ్వాల్సిన చోట ఇవ్వడం కుదరదని, అర్థ ఇంచు కనెక్షన్లు మాత్రమే ఇచ్చి నీటి సరఫరా చేయడం జరుగుతున్నదనీ తెలిపారు. అల్కాపూర్ టౌన్షిప్ లో నీటి సరఫరా జరుగుతున్న విధానంపై సమగ్ర విచారణ జరగవలసిన అవసరం ఎంతైనా ఉన్నది కావున హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోగలరని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారం ధూళిపాళ, కుంబగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, సంగం శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, భానుచందర్, బాబు, సుమనళిని, షేక్ ఆరీఫ్, ఆరీఫ్ మొహమ్మద్, చెరుకూరి బాలాజీ, కందద ప్రవీణ్, యాలాల కిరణ్ తది తరులు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రైవేట్ స్కూల్ లలో ఫీజుల దోపిడీని అరికట్టి అనుమతిలేని స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

### టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ డిమాండ్.




టి ఎస్ ఎస్ ఓ రంగారెడ్డి జిల్లా ఆరంఘర్లి కార్యాలయం సమావేశంలో జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు,బట్టలు,పెన్నులను విద్యా సంవత్సరం ప్రారంభమౌతున్న సమయంలో విచ్చలవిడిగా దందాను కొనసాగిస్తారు. వాటిపై చర్యలు తీసుకునే విధంగా దానిపైన వెంటనే టాస్క్ ఫోర్స్ వేసి ప్రవేట్ స్కూల్ లను తనిఖీ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని . పేద మధ్య తరగతి ప్రజలను మభ్యపెట్టి లక్షల రూపాయలు ఫీజులను దోచుకుంటున్న ప్రైవేట్ పాఠశాలలను గుర్తించి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని శ్రీనివాస్ నివాస్ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో , తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్. టీఎస్ఎస్ఓ రాష్ట కోదిఆర్డినేటర్ కర్రే సుదర్శన్,టీఎస్ఎస్ఓ రాష్ట సోషల్ మీడియా ఇంచార్జి మీసాల వర్షిత్,టీఎస్ఎస్ఓ రాష్ట నాయకులు.సుధాకర్ సంపత్,,గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు తక్కువ ఖర్చుతో ఎ కే ఆర్ హాస్పిటల్ వైద్య సేవలు

### పేద పాస్టర్ లకు ఎ కే ఆర్ హెల్త్ కార్డులు

### పాస్టర్స్ సదస్సులో డాక్టర్ ఎ కే రావు




ఖమ్మం, మధిర, **(నేటి శుభోదయ):** మధిర టౌన్ వైరా రోడ్ లో గల ఎ కే ఆర్ మల్టీ స్పెషా లీటీ హాస్పిటల్ అదినేత డా ఎ కొండలరావు, పూర్వ ఖమ్మం నల్గొండ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రముఖ జాతీయ జానపద కళాకారులు ఉత్తమ వైద్యులు డాక్టర్ ఏ కొండలరావు హాస్పటల్ లో తెలంగాణ మధిర మండల పాస్టర్స్ అసోసియేషన్ నిర్వహకులు కమిటీ పెద్దలు అధ్యక్షులు దోర్నాల కరుణ జోషఫ్, జాయింట్ సెక్రటరీ ఎన్ జాషువా, అడ్మినిస్ట్రేటర్ తడిక మళ్ళ జాన్ వేస్లీ తదితరుల ఆధ్వర్యంలో పాస్టర్స్ సదస్సు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండలరావు మాట్లాడుతు యేసు క్రీస్తు జీవితం ఎంతో ఆదర్శ మైనది, ఆయన లాగా ప్రేమ, కరుణ, జాలి, దయ ప్రతి ఒక్కరు చూపించాలి అని అదే బాటలో మనం నడవాలీ అని సూచిస్తూ ఎ కే ఆర్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ కు వైద్య సదుపాయం నిమిత్తం వచ్చిన పేద పాస్టర్స్ కుటుంబాలకు 50 శాతం మినిమమ్ ఛార్జిలతో వైద్యం అందిస్తాను అని ప్రతి సేవకుడు, సేవకురాళ్ల కూ ఎ కే ఆర్ మల్టీ స్పెషలిటీ హెల్త్ కార్డు లు పెద్దలు చేతులు మీదుగా అందించినారు. అనంతరం డాక్టర్ ఎ కే రావు ను పాస్టర్స్ కమిటీ చే ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొండల రావు మిత్రులు కుటింభికులు అప్పారావు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ నాగేశ్వరావు, చావా వేణు(సీనియర్ ఆర్ ఎమ్ పి ), పాస్టర్ ప్రసాద్, బాలరాజ్, ఆనంద్ రావు, బాబురావు నథనియెల్, యేసు రత్నం, జీ దయాకర్, ఎర్రుపాలెం,మైలవరం పాస్టర్స్, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి రూ.80వేల సీఎం రిలీఫ్ ఫండ్

### ఎల్ఓసి పత్రాలు అందించిన గుడివాడ టిడిపి నేతలు



గుడివాడ మే 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): గుడివాడ అభివృద్ధి, ప్రజాల శ్రేయసుకు సమ ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముందుకు సాగుతున్నారని గుడివాడ టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి తెలియజేశారు. గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో రూరల్ మండలం చిన ఎరుకపాడు గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి మంజూరైన రూ.80వేల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్.ఓ.సి పత్రాలను బాధిత కుటుంబ సభ్యురాలు పామర్తి నాగజ్యోతికు గురువారం టిడిపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు మురళి మాట్లాడుతూ గుడివాడను ప్రగతి పథంలో తీసుకెళ్లడంతో పాటుగా ప్రజలకు మంచి చేయడానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతరం కష్టపడుతున్నారన్నారు. పనిచేసే నాయకుడు ఉంటే ప్రజలకు ఎంత మంచి జరుగుతుందో ఎమ్మెల్యే రాము ప్రత్యక్షంగా చూపిస్తున్నారన్నారు. కుల మత వర్గాల కతీతంగా ప్రజావేదిక కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ అందుబాటులో ఉందని నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే రాము నాయకత్వంలో అందుబాటులో ఉన్న వ్యవస్థలను సద్వినియోగం చేసుకోవాలని రాంబాబు, మురళి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అంగలూరు చిట్టిబాబు, మెరుగు మాల బ్రహ్మయ్య,సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడలో బంగారం బిస్కెట్ - స్కీమ్ తో ప్రజలకు టోపీ

### సుమారు 10 కోట్ల మేర మోసం, పరారిలో నిర్వాహకుడు బంగారం బిస్కెట్" కాదు కదా "క్రీం బిస్కెట్" కూడా ఇవ్వలేదంటూ బాధితుల ఆవేదన

విజయవాడ, మే 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): చీటీ పాటల తరహాలో పాడుకున్న వారికి బంగారం బిస్కెట్ ఇస్తానంటూ ఆశ చూపి నిలువునా మోసం చేశాడో వ్యాపారి. తాము మోసపోయామంటూ సుమారు 65 మంది పోలీసులను ఆశ్రయించారు. విజయవాడ, అయోధ్యనగర్‌కు చెందిన ముచ్చర్ల శ్రీనివాస్ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టర్-1లో ఉంటున్నారు. గతంలో పచ్చళ్ల వ్యాపారం చేసేవారు. స్థానికులతో చక్కని పరిచయాలు ఉన్నాయి. పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తుండడంతో అందరూ నమ్మారు. చీటీలు వేసి అందరికీ సొమ్ము చెల్లించేవాడు. బంగారం బిస్కెట్ పేరుతో పలు రకాల పథకాలు పెట్టి అందరినీ ఆకర్షించాడు. బంగారం ధర రోజు రోజుకు పెరుగుతుండడంతో తక్కువ ధరకు బంగారం ఇస్తానని ఆశ చూపాడు. ఒక్కొక్కరు ప్రతి నెలా 5 గ్రాముల బంగారం ధర ఎంత ఉంటే.. అంత సొమ్ము కట్టాలి. ఇలా 25 మంది సభ్యులు కడితే మొత్తం వచ్చిన 125 గ్రాములకు పాట పెడతారు. పాడుకున్న వారికి 125 గ్రాముల బంగారం బిస్కెట్ కొని ఇచ్చేస్తారు. పాడుకున్న వారు.. తర్వాతి నెల నుంచి 5 గ్రాములతో పాటు అదనంగా 3 గ్రాములు చెల్లించాలి. అంటే మొదటి నెలలో పాడుకున్న వారికి 125 గ్రాముల బంగారం వస్తే రెండో నెలలో పాడుకున్న వారికి 128 గ్రాముల బంగారం వస్తుంది. మూడో నెలలో పాడుకున్న వ్యక్తికి నెలలో 131 గ్రాములు... ఇలా తర్వాత పాడుకుంటున్న వారికి ఎక్కువ బంగారం వస్తుండటంతో చాలా మంది బంగారం ఇస్తున్నారు తప్ప.. పాట పాడుకోవడం లేదు. ఇలా అందరి బంగారం మొత్తం శ్రీనివాస్ వద్దే ఉండిపోయింది. స్కీమ్ చివరి దశకు చేరుకోవడంతో.. అందరికీ పెద్ద మొత్తంలో బంగారం ఇవ్వాల్సి వచ్చింది. నష్టం వస్తుందని భావించి.. అతడు ఒక్కసారిగా బోర్డు తిప్పేశాడని బాధితులు చెబుతున్నారు. ఈ విధంగానే తనకు రూ.కోటి విలువైన బంగారం ఇవ్వాలని అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన చలువాది లక్ష్మణుడు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### పోలీస్ స్టేషన్ చుట్టూ చీటీల బాధితుల

శ్రీనివాస్ వద్ద తాము చీటీలు వేశామని, డబ్బులు ఇంకా ఇవ్వలేదని పలువురు బాధితులు పోలీసులను ఆశ్రయించారు. న్యాయం చేయాలని పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నారు. ఇలా పలు రకాలుగా మోసపోయిన వారు దాదాపు 65 మంది బుధవారం అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్దకు వచ్చారు.. కానీ పోలీసుల వద్దకు వెళ్లడం లేదు. లక్ష్మణుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ప్రజలు దాదాపు రూ.10కోట్ల మేర మోసపోయి ఉండొచ్చని బాధితులు చెబుతున్నారు. అజిత్‌సింగ్‌నగర్ సీఐ వెంకటేశ్వర్లు నాయక్ బృందం.. నిందితుడి కోసం గాలిస్తోంది. శ్రీనివాస్ చిక్కితేనే ఎంత మేర మోసం జరిగింది? ఎంత మందికి ఎంత బంగారం? ఎంత డబ్బులు ఇవ్వాలో తేలుతుందని పోలీసులు అంటున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం మే 29 ( నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా మంచాల లోయపల్లి గ్రామానికి చెందిన శ్రీ మతి దోసపాటి బాలమని రంగయ్య కి ఇబ్రాహీంపట్నం ఎంఎల్ఏ మాల్ రెడ్డి రంగారెడ్డి సహకారం తో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ దండేట్కార్ మహేందర్ జీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అక్షరాల 62,500 రూపాయలను అందజేయడం జరిగింది ,వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పెదలందరూ సద్వినియోగ పరుచుకోవాలి తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు మిద్దె శ్రీనివాస్ గౌడ్, కొర్ర మోతిరం నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ దొర ,వేణు గోపాల్ రావు , రామ చందర్ కారింగు జంగయ్య, చెరుకు సత్యనారి ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మదగోని శివశంకర్ ,నరసింహ చిట్టి మారయ్య,యువ నాయకులు ఈరమళ్ళ శివన్న గౌడ్,మిద్దె నవీన్ కొర్ర బాలు ,గుర్రాల నవీన్, నూతనగంటి వెంకటేష్,బి మహేందర్ పాల్గొన్నారు

## మద్ది ఉపేందర్ రెడ్డి మృతికి మంత్రి పొంగులేటి సంతాపం

తిరుమలాయపాలెం,**(నేటి శుభోదయ):** పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్ది ఉపేందర్ రెడ్డి గురువారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తీవ్రంగా కృషిచేశారని కొనియాడారు. పాలేరు నియోజకవర్గంలో తన గెలుపునకు శ్రమించారని అలాంటి నాయకుడిని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. పార్టీకి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని పేర్కొన్నారు. ఆయన అకాల మృతి తనకు తీవ్ర మనోవేదనను కలిగించిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థించారు.

## కడ్తాల్ మండల రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

### రంగారెడ్డి కలెక్టర్ కు వినతి

### సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



కడ్తాల్(నేటి శుభోదయ): రెవెన్యూ సమస్యలు సరైన సమయంలో పరిష్కారం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు.గురువారం మాజీ మంత్రి వర్యులు సబితా ఇంద్రారెడ్డి,ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో ఫార్మా సిటీ(ఫ్యూచర్ సిటీ) ఏర్పాటులో భూములు కోల్పోయిన రైతుల సమస్యలపై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో భాగంగా కడ్తాల్ మండల రెవెన్యూ సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తెలిపారు.రైతుల పట్టాదారు పాసుబుక్ లో పేరు,సర్వేనం,భూమి రకం,కులం మొదలగు వివరాలు తప్పుగా నమోదై రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,సరిచేసుకోవడానికి ధరణి లేదా భూ భారతి ద్వారా దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి సమస్యలు పరిష్కారం కావడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.కడ్తాల్ మండలంలోని రైతులు పలు రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు ధరణి,భూభారతి ద్వారా ధరఖాస్తు చేసుకున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తు వెంకటరమణ రెడ్డి,అంబయ్య యాదవ్,లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి,రాజు నాయక్,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి

### సీఎం ఆదేశాల మేరకు ప్రభుత్వ లక్ష్యాలను సాధించండి.

### అధికారులతో శాసనసభ్యులు కృష్ణప్రసాదు సమీక్ష.



విజయవాడ, మే 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) : మైలవరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలను అర్హులైన వారికి వర్తింప చేయాలన్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెంచే విధంగా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకుని ఉపాధి కల్పనకు వివిధ అంశాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించాలన్నారు. తద్వారా వారికి ఉపాధి లభిస్తుందన్నారు. మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు వివిధ శాఖల నుంచి మంజూరు అయిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులు, ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది చురుగ్గా ఉండి ప్రజలకు విశేష సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అందించే సేవల్లో జాప్యం జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలతో జవాబుదారీతనంగా వ్యవహరించి, ప్రభుత్వ లక్ష్యాల మేరకు విస్తృతంగా సేవలు అందించాలన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రేపే చలో కలెక్టరేట్ ఉపాధి హామీ చట్టం రక్షణకై కదలిరండి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య



ఇబ్రహీంపట్నం మే 29 (నేటి శుభోదయ) : యాచారం మండల పరిధిలోని గ్రామాల కూలీలను సిద్ధం కమ్మని అన్నారు రోజు గడ్డ మల్లయ్య గూడెం కుర్మిద్ద గ్రామంలో ధర్నా కరపత్రం విడుదల చేసి అనంతరం మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా తీసి వేయడం కోసమే బిజెపి కేంద్రం ప్రభుత్వం ఉపాధి హామీలో తెచ్చిన మార్పులే కారణం. 1. బడ్జెట్ తగ్గించారు.కూలి డబ్బులు ప్రతి వారం రాకుండా నెలలు గడిచిన రావడం లేదు. వేలాది పనులు తగ్గించ్చినారు. సమ్మర్ అలావెన్స్ రద్దు చేసినారు. ప్రయాణ చార్జీలు తగ్గించ్చినారు. గడ్డ పార మొన కు డబ్బులు తగ్గించ్చినారు వాటర్ కు బిల్లులు ఇవ్వడం లేదు మెడికల్ కిట్టు లేదు. కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదు.ఎర్రటి ఎండలో నీడా కల్పించడం లేదు. ఈ కారణాల వలన కూలీలు గననియంగా తగ్గినారు. మండలంలో 12000 మందికి 2000 మంది పని చేస్తున్నారు అంటే అర్థం చేసుకోవాలి పొమ్మన లేకుండా పొగ పెట్టి నీ అంతలా నీవే పనికి దూరమైయ్యే పరిస్థితి వచ్చింది బిజెపి ప్రభుత్వం కాబట్టి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడు కునే దానికోసం కలెక్టర్ ముందు జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొన వలసిందిగా కోరుతున్నాము ఈ కార్యక్రమం లో వ్యకాస మండల నాయకులు ఎం సురేష్ శ్రీరాములు శంకర్ బీరప్ప అశోక్ వెంకటేష్ కూలీలు తదితరులు పాల్గొన్నారు

# పిల్లలందరినీ ప్రభుత్వ బడిలోనే చేర్పించండి

### ఖమ్మం నగర నమోదు ప్రచార జాతా ను ప్రారంభించిన టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ




ఖమ్మం,**(నేటి శుభోదయ):** టిఎస్ యుటిఎఫ్ నగర కమిటీ చేపట్టిన ఎన్రోల్మెంట్ ప్రచార జాతాను స్థానిక జడ్పీ సెంటర్ వద్ద టీజీవో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, నాణ్యమైన, విలువలతో కూడిన, సమానమైన విద్య ఆటపాటలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తారని, ప్రైవేటు పాఠశాలల కోసం మీరు వెచ్చిస్తున్న డబ్బులను ఆదా చేసుకోండి అని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజలందరూ చెల్లిస్తున్న పన్నుల ఆదాయాలతోనే నడుస్తున్నాయని అవి ప్రజలందరి ఉమ్మడి ఆస్తులని ఆ ఆస్తులను కాపాడుకోవాలంటే పిల్లలను అందులో చేర్చే బాధ్యత కూడా ప్రజలదేనని తెలిపారు. టీఎస్ యుటిఎఫ్ చేపట్టిన కార్యక్రమాన్ని అభినందించారు. కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా కల్పించిందని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను చేర్చి సౌకర్యాలను వినియోగించుకోవాలని, మన బడులను మనమే కాపాడుకోవాలని తెలియజేశారు. సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఒత్తిడి లేని విద్యను అందిస్తారని తల్లిదండ్రులందరూ విజ్ఞతతో ఆలోచించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా యుటిఎఫ్ ప్రచార జాతా కార్యక్రమం తీసుకుందని ఉపాధ్యాయులం కష్టపడి క్రమశిక్షణగా పని చేస్తామని, ఎక్కువ సమయాన్ని విద్యార్థులకు కేటాయించి నాణ్యమైన విద్య అందిస్తామని, విద్యార్థుల చదువులకు గ్యారెంటీగా ఉంటామని తల్లిదండ్రులకు హామీ ఇస్తున్నామని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగి ఉండాలని కోరారు. ప్రభుత్వం నర్సరీ ,కేజీ క్లాసులు ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశపెట్టి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పట్ల నమ్మకం, విశ్వాసం కలిగే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి వెంకన్న మాట్లాడుతూ నగరంలో రమణగుట్ట, పార్సి బంధం, వికలాంగుల కాలనీ , త్రీ టౌన్ ఏరియా, టేకులపల్లి ఖానాపురంలలో ప్రచార జాత నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉద్దండ్ షరీఫ్, శ్రీనివాస్, శ్యామ్ కుమార్ ,రోజా, నరసింహారావు, సాంబమూర్తి ,రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.





# మానవత్వం చాటుకున్న
## మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి



విజయవాడ, మే 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): విజయవాడ వారధి వద్ద ఓ వృద్ధురాలిని బస్సు ఢీకొనడంతో ఆమె రెండు కాళ్లకి తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో నిర్మలా శిశువిహార్ నుంచి తాడేపల్లి తిరిగి వస్తున్న వైయస్.జగన్ ప్రమాద వివరాలు తెలుసుకొని చలించిపోయారు. గాయపడిన వృద్ధురాలిని ఆస్పత్రిలో చేర్పించే బాధ్యతను ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్‌కు వైయస్ జగన్ అప్పగించారు. ఎమ్మెల్సీ అరుణ్ 108కు పలుమార్లు ఫోన్‌చేసినా స్పందించకపోవడంతో అటువైపుగా వెళ్తున్న ప్రయివేటు అంబులెన్స్‌లో వృద్ధురాలిని విజయవాడ జనరల్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స అందించేంతవరకూ ఎమ్మెల్సీ అరుణ్ అక్కడే ఉండి వృద్ధురాలికి సహాయం చేశారు. వైయస్ జగన్ చేసిన సహాయంతో బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## శాఖ గ్రంధాలయంలో విద్యార్థులకు ఖోఖో పోటీలు

### గ్రంథ పాలకుడు డి. కోటేశ్వరరావు



నేటి శుభోదయం (దాసరి శ్రీనివాసులు కందుకూరు ఇంచార్జ్): ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా గురువారం గ్రంథ పాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించి అనంతరం పిల్లల్లో దాగివున్న సృజనాత్మక శక్తి వెలికితీసే క్రమంలో వారికి ఖో ఖో పోటీలు నిర్వహించారు. చివరిగా వారికి స్నాక్స్ డ్రింక్స్ అందజేశారు.



## ఎంపీ అర్వింద్ చొరవతో ఈ విద్యా సంవత్సరం నుండే
# నవోదయ తరగతులు ప్రారంభం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 29:**(నేటి శుభోదయ):** నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్,జగిత్యాల జిల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.కాగా ఇటీవల నిజామాబాద్ ఎంపీ అర్వింద్ నేటి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులను ఆదేశించారు.దీంట్లో భాగంగా విద్యాలయాల శాశ్వత,తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ కి లేఖ రాశారు.నిజామాబాద్ జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి జక్రాన్ పల్లి మండలం కలిగోట్ గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 1063లో తాత్కాలిక వసతి కొరకు నాగారం శివారులోని ప్రభుత్వ డైట్ కళాశాల ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు.జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి వివాదాలు లేని కలిగోట శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా శాశ్వత,తాత్కాలిక భవనాల్లో రోడ్లు,నీరు,విద్యుత్, టెలికమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో ఆయన పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభమయ్యేందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ నిజాంసాగర్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.కాగా నవోదయ విద్యాసంస్థ మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడంతో పాటు, తాత్కాలిక భవన మరమ్మత్తుల కొరకు తన యొక్క ఎంపీ నిధుల ద్వారా 20 లక్షలు మంజూరు చేసినందుకు జిల్లా ప్రజలు ఎంపీ అర్వింద్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## మహిళల జీవనశైలి, ఆరోగ్యం,పరిశుభ్రత అనే అంశంల పై అవగాహన




రాథోడ్,బోనకల్,**(నేటి శుభోదయ):** మే 29.: -ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో భాస్కో సేవా కేంద్ర వారి సౌజన్యంతో మహిళల జీవనశైలి, ఆరోగ్యం, పరిశుభ్రత అనే అంశంపై మండలంలోని రామపురం గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ కరుణ మాట్లాడుతూ మహిళలు వారి యొక్క జీవన విధానంలో తీసుకోవలసినటువంటి జాగ్రత్తల గురించి మహిళలకు వివరించారు, వారు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి, పాటించవలసిన పరిశుభ్రత గురించి తెలియజేశారు, ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూక్తినీ మీరు పాటిస్తూ ప్రతి ఒక్క మహిళ తన ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తూ అదే విధంగా వారి కుటుంబం మొత్తాన్ని కూడా సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. పంచాయతీ సెక్రెటరీ నరేష్, ఆశ కార్యకర్త రేణుక, అంగన్వాడి టీచర్ నాగమణి, వి వో ఉమ, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.



## ఇందిరమ్మ అమృతం పథకాన్ని రాష్ట్ర మంత్రి
## సీతక్కతో కలిసి ప్రారంభించిన ఎంపీ బలరాం నాయక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 29: (నేటి శుభోదయ) : కొత్తగూడెం క్లబ్ నందు ఆడపిల్లలకు శక్తినిద్దాం.. ఆరోగ్య తెలంగాణను నిర్మిద్దాం అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ అమృతం పథకాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ధన సరి సీతక్కతో కలిసి ప్రారంభించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్. అనంతరం ఐసిడిఎస్ వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించి వేస్ట్ నుండి బెస్ట్ రూపొందించిన కళాకృతులను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్, మహిళ, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ మరియు ఐటిడిఏ పిఓ రాహుల్ తదితరులు పాల్గొన్నారు...





## ఖమ్మం మహిళా మార్ట్ ను లాభాల బాటలో నడిపేలా
# మహిళా సంఘాలు నిరంతరం కృషి చేయాలి

- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మహిళలు ప్రతి రూపాయిని ఆదాయం పెంచే కార్యక్రమాలకు ఉపమోగించుకొని వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి

సీక్వెల్ రోడ్డులోని మహిళా మార్ట్ సందర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్లు

ఖమ్మం,**(నేటి శుభోదయ):** ఖమ్మం మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా మార్ట్ నిర్వహణకు మహిళా సంఘాలు బాధ్యత వహించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు.




గురువారం ఖమ్మం, వైరా రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్, ఖమ్మం జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్‌లతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సందర్శించారు. మహిళామార్ట్ ఏర్పాటుకు దోహదపడిన పలు అంశాలు, మార్ట్ యొక్క ఉద్దేశ్యం, విక్రయించే ఉత్పత్తులు, ఖమ్మం బ్రాండింగ్ విలువ పెంచేందుకు తీసుకున్న చర్యలు వంటి పలు అంశాలను వారికి జిల్లా కలెక్టర్ వివరించారు. మార్ట్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు, ఉత్పత్తులను పరిశీలించి తృణ ధాన్యాలు, పప్పులను మహిళలు ప్యాకింగ్ చేసే విధానాన్ని ఆసక్తిగా వారు తిలకించారు.






ధూప్‌స్టిక్, అగర్ బత్తులు వేటితో తయారు చేశారని మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సీపీ, ఎస్పీ, డీఎఫ్‌ఓలు పలు ఉత్పత్తులను మార్ట్‌లో కొనుగోలు చేశారు. ఖమ్మం మహిళా మార్ట్ బాగుందని కితాబు ఇస్తూ, వ్యాపారం అనుకూలతకు మహిళా నిర్వాకురాలకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోని మహిళలు అనేక రకాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు



తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే వేదికగా మహిళామార్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. సమీకృత మార్కెట్‌లో కూడా ఓ స్టాల్‌ను




ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు.



వీటితోపాటు ఆన్‌లైన్‌లో కూడా మహిళా ఉత్పత్తులను విక్రయించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ మహిళా ఉత్పత్తుల విక్రయానికి మంచి కేంద్రాన్ని మార్ట్ రూపంలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ మార్ట్‌లో మహిళల ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఏ అధికారులకు సూచించారు. అటవీ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు మార్ట్‌లో అవకాశం కల్పించాలని, వాటి ద్వారా మహిళలకు మరింత లాభం వచ్చేందుకు వీలుంటుందని తెలిపారు. అనంతరం మహిళా మార్ట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను సైతం ఉన్నతాధికారులు పరిశీలించి, టీ స్టాల్ లో టీ ని సేవించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అలగాయపాలెం లో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం

నేటి శుభోదయం (దాసరి శ్రీనివాసులు కందుకూరు ఇంచార్జ్): కరేడు గ్రామపంచాయతీలోని అలగాయపాలెం గ్రామాల్లో గురువారం కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు వారి ఆధ్వర్యంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి డా. జి. ప్రసాద్ బాబు అధ్యక్షతన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యరామంలో డా.జి.ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజన్ లో వేరుశనగ పంటలో చేపట్టవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతుల గురించి, టిఏజి-73, ఐసిజిఎస్-1694, నిత్యహరిత వంటి నూతన వేరుశనగ వంగడాల గురించి, ఎరువుల మోతాదు, చీదపీడల యాజమాన్యం గురించి రైతులకు విపులంగా వివరించడం జరిగింది. అలాగే ప్రకృతి వ్యవసాయ విధానాల గురించి మరియు ధృవీకరణ గురించి రైతులకు వివరించారు. కందుకూరు నిర్మా పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.యం. వేరుశనగలో ప్రధాన సమస్య అయిన నులిపురుగుల నివారణకు వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలని, జొన్న, సజ్జా, బంటి పేర్లతో పంట మారిపిడి పాటించాలని, పిసిలోమైసిస్ అనే జీవ పురుగు నివారణ మందును





సేంద్రీయ ఎరువులో కలుపుకొని పొలంలో చల్లుకోవాలని, ఎకరాకు 200 కిలోల వేపచక్క వేసుకోవాల్నె తెలిపారు. అనురాధా మాట్లాడుతూ నెల సారవంతత పెంచుకోవడానికి ప్రతి రైతు జనుము, జీలుగ, పిల్లిపెసర, అలసంద వంటి పచ్చి రొట్ట పైర్ల విత్తనాలు ఎకరాకు 10 నుండి 15 కిలోలు చల్లుకొని పూత దశలో భూమిలో కలియదున్నుకొని 50 కిలోల ఎస్ఎస్‌పి ఎరువును వేసుకోవాలని తెలిపారు. అలాగే రైజోబియం, పి.ఎస్.బి, కె.ఎస్.బి. వంటి జీవన ఎరువులు, ట్రైకోడెర్మ విరిడే, సూడోమోనాస్ వంటి జీవ శిలీంద్ర నాశినులను 100 కిలోల పేడ ఎరువులో కలుపుకొని 15 రోజులు మగ్గనిచ్చి ఎకరా పొలంలో సమానంగా చల్లుకోవాలని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులకు తెలియజేశారు. కందుకూరు వ్యవసాయ సబ్ డివిజన్ అధికారిని అనసూయ మాట్లాడుతూ రైతులు అన్నదాత సుఖీభవ పథకం కోసం మరియు ఫార్మర్ రిజిస్ట్రీ లో రెజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాల గురించి రైతులకు వివరించారు. స్వయం సహాయ సంఘ మహిళలు నమో డ్రోన్ డీడీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉపాది పొందాలని తెలిపారు. హైదారాబాద్ లో వున్న కోళ్ళ పరిశోధనా స్థానం నుండి విచ్చేసిన ప్రధాన శాస్త్రవేత్త డా.కణ్ణన్ మాట్లాడుతూ వనరాజా, గిరిరాజ, గ్రామప్రియ, ఆశీల్ వంటి నూతన అధిక గుడ్లను, మాంసాన్ని ఇచ్చే కోళ్ళ జాతులను తయారుచేశామని వాటిని రైతులు కోళ్ళ పరిశ్రమ పెట్టుకొని ఉపాది పొందవచ్చునని తెలిపారు. అలాగే వాణిజ్య సరలిలో గొర్రెలు, మేకలు, పొట్టేళ్ళ పెంపకం చేపట్టడం ద్వారా అధిక లాభాలు ఆర్జించవచ్చునని తెలిపారు. అలాగే వుర్మి అనే స్టార్టప్ కంపెనీ ప్రతినిది రాకేశ్ మాట్లాడుతూ తమ కంపెనీ ద్వారా రైతులకు డ్రోన్ అమ్మకాలు, రిపేర్లు మరియు డ్రోన్ ద్వారా పిచికారి సేవలు అందిస్తున్నామని, కచ్చిత వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఖర్చు తగ్గించడానికి శాటలైట్ ద్వారా మట్టి పరీక్షలు చేసి ఫలితాలను రైతులకు అందిస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. కోరమాండల్ కంపెనీ ప్రతినిధి షేక్ నబీ మాట్లాడుతూ రైతులకు పురుగు మందుల పిచికారి కొరకు ఒక ఎకరా నుండి వందల ఎకరాలకు చేసుకోవాలనుకునే వారు తమను సంప్రదిస్తే వారి డ్రోన్ ద్వారా తక్కువ ఖర్చుతో పిచికారి చేస్తామని తెలిపారు. రైతులకు వివిద పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతులపై, కేంద్ర ప్రభుత్వ పథకాలపై తయారు చేసిన పుస్తకాలను అందివ్వడం జరిగింది. అలాగే డ్రోన్లతో పంటలో పిచ్చికారి చేసే విధాన ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. కరేడు లో మరియొక బృందం ఉలవపాడు మండల అధికారిని తిరుమల జ్యోతి, కేవీకె శాస్త్రవేత్తలు డా.వెంకటేష్, డా.శ్రీరంగ, నిర్మా శాస్త్రవేత్త గంగాధర్, బిటియమ్ కృష్ణ కలిసి రైతు సేవాకేంద్రం లో రైతులకు పంటలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు మహిళలు, యువత, ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్‌మండలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

రాథోడ్, బోనకల్ **(నేటి శుభోదయ):** బోనకల్ మండలం గార్లపాడు గ్రామం నుంచి వయా రామపురం మీదుగా నాగులవంచ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. బోనకల్ మండలం చిన్న బీరవల్లి గ్రామం నుంచి నారాయణపురం గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు . శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఉప ముఖ్యమంత్రి భట్టి







విక్రమార్క పైన బంతిపూలు చల్లుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానాన్ని చాటుకున్నారు. 9 కోట్ల 49 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ, మరమ్మత్తులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిన్న బీరవల్లి, గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు ఘన స్వాగతం బోనకల్ మండలంలోని చిన్న బీరవల్లి, గార్లపాడు, బోనకల్ గ్రామాల్లో 9 కోట్ల 49 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మరమ్మత్తులు, బీటీ రోడ్డు నిర్మాణం కొరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురువారం శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. బంతిపూలు చల్లుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. బోనకల్ మండలం గార్లపాడు గ్రామం నుంచి వయా రామపురం మీదుగా నాగులవంచ గ్రామం వరకు 2 కోట్ల 23 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మరమ్మ త్తులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత బోనకల్ మండలం చిన్న బీరవల్లి గ్రామం నుంచి నారాయణపురం గ్రామం వరకు 4కోట్ల 50 లక్షల రూపాయలతో బిటి రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండల కేంద్రానికి చేరుకొని బోనకల్ ఇందిరమ్మ డైరీ నుంచి రావినూతల గ్రామం వరకు 2కోట్ల 76 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించి మ్యాప్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు డిబార్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 29:(**నేటి శుభోదయ**): తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ సి బి సి ఎస్- బి ఏ./బీకాం./బిఎస్సి./బి బి ఏ./బి సి ఎ రెండవ, నాలుగవ,ఆరవ సెమిస్టర్ రెగ్యులర్,ఒకటవ,మూడవ, ఐదవ సెమిస్టర్ బ్యాక్లాగ్ (2020 నుండి 2024 బ్యాచ్ ల కు)పరీక్షలు12వ రోజు పూర్తి అయినట్లు తెలిపారు.ఉదయం జరిగిన పరీక్షలకు 6679 మంది విద్యార్థులకు 6153 మంది విద్యార్థులు హాజరయ్యారుకాగా 524 మంది విద్యార్థులు గైరాజరయ్యారని, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 8011 మంది విద్యార్థులకు 7241 మంది విద్యార్థులు హాజరయ్యారు.769 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.సి ఎస్ ఐ డిగ్రీ కాలేజ్ నిజామాబాద్లో ఒకరు,ఆర్ కె డిగ్రీ కాలేజ్ కామారెడ్డి లో ఒకరు మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆర్మూర్ లో ఒకరు మొత్తం ముగ్గురు విద్యార్థులు డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

### కిన్నెరసానిలో గిరిజనుల శక్తిని చాటిన శిక్షణ తరగతులు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 29: ( నేటి శుభోదయ ),: ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ శిక్షణ తరగతులు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసానిలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజనసామజిక వర్గానికి చెందిన మంత్రివర్యులు ధనసరి సీతక్క (అనసూయ) ఆదివాసీ శాసనసభ్యులు గిరిజన ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ తరగతుల్లో అశ్వారావుపేట శాసనసభ్యులు గిరిజన నాయకుడు జారె ఆదినారాయణ ఆదివాసీ సమాజాన్ని ఉద్దేశించి చేసిన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఆదివాసీల పట్ల ఆయనకున్న గౌరవం అభిమానం ఆయన మాటల్లో తేటతెల్లమైంది ఆదివాసీ హక్కులు వారి అభివృద్ధి ప్రభుత్వం అందిస్తున్న పథకాల సద్వినియోగంపై ఆయన స్పష్టంగా మాట్లాడారు ప్రజలలో అవగాహన పెరిగేలా నూతన ఆత్మవిశ్వాసం కలిగేలా ఆయన ప్రసంగం సాగింది జారె ఆదినారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఆదివాసీ సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ఆరోగ్యం భూమిహక్కులు ఉద్యోగావకాశాలు స్వయం ఉపాధి అవకాశాలను ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా అందిపుచ్చుకోవాలన్నారు. ఈ శిక్షణ తరగతులు ఆదివాసీ నాయకత్వానికి బలాన్నిస్తాయన్నారు ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ శిక్షణ తరగతులు నాయకులకు మరింత బాధ్యతను పెంచుతాయన్నారు..

### పాల్వంచ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## కిన్నెరసాని లో మంత్రి సీతక్కకు సన్మానం

### పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 29: ( నేటి శుభోదయ ): పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని లో ఆదివాసి శిక్షణా తరగతుల సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ,స్త్రీ శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు గురువారం కిన్నెరసానిలో ఆదివాసి అవగాహన కార్యక్రమము అనంతరం రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు ఆమెను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ,



మండల పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెలిగ మహేష్, పైడిపల్లి మహేష్, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్దికిషోర్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, అడ్వకేట్ శివారెడ్డి, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్లసుంద్ర రావు, డిష్ నాగేశ్వరరావు, సాంబయ్య, ఎర్రంశెట్టి మధు, మాలోత్ కోటి నాయక్, హెచ్ మధు, సందు ప్రభాకర్, ఎస్కే బాషా కొత్తపల్లి రవి, కటుకూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో యోగాపై వ్యాస రచన పోటీ




యాడికి మే 29 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో గల స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ లో యోగాపై గురువారం




వ్యాస రచన పోటీ నిర్వహించారు.ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ప్రశాంతత పొందవచ్చునని ఎంపీడీవో కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. యోగాంధ్ర లో భాగంగా గురువారం యాడికి లోని స్టార్ పారడైజ్ హైస్కూల్ లో యోగ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత పొందవచ్చును అని తెలిపారు. విద్యార్థులు యోగా సాధనకు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయవచ్చునని తెలిపారు. వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ సెక్రెటరీ హాజీవలీ, మహిళా సంరక్షణ కార్యదర్శి కృష్ణాంజలి, స్టార్ పారడైజ్ హై స్కూల్ మేనేజ్మెంట్ నాగేంద్ర, ఉపాధ్యాయులు కుమారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## గండి చెరువు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమొరండం ఇవ్వడం జరిగింది




ఇబ్రహీంపట్నం మే 29 (నేటి శుభోదయ ): అబ్దుల్లాపూర్ మెట్టు మండల పరిధిలోని గండి చెరువు గ్రామ ప్రజలు గ్రామ ప్రజలు, గ్రామానికి ఉదయం 8 గంటలకి చివరి బస్సు వస్తుంది, అప్పటినుండి సాయంత్రం 5 గంటల వరకు బస్సులు లేకపోవడం వల్ల, కాలేజీ పిల్లలకి, గ్రామ ప్రజలు ఇతర గ్రామాలకు వెళ్లాలన్న బస్సులు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాము, కనీసం మా గ్రామానికి ఆటోలు కూడా రావు అత్యవసర పరిస్థితి వస్తే అనేక ఇబ్బందులు పడుతూ బయటికి గ్రామాలకి ఫోన్ చేసి ఆటోలు పిలిపించుకొని వెళ్ళవలసి వస్తుంది. గతంలో కరోనా కంటే ముందు మంచిగా బస్సులు వచ్చేది ఎటువంటి ఇబ్బంది లేకుండా తరువాత ఉదయం రెండు ట్రిప్పులు సాయంత్రం ఐదు గంటలకు ఒకటి రాత్రి లాస్ట్ బస్సు వస్తుంది, దీనివల్ల ఉదయం 8 తర్వాత బయటికి వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. అందువలన ఈరోజు హయత్ నగర్ 1 డిపో లో మేనేజరు లేకపోవడం వల్ల డిపో ఇన్చార్జి మేనేజర్ వెంకటేశం కు మెమోరండం ఇవ్వడం జరిగింది, 2 డిపోలో కూడా మేనేజర్ లేనందున ట్రాఫిక్ దేవేందర్ రెడ్డి కి ఇవ్వడం జరిగింది. ఒకటి డిపో మేనేజర్ ఫోన్ లో మాట్లాడి గండి చెరువు గురించి నాకు తెలుసు అదనంగా ఇంకో బస్సు కావాలి కాబట్టి కచ్చితంగా పరిష్కరించే విధంగా ఆలోచించి పరిష్కరిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శ్రీ రామ్మూర్తి మాలాద్రి గ్రామ మహిళలు భాగ్యలక్ష్మి అనిత అన్నపూర్ణ రాణి భార్గవి బాలమ్మ నస్రీన్ మహిళలు పాల్గొన్నారు

# అసైన్డ్ మెంట్ భూముల్లో పొజిషన్లో ఉన్న పేదలకు పట్టాలు ఇవ్వాలి

### తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




ఖమ్మం,(**నేటి శుభోదయ**): ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వర్షాకాల ఆరోగ్య కార్యాచరణ ప్రణాళిక, వ్యవసాయ శాఖ ముందస్తు సాగుపై ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ లు, జిల్లా అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం, మంత్రులు




పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అసైన్మెంట్ భూములలో పోజిషన్ లో ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన ఉందని, వీటికి సంబంధించి ప్రతిపాదనలు ఉంటే సమర్పించాలని అన్నారు. సాదా బైనామా సంబంధించి ప్రభుత్వ భూములకు కూడా కొంతమంది దరఖాస్తులు చేసుకున్నారని, వీటిని తక్షణమే తిరస్కరించాలని మంత్రి ఆదేశించారు. హైకోర్టు నుంచి స్టే తొలగిన వెంటనే అర్హత ఉన్న సాదా బైనామాలను పరిష్కరిస్తామని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో తహసిల్దార్ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని మంత్రి ఆదేశించారు. దేశంలో ఎక్కడా పేదలకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయలు ఇవ్వడం లేదని కాంగ్రెస్ మాత్రమే ఇస్తుందని తెలిపారు. లబ్దిదారులను పూర్తి పారదర్శకంగా, నిరుపేదలను ఎంపిక చేయాలని అన్నారు. ఒత్తిడులకు లోనై అనర్హులకు ఎక్కడైనా ఇండ్లు మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పెట్టుబడి సొమ్ము లేకపోతే మహిళా సంఘాల ద్వారా రుణాలు మంజూరు చేయాలని మంత్రి తెలిపారు. జూన్ 10 లోపు పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేసిన ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి కావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం అవసరమైన ఇసుక లబ్దిదారులకు టోకెన్ ద్వారా ఉచితంగా అందించాలని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇంటి నిర్మాణం పరికరాల ధరల నియంత్రణ కు కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని అన్నారు. సగం దశలో మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటి పారుదల శాఖ పరిధిలో పెండింగ్ ఆపరేషన్ అండ్ మేయింటెనెన్స్ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని మంత్రి సూచించారు. పేదల సంతోషం కోసం ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

## గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ గౌడ్



ఖమ్మం,(**నేటి శుభోదయ**): ఖమ్మం నగరంలో గల బాలాజీ ఎస్టేట్స్ ఆఫీసులో తెలంగాణ గౌడ సంఘం , గోపా సంఘం ఖమ్మం జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రఘునాధపాలేం గ్రామంలో ఇచ్చిన 29 కుంటల స్థలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు జూన్ నెలలో జరగాల్సిన శంకుస్థాపన కార్యక్రమం, బహిరంగ సభను విజయవంతం చేయడానికి తెలంగాణ గౌడ సంఘం, గోపా ,




ఖమ్మం జిల్లా సమన్వయంతొ సన్నాహక సభను మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ గౌడ్ అధ్యక్షతన గురువారం నిర్వహించడం జరిగింది . ఈ సభ లో బాలసాని లక్ష్మినారాయణ గౌడ్ మాట్లాడుతూ గౌడ జాతిని రక్షించడానికి , అభివృద్ధి బాట పట్టటానికి , జాతి పిల్లల భవిష్యత్తు కొసం గౌడ జాతి మొత్తం ఎప్పటికప్పుడు చైతన్యవంతం అవుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను చేజిక్కించు కొనేందుకు ఖమ్మం నగరంలో స్థలం కేటాయించినదని తెలిపారు . ఇప్పుడు ఆ స్థలంలో గౌడ కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం కొసం అడుగులు పడుతున్న సంగతి అందరి దృష్టిలో ఉన్నదే . ఈ నిర్మాణానికి వచ్చే నేల జూన్ మొదటి వారం కాస్త అటు ఇటుగా శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులు పొన్నం ప్రభాకర్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, తెలంగాణ గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ పాల్గొనే అవకాశాలు ఉన్నాయి తెలిపారు . జరుగబోయే గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకొవడానికి అందరూ సహకరించాలని కొరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్ , చింతలపాటి వెంకటేశ్వర్లు గౌడ్ , జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నేహ్రు గౌడ్ , బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి గౌడ్ , గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్ , గుడిద శ్రీనివాస్ గౌడ్ , మార్కం లింగయ్య గౌడ్ , గండు యాదగిరి గౌడ్ , పొతగాని వెంకన్న గౌడ్ , అమరగాని వెంకన్న గౌడ్ , బొడపట్ల వెంకన్న గౌడ్ , బిచ్చాల తిరుమల రావు గౌడ్ , డాక్టర్ రాజశేఖర్ గౌడ్ , యరకల సైదులు గౌడ్ , తాళ్ళపల్లి రామకృష్ణ గౌడ్, ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల నుండి గౌడ, గోపా సభ్యులు పాల్గొన్నారు .

## అదుపు తప్పి ఓ ఆర్ఆర్ పైనుంచి కింద పడ్డ కంటేనర్

### డ్రైవర్, క్లీనర్ కు ఘయాలు ఆసుపత్రికి తరలింపు.



శంషాబాద్ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ వద్ద ఓఆర్ఆర్ పైన శంషాబాద్ వైపు వస్తున్నా కంటెనర్ వేగంలో అదుపుతప్పి ఓఆర్ఆర్ పైనుంచి కిందకు పడింది ఇప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రత్యేక సాక్షి మాణిక్యం అభిషేక్ శుభాకాంక్షలు మున్సిపాలిటీ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో ఇతడి నివాసం.అభిషేక్ లాజిస్టిక్ కాంపెనీలో



ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఉదయం 6 గంటల ప్రాంతంలో ఉద్యోగానికి వెళుతున్న అభిషేక్ కళ్ళముందే ఓఆర్ఆర్ పై నుంచి కంట్రైనర్ కింద పడింది. అభిషేక్ ఆర్ జి ఐ ఏ పోలీసులకు సమాచారం అందించాడు. ఫిర్యాదుదారుడి సమాచారం మేరకు సంఘటనా స్థలాన్ని చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.



ఇబ్రహీంపట్నం మే 29 (నేటి శుభోదయ): సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. స్టేజీని పూలతో అందంగా అలకరించేందుకు ఉద్యానవన శాఖ అధికారిని ఆదేశించారు. సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని శాఖల అధికారులను రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని కచ్చితంగా జరపాలని సూచించారు

## 35 లీటర్ల నాటు సారా పట్టివేత..

### ద్విచక్ర వాహనం స్వాధీనం.. -ఇద్దరు వ్యక్తుల మీద కేసు నమోదు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / చర్ల ప్రతినిధి, మే 29, (నేటి శుభోదయ): చర్ల మండలంలో వాహన తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనం మీద నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుంచి (35) లీటర్ల నాటుసారా, హీరో గ్లామర్ వాహనం స్వాధీన పర్చుకొని వారి మీద కేసు నమోదు చేసినట్లు కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో డిటిఎఫ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్, వెంకట నారాయణ, సుమంత్, పార్థ సారథి పాల్గొన్నారు.

## అన్నదాతను ఆదుకోలేని మద్దతు ధరలు

### ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 29:( నేటి శుభోదయ) : కేంద్ర ప్రభుత్వం నిన్న 14 రకాల పంటలకు మద్దతు ధరలను నిర్ణయంచేసి ప్రకటించింది ధాన్యం పండించిన అన్నదాతను ఆదుకోలేని,మద్దతు గా నిలబెట్టలేని మద్దతు ధరలు ఉన్నాయని అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్ ఆర్ భవన్ లో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడుతూ... వ్యవసాయంలో పంటల పెట్టుబడి ఖర్చులు రోజురోజుకు పెరుగుతున్నాయని సంవత్సరానికి 10 నుంచి 12% పెరుగుతుంటే మద్దతు ధరలు మాత్రం మూడు శాతానికి పెరగడం లేదని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సిఫార్సు చేసినా విధంగా ధాన్యానికి ధరలు పెంచలేదని కేవలం వరికి క్వింటాలుకి 69 రూపాయలు పెంచి చేతులు దులుపుకున్నారని వారన్నారు. దేశంలో వరి పంట దిగుబడి లో తెలంగాణ నెంబర్ వన్ గా నిలిచిందని అలాంటి పంటకు 69 రూపాయలు పెంచడంలో ఔచిత్యం ఏమిటని భూమయ్య అన్నారు. మద్దతు ధర నిర్ణయించడం లో ప్రభుత్వాలు రైతుల పెట్టుబడులను,రైతు శ్రమను, శాస్త్రీయంగా గుర్తించడం లేదని, స్వామినాథన్ సూచనలు అమలు పరచడం లేదని వారన్నారు. పంట పెట్టుబడులపై సి 2 50% అదనంగా కలిపి ధరలు నిర్ణయించాలని రైతు ఉద్యమం డిమాండ్ చేస్తుందని వారు అన్నారూ.ఈ సంవత్సరం లో ముందుగానే ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులకు సరిపడ నాణ్యమైన విత్తనాలు సప్లై చేయాలని,నకిలీ విత్తనాల వ్యాపారుల మోసాలకు గురి కాకుండా చూడాలని వారన్నారు.మొత్తం తెలంగాణలో విత్తనాలు సప్లై ప్రభుత్వ సంస్థల కన్నా ప్రైవేట్ విత్తన కంపెనీలు నేటికీ వారే 70% అందిస్తున్నారని కేవలం 30 శాతం మాత్రమే ప్రభుత్వ విత్తన సంస్థల ద్వారా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వారన్నారు.ప్రైవేట్ విత్తన సంస్థ వ్యాపారులు నకిలీ విత్తనాలతో రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారని వారి దోపిడిని అరికట్టి రైతులను ఆదుకోవాలన్నారు.తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన 540 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు.తెలంగాణ విత్తన అభివృద్ధి సంస్థ ద్వారానే రైతులకు అన్ని రకాల సరిపడా విత్తనాలు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా అన్ని రకాల ఎరువులు,విత్తనాలు, రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయ రెడ్డి, జిల్లా నాయకులు బి.సాయిలు,గంగాధర్, బి.బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర డీజీపీ ని కలిసిన పోలీస్ కమీషనర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 29: (నేటి శుభోదయ): గురువారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయాన్ని డీజీపీ డా.జితేందర్(ఐ పి ఎస్) సందర్శించిన సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య(ఐ పి ఎస్)పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.జిల్లాలో జరుగుతున్న లా అండ్ ఆర్డర్ తదితర అంశాలపై చర్చించారు.**

## భూమికని చివరిసారి చూడలేకపోయాం'



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): ఛత్తీస్గఢ్ జరిగిన ఎన్కౌంటర్లో కేశంపేట మండలం వేములనర్వ వాసి మావోయిస్టు విజయలక్ష్మి అలియాస్ భూమిక మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం ఆమె చిత్రపటానికి కుటుంబసభ్యులు గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ముఖాన్ని చివరిసారి చూడలేకపోయామని బంధువులు ఆవేదన చెందారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్ నరేందర్ గౌడ్, నర్సింలు గౌడ్, వన్నాడ శివ గౌడ్ ,సాయి కిరణ్ గౌడ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### అయినవాళ్లు లేనివారికి అంత్యక్రియలు చేస్తున్న

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

### కూతుర్లు మాత్రమే ఉన్న మహిళ అంత్యక్రియలు పూర్తి



యాడికి మే 29 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): నంద్యాల జిల్లా బెలూం గ్రామంలో నివసిస్తున్న హుస్సేనమ్మ అనే మహిళ అనారోగ్యంతో దాదాపుగా ఆరు నెలలుగా మంచానికి పరిమితం కావడం జరిగింది. మృతురాలికి ఇద్దరు కూతుళ్లు ఉండగా ఒక నెల ఒక కూతురు ఇంకొక నెల ఇంకొక కూతురు చూసుకునే లాగా ఒప్పందం చేసుకుని హుస్సేనమ్మను చూసుకునేవారు. ఈ క్రమంలో ఆమె ఆరోగ్యం విషమించి గురువారం మృతి చెందడం జరిగింది. మృతురాలికి ఇద్దరు కూతుర్లే కావడం , బంధువులు ఎవరు లేకపోవడంతో యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ సభ్యులు యాడికి నుంచి బెలూం గ్రామానికి వెళ్లి హుస్సేనమ్మ అంత్యక్రియలను ఇస్లాం సాంప్రదాయ ప్రకారం పూర్తి చేయడం జరిగింది. ఆ ఊరిలో వైకుంఠ రథం అందుబాటులో లేకపోవడం , ముస్లిం సంప్రదాయం ప్రకారం డోలీ లో మృతదేహాన్ని స్మశానానికి తీసుకు వెళ్లాల్సి రావడంతో డోలి ని మసీదు నుంచి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులే మృతురాలి ఇంటి వద్దకు తీసుకొని వచ్చి అక్కడ నుంచి స్మశానానికి ఒకటిన్నర కిలోమీటర్ దూరం తమ భుజాల మీదే మోసుకొని తీసుకొని వెళ్లడం జరిగింది. అయిన వాళ్లు ఎవరు లేని వారికి ఆపద్బాంధవుల వలె వచ్చి అంత్యక్రియలు పూర్తి చేసినందుకు మృతురాలి కూతుర్లు, మనవళ్లు, అల్లుళ్ళు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ ,గౌరవాధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, సాకరే శంకరప్ప,పర్లపాటి మహేంద్ర (అప్పేచెర్ల/తిమ్మాపురం) కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) టి. లక్ష్మీకాంతమ్మ పాల్గొనడం జరిగింది..





### సమస్యల పరిష్కారానికి భారత రాష్ట్ర సమితి

## ప్రతిరోజు నిర్వహిస్తున్న శుభోదయం




రాజేంద్రనగర్ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): శుభోదయం కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్, వెంకటేష్ కురుమ మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి బాబుల్ రెడ్డి నగర్ లో పర్యటించారు. ఎక్కడ చూసినా దుర్గంధంతో నిండిన రోడ్ల మధ్యలో నోరు తెరుసుకున్న మూత లేని మ్యాన్ హోల్స్ ప్రాణాలు తీసే విధంగ రోడ్డు మధ్యలోనే ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్లు ఇప్పుడా అప్పుడా పడిపోయే విధంగా వంగి ఉన్నయని స్థానికులు నేతలకు వివరించారు.కరెంటు స్తంభాలు పడిపోకుండా తడుతో కట్టిన స్థానికులు ఆరు మాసాల క్రితం స్వయంగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కార్పొరేటర్




తోకల శ్రీనివాస్ రెడ్డి అధికారులతో కలిసి బాబు రెడ్డి నగర్ లో పర్యటన నిర్వహించారు. పర్యటనలో భాగంగా దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించలేదు అన్నట్లు స్వయంగా ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసిన గాని బాబుల్ రెడ్డి నగర్ ని పట్టించుకోని అధికారులు ఇప్పటికైనా ఎలక్ట్రికల్ అధికారులు ప్రాణ నష్టం జరగకముందే ట్రాన్స్ఫార్మర్ ని వేరే చోటికి మార్చి పడిపోయే విధంగా ఉన్న పాతకాలపు స్తంభాలను మార్చి అదే స్థానంలో కొత్తవి వేయాల్సిందిగా ప్రజలు కోరుకుంటున్నారు. అధికారులు గానీ కాంట్రాక్టర్లు గానీ ఒక ప్రణాళిక లేకుండా ఇష్టానుసారంగా అడ్డదిడ్డంగా రోడ్లు వేసి ఆ రోడ్లో దేనికి ఉపయోగకరంగా లేకుండా బాబుల్ రెడ్డి నగర్ లో రోడ్లు వేశారు అని కాలనీ వాసులు వాపోయారు.ఆరు మాసాల క్రితం తొవ్విన మట్టి కుప్పలను ఎత్తుకొని వెళ్లకపోవడంతో మట్టి కుప్పలు స్మశానవాటికల్లా దర్శనమిస్తున్నాయి అని వెంకటేష్ కురుమ ఆందోళన వ్యక్తం చేసారు.కనీసం పాదచారులకు వాహనాలకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారినా రోడ్లు లక్షలు కోట్లు ఖర్చు పెడుతున్నప్పటికీ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ లేకుండా కాంట్రాక్టర్లు మధ్య రాత్రుల్లో ఇష్ట నుసారంగా నాసిరకం రోడ్లు వేసి చేతులు దులుపుకొని వెళ్లిపోతున్నరని ప్రజలనుంచి విమర్శలు వెల్లువత్తుతున్నాయని మండిపడుతున్నారు. ఇప్పటికైనా నాసిరకం పనులు చేస్తున్న పనులను మొండికేసిన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాల్సిందిగా కోరడమైనది.స్థానిక ప్రజాప్రతినిధులకు కొంతైనా సిగ్గుండాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ సోమ శ్రీనివాస్ గుప్త మంచర్ల చిరంజీవి,మైసిరెడ్డి ఎడ్ల కాడి సూర్యం జి, రాజు హనుమంతు, కార్తీక్, వెంకటరమణ, ఉప్పల్ శీను, అశోక్ కుమార్, భూదేవి, సరితా, మహేష్, అరుణ రెడ్డి, కిషోర్, సందీప్, సునీల్, రమేష్, రాజ్ కుమార్, రవి, తిమ్మి గిర్నిరాజు, రవీందర్ రెడ్డి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

### బోదునంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన

### బోదునంపల్లి కాంగ్రెస్ పార్టీ నేతలు - మాజీ డిప్యూటీ సర్పంచ్ నీల పాండు




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): పేదల సొంతింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని బోదునంపల్లి కాంగ్రెస్ నేతలు అన్నారు. గురువారం కేశంపేట్ మండల పరిధిలోని బోదునంపల్లి గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులతో ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి భూమి పూజ చేశారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాల అనిత లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ మంజూరు పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తర బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నేతలు , మాజీ డిప్యూటీ సర్పంచ్ నీల పాండు, మెలిగిరి యాదయ్య, ఎదిరే మల్లయ్య,కుమ్మరి బిక్షపతి, తుడుము మల్లేష్, తగ్రా లింగయ్య, బాయిగడ్డ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు...

# కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది"



- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): చిలుక విజయకుమార్:మే 29 (నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ - కామారెడ్డి జిల్లాల సమీక్షా సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ కీలక అంశాలను లేవనెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "గతంలో ఎన్నోసార్లు అంశాలు తెలియజేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అన్న సామెత గుర్తుకు వస్తోంది" అని వ్యాఖ్యానించారు.

**ముఖ్యమైన అంశాలు:**

1 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల అప్గ్రేడ్ - కేటాయింపు:

ఇప్పటికే నిర్మించిన ఇళ్లలో మౌలిక వసతుల లోపం స్పష్టంగా కనిపిస్తున్నదని అన్నారు. వీటి అభివృద్ధి కోసం తగిన నిధులు విడుదల చేయాలని,అలాగే కొత్త ఇళ్ల కేటాయింపులో వేగం పెంచాలి అని కోరారు.

**2 ఇందిరమ్మ ఇళ్ల ఆలస్యం:**

అనేక పేద కుటుంబాలు ఇళ్ల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నాయన్నారు.

మిగిలిన 2750 ఇళ్లకు ప్రభుత్వం స్థలాన్ని చూపిస్తూ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

**3 టిఐఎఫ్‌యూడిసి టెండరింగ్ ప్రక్రియలో జాప్యం:**

ఇప్పటికే ప్రతిపాదనలు సమర్పించినప్పటికీ, టెండరింగ్ ప్రక్రియ నెమ్మదిగా సాగుతోందని అన్నారు. వెంటనే ప్రక్రియ వేగవంతం చేసి పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

**4 నియోజకవర్గ అభివృద్ధి నిధుల విడుదల:**

గత సంవత్సరానికి నిధులు విడుదల కాలేదని,కనీసం ఈ సంవత్సరంతొలి త్రైమాసికంలోపు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

**5నాగారం ఇంటిగ్రేటెడ్ పాఠశాల:**

అసెంబ్లీలో స్వయంగా విషయాన్ని లేవనెత్తినట్లు తెలిపారు. ఇన్‌చార్జ్ మంత్రికి లేఖను అందజేశారని,త్వరితంగా పాఠశాల మంజూరు చేసి నిర్మాణం ప్రారంభించాలని కోరారు. ఈ విజ్ఞప్తులను సాధారణ అభ్యర్థనగా కాకుండా ప్రజల ఆశల ప్రతిరూపంగా తీసుకొని, తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ధన్ పాల్ కోరారు.

# మంగినపూడి బీచ్ వద్ద యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ బాలాజీ

### బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమం, మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మచిలీపట్నం: మే 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): ఈనెల 31వ తేదీన మంగినపూడి బీచ్ లో జరిగే యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మంగినపూడి బీచ్ వద్ద జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి బీచ్ లో యోగాంధ్ర కార్యక్రమం, మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. తొలుత ఆయన యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తూ కార్యక్రమం విజయవంతవానికి తీసుకుంటున్న చర్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది పాల్గొంటున్న నేపథ్యంలో అందుకోసం వేదిక, తివాచి, జెండాలు, బ్యాక్ డ్రాప్ బ్యానర్లు, డ్రోన్లు, పిఎ సిస్టం, మంచినీరు, స్నాక్స్, వైద్య శిబిరాలు తదితర ఏర్పాట్లపై ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లన్నీ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాల్గొంటున్న వారిని ఆ రోజున ఉదయం 6 గంటలకే బీచ్ కు చేరుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ యోగ విశిష్టతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమం పేరిట నెల రోజులపాటు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు మంగినపూడి బీచ్ లో పెద్ద ఎత్తున యోగా కార్యక్రమం నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. యోగాను ప్రజలు దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని, తద్వారా వచ్చే ఎన్నో రోగాలను ముందుగానే నివారించడానికి యోగ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో యోగాను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకువెళ్లేందుకు బీచ్ వద్ద వెయ్యి మందితో యోగాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం ఆయన మంగినపూడి బీచ్ వద్ద జూన్ మొదటి వారంలో జరుగనున్న మసులా బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలించారు. బీచ్ కబడి, కయాకింగ్ పోటీల నిర్వహణ, వివిధ ప్రదర్శనశాలలు, వంటశాలలు, పిల్లల వినోద క్రీడలు, మంచినీరు, మరుగుదొడ్లు ఏర్పాటు, వేదికలు, విద్యుత్ దీపాల అలంకరణ, సాహస క్రీడలు, గ్యాలరీలు, వంద అడుగుల జాతీయ జెండా ఏర్పాటు, పారిశుద్ధ్యం నిర్వహణ తదితర ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. డిఆర్ఓ కే చంద్రశేఖరరావు, బందరు డి.ఎస్.పి చప్పిడి రాజా, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, బందరు ఆర్డిఓ కే స్వాతి, యోగాంధ్ర సమన్వయ అధికారి పోతురాజు, ఆర్ట్ డైరెక్టర్ రమణ వంక, డ్వామా, డి ఆర్ డి ఏ, మెప్మా పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నటరాజన్, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డిఎం అండ్ హెచ్ వో డాక్టర్ శర్మిష్ఠ, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్, ఏపీఎస్ఆర్టీసీ మచిలీపట్నం డిఎం పెద్దిరాజు, తాసిల్దార్లు మధుసూదన్ రావు, నాగభూషణం తదితర అధికారులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

## 55 లక్షలతో జట్టింగ్ మిషన్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



శంషాబాద్ ప్రతినిధి.మే29(నేటి శుభోదయ): శంషాబాద్ మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముఖ్యంగా పారిశుధ్య పనుల నిమిత్తం 15 వ ఆర్థిక సంఘ నిధుల ద్వారా 55 లక్షలతో జట్టింగ్ మిషన్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన త్రాగునీరు,పారిశుద్ధ్యం వీధిదీపాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టి ఇబ్బందులు కలవకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపాలిటీ పై ఉందని అన్నారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు వస్తే పై అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు మాజీ ఛైర్మన్ కోలన్ శుష్మ మహేందర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బండిగోపాల్ యాదవ్, ఆర్, గణేష్ గుప్త, జహంగీర్ ఖాన్, అజయ్, వై కుమార్, కోలన్ మహేందర్ రెడ్డి,దూడల వెంకటేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, జగన్ గౌడ్, శ్రీధర్, ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టి ఆర్ ఆర్ లో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తు ఆహ్వానం

### ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వల్లి



నేటి శుభోదయం,( దాసరి శ్రీనివాసులు కందుకూరు ఇంచార్జ్ ): కందుకూరు టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల నందు మొదటి మరియు ద్వితీయ సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నవి కళాశాల నందు ఎం . వైఐపిసి, వైఐపిసి, ఎంపీసీ, సిఈసి, హెచ్ఈసి, తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం కోర్సులో కలవు ఒకేషనల్ కోర్సులైన ఓ.ఏ మరియు ఎం పి హెచ్ డబ్ల్యు ఓ(ఫిమేల్) నందు అడ్మిషన్లు జరుగుచున్నవి. జూన్ రెండవ తేదీ నుండి కళాశాల పునః ప్రారంభమగును. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకములతో పాటు నీట్,ఎంకేట్,లాసెట్ మరియు టీచర్ ట్రైనింగ్ వంటి పోటీ పరీక్షలకు ఫ్రీ మెటీరియల్ అందజేయబడుతుంది. విద్యార్థులకు తల్లికి వందనం పథకం ద్వారా 15000 రూపాయలు స్కాలర్షిప్ గా అందజేయబడుతుంది అలాగే డొక్క సీతమ్మ భోజనం పథకం ద్వారా మధ్యాహ్న భోజనం అందజేయచున్నది. ఇంటర్ తో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన వంటింటి కోచింగ్ మన టి ఆర్ ఆర్ జూనియర్ కళాశాల నందు అందించబడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగురు వలి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# క్రీడల పట్ల యువత ఆసక్తి కనబరచాలి

### వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్.



ఏన్కూర్.(**నేటి శుభోదయ**): యువత క్రీడల పట్ల ఆసక్తి కనపరిచి రాష్ట్రానికి, దేశానికి, పేరు తెచ్చే విధంగా క్రీడలు నైపుణ్యత చూపించాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ అన్నారు. ఏన్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుచున్న 8 మండలాల స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .....గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడల పట్ల యువత మంచి ఆసక్తి కనబడుస్తున్నారని, యువత క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు రాజీవ్ యువ వికాసం అనే పథకాన్ని తీసుకురావడం జరిగిందని, యువతకు మంచి పథకం అని అన్నారు. క్రీడల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గంలో క్రీడల నిర్వహణ జరిగితే తన సహకారం ఎల్లవేళలా ఉంటుందని యువతకు అభయం ఇచ్చారు. ఇటీవల వైరాలో జరిగిన జాబ్ మేళాలో చాలామంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావడం జరిగిందని. రాష్ట్రంలోనే వైరా లో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని ఆయన అన్నారు. మొదటి బహుమతి కారేపల్లి జట్టు, రెండో బహుమతి ఏన్కూర్ జట్టు గెలిచింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,స్వర్ణ నరేందర్. మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు, తిమ్మరావుపేట ఎంపీటీసీ లచ్చిరాం నాయక్,మండల మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రభావతి రెడ్డి, వేముల రమేష్, తాళ్లూరి నవీన్ ,ముక్తి వెంకటేశ్వర్లు. బగ్గు నాయక్, మాదినేని అశోక్, పాలెం శేఖర్ , చందమామ నరసింహరావు, క్రీడాకారులు, క్రీడ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన షేక్ హాజీ గౌస్





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన పామూరు పట్టణ టిడిపి నాయకులు, ముస్లిం సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ హాజీ గౌస్. ఈ కార్యక్రమంలో శేషం మోషే, సిద్ధవటం తిరుపతయ్య, సలాం షేక్ ఖాజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### ధాన్యం బస్తాల దిగుమతి, మిల్లింగ్ ప్రక్రియల పరిశీలన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 29 (నేటి శుభోదయ): జిల్లా కేంద్రానికి సమీపంలో గల అర్సపల్లి,ఖానాపూర్, సారంగాపూర్ ప్రాంతాలలోని రైస్ మిల్లులను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు.అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి అర్సపల్లిలోని రుద్రా రైస్ మిల్లును,ఖానాపూర్ లోని ఎల్.జీ ఆగ్రో ఇండస్ట్రీస్, వీరభద్ర రైస్ మిల్లు, సారంగాపూర్ లోని అనూ ఫుడ్స్ రైస్ మిల్లులను సందర్శించారు.ఆయా మిల్లులకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు,వాటిని దిగుమతి చేసుకున్నారా,ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు,మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.మిల్లుల వద్ద ఏమైనా తరుగు తీస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు.ముందస్తుగానే రుతు పవనాల ప్రవేశంతో వర్షాలు కురుస్తున్నందున ధాన్యాన్ని వెంటదివెంట దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు.ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే వర్షాల వల్ల తడిపోయే ప్రమాదం ఉంటుందన్నారు.ఇప్పటికే 90 శాతానికి పైగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని,చివరి దశలో మిగిలిన ధాన్యం నిల్వలను కూడా సకాలంలో దిగుమతి చేసుకుని సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ చేయాలని హితవు పలికారు.మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ అరవింద్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిరంతర విద్యుత్ మా లక్ష్యం -ఎమ్మెల్యే కసిరెడ్డి



కల్వకుర్తి(నేటి శుభోదయ): కల్వకుర్తి నియోజకవర్గానికి సంబందించిన విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం వెల్దండ,చారకొండ మరియు కల్వకుర్తి మండలాలకు చెందిన 25 కేవీ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు కావటం జరిగింది.కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంజూరైన ట్రాన్స్ ఫార్మర్ లను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి లబ్దిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యంగా పని చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహాయంతో నియోజకవర్గానికి కొత్త ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు కావటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,ముఖ్య నాయకులు,కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కలని నిజం చేసిన ఇందిరమ్మ ఇండ్లు

### ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసిన కాంగ్రెస్ నాయకులు



ఇబ్రహీంపట్నం మే 29 ( నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లిక్కి సుధాకర్ రెడ్డి మహమ్మద్ ఇబ్రహీం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్దిదారులకు చేరే విధంగా పనిచేస్తామని అన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో మహిళ సీనియర్ నాయకురాలు అమృత సాగర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన పనిచేస్తుందని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనులు ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అన్ని పథకాలు అందే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని



అన్నారు కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం లబ్దిదారులకు ముగ్గు పోసి ఇల్లు కట్టుకోవాలని చెప్పడం పట్ల సంతోషకరంగా ఉంది అని అన్నారు అదేవిధంగా లబ్దిదారులు కల నెరవేరిందని చింతపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్దిదారులు అందరు కూడా సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ జాంగీర్ మచ్చ జంగయ్య వెంకటరెడ్డి మన్యం ఆజయ్ కుమార్ బండి యాదయ్య ఎం శేఖర్ వేణు బండి అంజయ్య కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు

## ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు కు ఐదేళ్ల జైలు శిక్ష

### రూ. 9 లక్షలు చొప్పున జరిమానా

### తీర్పు చెప్పిన ఎర్రచందనం కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి



తిరుపతి,(నేటి శుభోదయ): తిరుపతి డివిజన్ నాగపట్ల బీటు పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 9 లక్షలు జరిమానా విధిస్తూ ఎర్రచందనం స్పెషల్ కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పునిచ్చారు. ఎర్రచందనం అక్రమ రవాణా ను నియంత్రించడంలో భాగంగా టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదై విచారణ లో ఉన్న కేసులకు సరైన సాక్ష్యాధారాలను సేకరించి ముద్దాయిలకి శిక్ష పడేలా ప్రణాళికలు రూపొందించారు. క్రైమ్ నెంబరు 01/2017లో తిరుపతి డివిజన్ నాగపట్ల బీటు పరిధిలోని అటవీప్రాంతంలో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా చేస్తూ చంద్రగిరి మండలంకు చెందిన గౌస్ బాషా, శివ అనే ఇద్దరు పట్టుబడ్డారు. వారి నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి గురువారం శిక్ష విధించారు. తదుపరి కోర్టు ఆదేశాలు మేరకు ఇద్దరు నిందితులను నెల్లూరు సెంట్రల్ జైలు కు తరలించారు. దీనిపై టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ మాట్లాడుతూ ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు సిబ్బందిని అభినందించారు. శేషాచలం రిజర్వు ఫారెస్టులోని విలువైన సహజ సంపద ఎర్రచందనం అక్రమ రవాణా కు పాల్పడే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అని తెలిపారు.

## ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలలో ఇందూరు భేష్

### ఉమ్మడి జిల్లా సమీక్షలో జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కితాబు

### భూభారతి,రాజీవ్ యువ వికాసం,ఖరీఫ్ సన్నద్ధతపై అధికారులకు దిశానిర్దేశం

### పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 29 (నేటి శుభోదయ): యాసంగి -2025 సీజన్ లో వరి ధాన్యం సేకరణతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో నిజామాబాద్ జిల్లా ముందంజలో నిలవడం అభినందనీయమని ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశంసించారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల పనితీరు ఎంతో భేషుగ్గా ఉందని ప్రశంసించారు. గురువారం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల



సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీతో కలిసి ఇంచార్జి మంత్రి జూపల్లి కీలక అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిపారు.యాసంగిలో వరి ధాన్యం సేకరణ,త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సన్నద్ధత,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు,భూభారతి అమలు తీరు,రాజీవ్ యువ వికాసం తదితర అంశాలతో పాటు తాగునీరు,ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంపై మంత్రి సమీక్ష నిర్వహించారు.శాసన సభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి, మదన్ మోహన్ రావు, ధన్పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు రాజీవ్ గాంధీ హనుమంతు,ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,అన్ని శాఖలకు చెందిన ఉమ్మడి జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా అంశాల వారీగా వివరాలను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఇంచార్జి మంత్రి దృష్టికి తెచ్చారు.నిజామాబాద్ జిల్లాలో యాసంగిలో 4 .19 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేయగా,11 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. దీంతో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని 700 కొనుగోలు కేంద్రాల ద్వారా లక్ష్యానికి మించి ఇప్పటివరకు 8.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిపామని తెలిపారు. ఇందులో 80 శాతానికి పైగా 7.27 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం ఉందని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ.1907 కోట్లు కాగా,రైతుల ఖాతాలలో రూ.1816 కోట్ల బిల్లు మొత్తాలను జమ చేయడం జరిగిందన్నారు.మరో 90 కోట్ల బిల్లు మొత్తాలను మూడు రోజులలో జమ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.ముందస్తు రుతుపవనాల రాక వల్ల కురుస్తున్న వర్షాలకు వరి ధాన్యం కొంత వరకు తడిసిందని,అయినప్పటికీ తడిసిన లక్షా 36 వేల బస్తాల ధాన్యాన్ని సైతం రైతుల నుండి సేకరించి మిల్లులకు తరలించామని అన్నారు. ఇంకనూ 60 వేల వరకు ధాన్యం బస్తాలను మిల్లులకు చేర్చాల్సి ఉందని వివరించారు.గత సంవత్సరం యాసంగిలో 4.25 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయగా, ఈసారి దాదాపు రెట్టింపు స్థాయిలో సేకరించామని తెలిపారు.కామారెడ్డి జిల్లాలో 426 కొనుగోలు కేంద్రాల ద్వారా 3.77 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించామని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ వివరించారు.116 మిల్లులకు ధాన్యం నిల్వలను కేటాయించామని,రైతులకు 822 కోట్ల రూపాయల మేర బిల్లుల చెల్లింపులు జరిపామని,గడిచిన కంటే ఈసారి యాసంగిలో 30 శాతం అధికంగా ధాన్యం సేకరణ జరిగిందని అన్నారు.దీనిపై ఇంచార్జి మంత్రి జూపల్లి స్పందిస్తూ,ధాన్యం సేకరణలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపడం వల్ల పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ జరిగిందని,ప్రభుత్వం సన్నాలు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తుండడం వల్ల రైతులు పెద్ద ఎత్తున వరి సాగు చేస్తున్నారని హర్షం వెలిబుచ్చారు.ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని,రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చివరి గింజ వరకు కూడా సజావుగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించి సకాలంలో మిల్లింగ్ జరిగేలా చూడాలన్నారు.కాగా, ఇదివరకు ధాన్యం నిల్వలు కేటాయించినప్పటికీ సీ.ఎం.ఆర్(కస్టమ్ మిల్లింగ్ రైస్) అందించడంలో విఫలమైన రైస్ మిల్లర్ల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉమ్మడి జిల్లా కలెక్టర్లకు సూచించారు.రెవెన్యూ రికవరీ యాక్ట్ తో పాటు నిబంధనల మేరకు కేసులు నమోదు చేయాలని,అవసరమైతే సదరు మిల్లులను వేలం వేసి సీఎంఆర్ నిధులను రాబట్టే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డిఫాల్ట్ మిల్లులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి సమగ్ర వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై చర్చ సందర్భంగా, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మినహా మిగతా సెగ్మెంట్లలో ఆశించిన విధంగా మంజూరీలు ఉన్నాయని మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.నిజామాబాద్ జిల్లాలో 3569 మందికి ఇళ్లను మంజూరు చేయగా,991 మంది నిర్మాణాలను ప్రారంభించారని,454 నిర్మాణాలు బేస్మెంట్ దశను, 60 మంది గోడల నిర్మాణ దశలను పూర్తి చేసుకోగా వారికి నిబంధనలకు అనుగుణంగా డబ్బులు కూడా చెల్లించడం జరిగిందని అన్నారు.కాగా లబ్దిదారులకు ఇసుక,మొరం వంటివి అందుబాటులో ఉండేలా చూడాలని,ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకునేలా లబ్దిదారులను ప్రోత్సహించాలని సూచించారు.గత ప్రభుత్వ అసంబద్ధ విధానాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ,తమ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తోందని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.6 వేల కోట్ల సబ్సిడీని,మరో రూ.రెండు వేల కోట్లు బ్యాంకు లింకేజీ కింద అందిస్తున్నామని అన్నారు. రైతులకు 22 వేల కోట్ల రుణ మాఫీ వర్తింపజేశామని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన 16 మాసాలలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను అమలులోకి తేవడం జరిగిందన్నారు.కాగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి,నిరుద్యోగ యువతకు బాసటగా నిలవాలని ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టాన్ని ఇప్పటికే పైలెట్ మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసినందున,జూన్ 3 నుండి అన్ని మండలాల్లో విజయవంతంగా అమలు చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు.త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతులకు సరిపడా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సలహాలు,సూచనలు అందించాలన్నారు. కాగా నిజామాబాద్ అర్బన్ సెగ్మెంట్లో స్లమ్ ఏరియాలలో నివసించే నిరుపేదలకు భూ సేకరణ జరిపి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచించారు.రేకుల షెడ్డు,



తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిని గుర్తించి,ఇందిరమ్మ ఇళ్ల మంజూరీలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. లబ్దిదారులకు ఇబ్బందులు లేకుండా ఉచితంగా ఇసుక సరఫరా జరిగేలా,తక్కువ ధరకు ముడి సరుకులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.తాగునీటి పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలని, వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పలు అంశాలను ప్రస్తావించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,నుడా చైర్మన్ కేశ వేణు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర రైతు, వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,ఉమ్మడి జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జోగి రాజీవ్, మేఘనలను ఆశీర్వదిస్తున్న వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి



విజయవాడ, మే 29 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడి వివాహ రిసెప్షన్ కు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఇబ్రహీంపట్నంలోని ఆయన నివాసంలో జరిగిన వెడ్డింగ్ రిసెప్షన్లో నూతన వధూవరులు మేఘన, జోగి రాజీవ్‌లకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.రాజీవ్ దంపతులతో పాటు జోగి రమేష్, బంధువులు పాల్గొన్నారు.

## ఇసుక లారీలను నియంత్రించడంలో అధికారులు విఫలం

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్



మంథని రూరల్,మే -29,(నేటి శుభోదయ): మంథని మండలం గద్దలపల్లి గ్రామంలో బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో ఇసుక లారీ ప్రమా దానికి గురైంది.గురువారం సిపిఎం ప్రజా సంఘాల నాయకులు ప్రమాద సంఘటన స్థలం వద్ద గ్రామస్తులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడారు... అడవి సోమనపల్లి క్వారీకి వెళ్లే ఇసుక లారీ దారితప్పి ఖమ్మం పల్లి ఇసుక క్వారీకి వెళ్లడం జరిగిందని అక్కడ ఇసుక లోడ్ చేయకపోవడంతో తిరుగు ప్రయాణంలో డ్రైవర్ మద్యం మత్తులో ఉండి అధిక స్పీడుతో వెళ్లడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. ప్రమాదం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో జరిగిందని ఆ సమయంలో జన సంచారం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని లేకపోతే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగేదని అన్నారు.రాత్రి సమయంలో ఇసుక లారీలు నడపరాదని మంథని నియోజకవర్గంలో ఉన్నప్పటికీ మంథని నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతుందని అన్నారు డ్రైవర్లు మద్యం సేవించి అధిక లోడుతో అధిక వేగంతో నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఇసుక లారీలను నియంత్రించడంలో సంబంధిత అధికారులు విఫలం చెందారని మంథని నియోజకవర్గంలో విచ్చలవిడిగా ఇసుక మాఫియా కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, గ్రామస్తులుఅద్దాల రాజయ్య, అద్దాల సంపత్, ముత్యాల దుర్గయ్య, రాజేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసే ప్రాణదాతలు కండి -డి ఈ ఓ....పి.ఆశోక్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 29 (నేటి శుభోదయ): స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కోటగల్లి లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ మాట్లాడుతూ రక్తదానం అన్ని దానాలకన్న గొప్పదని,రక్తదానం చేసే ప్రాణదాతలు కావాలని అన్నారు.ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీని అభినందిస్తూ,ప్రతి పాఠశాలలో రక్తదాన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పాఠశాలలో జూనియర్ క్రాస్ ను ఐలోపేతం చేద్దామని ఉపాధ్యాయులకు సూచించారు.సుమారుగా 40 మంది రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకం అని దానిలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ ట్రైనింగ్ సర్టిఫికెట్ స్టూడెంట్స్,ఉపాధ్యాయులు రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల విద్యాశాఖ అధికారి%% కోర్స్ డైరెక్టర్ సాయిరెడ్డి సభ అధ్యక్షత వహించారు.రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఆంజనేయులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్,కోశాధికారి కే. రమేందర్,జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అబ్బాపూర్ రవీందర్,డాక్టర్ రమేష్ మెడికల్ ఆఫీసర్,ప్రతినిధులు ధర్మేందర్,శ్రీకాంత్,శ్రీనివాస్, వెంకట్,శ్రీనివాస్,నరేష్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వివిధ అంశాలలో ట్రైనీ ట్రైనింగ్ స్టూడెంట్స్ 420మంది,తదితరులు పాల్గొన్నారు.

## రోటా వైరస్ పై ఒకరోజు వర్క్ షాప్

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి కళావతి బాయి



ఖమ్మం ,(నేటి శుభోదయ): ఖమ్మం అర్బన్ లోని భక్త రామదాసు కళాక్షేత్రంలో గురువారం మెడికల్ ఆఫీసర్లు, డిపోర్టులు చేసే సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం.లకు ' రోటా వైరస్, ఇతర వ్యాక్సిన్ లపై రీ-ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఇప్పటికే మనం 97 శాతం వ్యాక్సిన్ ను ఎస్టిమేటెడ్ చిల్డ్రన్ కు వ్యాక్సిన్ వేస్తున్నామని, 100 శాతం వ్యాక్సిన్ ను వేయడానికి సిద్ధంగా ఉండాలని, మనం వేస్తున్న వ్యాక్సిన్ గురించి ఏ.ఎన్.ఎం, సూపర్వైజర్లు పిల్లల తల్లిదండ్రులకు వివరంగా చెప్పి, వాటి మూలంగా ఎనిమిది రకాలైన ప్రాణాంతకమైన వ్యాధుల నుండి పిల్లలను రక్షిస్తున్నామని, వ్యాక్సిన్ వేసిన రోజు కొందరు పిల్లలకు జబ్బెన్ అవుతుందని, కొద్దిగా జ్వరం కూడా



వస్తుందని, అంతమాత్రాన భయపడవద్దని, తగు జాగ్రత్తలు చెప్పాలని, చల్లని నీటిలో ముంచిన గుడ్డను



జబ్బెన్ ఐన వద్ద అద్దాలని, పారాసెటామల్ సిరప్ దగ్గర ఉంచుకోవాలని, వ్యాక్సిన్ ల పట్ల ఇంకా కొందరిలో అపోహాలు ఉన్నాయని, వాటిని దూరం చేయాలని, డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది ఇమ్యూనైజేషన్ షెడ్యూల్ పట్టికను జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలని, ప్రజలు, చిన్న పిల్లల తల్లిదండ్రులు ఎవ్వరూ అధైర్యా పడుమ కొందరు మనం చిన్న పిల్లలకు వేస్తున్న వ్యాక్సిన్ డోస్, వేస్తున్న చోటు తెలపాలని, వివరాలు మాత్రం శిశు సంరక్షణ కార్డ్ లో నమోదు చేయాలని, వ్యాక్సిన్ డ్యూ డేట్ కూడా తప్పక రాయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ చందునాయక్, డిప్యూ. హెచ్.ఓ. రాష్ట్ర శిక్షకులు డాక్టర్ మురహరి రోటా వైరస్ వ్యాక్సిన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలితెశారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు, డెమో సుబ్రహ్మణ్యం, డి.పి.హెచ్.ఎన్.ఓ. శేషు రత్నం, డి.పి.ఎం.ఓ. రమణ, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం.లు పాల్గొన్నారు.

## వీరసావర్కర్ దేశ భక్తి యువతకు ఆదర్శం...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:మే 29 (నేటి శుభోదయ): వినాయక దామోదర్ వీర సావర్కర్ 142వ జయంతి సందర్భంగా నిజామాబాద్ జిల్లా కోర్టు ఆవరణలోని అసోసియేషన్ హాల్ లో ఆయన చిత్రపటానికి న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షులుమల్లెపూల జగన్మోహన్ గౌడ్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మాతృభూమి కోసం మరణం కూడా జనసం లాంఛిదన వీర సావర్కర్ స్వతంత్ర ఉద్యమంలో తన హిందుత్వం వాదం తో దేశభక్తిని చాటాదని పేర్కొన్నారు వీర సావర్కర్ 1883 మే 28 మహారాష్ట్రలోని నాసిక్ భగ్లూర్ గ్రామంలో జన్మించి భారత స్వాతంత్ర ఉద్యమం పట్ల ఆకర్షితుడై బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా "ఫ్రీ ఇండియా సొసైటీ" "అభినవ్ భారత్ సొసైటీ" "సంస్థ లను స్థాపించి స్వతంత్రం సాధించడానికి గెరిల్లా యుద్ధం లాంటిది అవసరమని ఆ దిశగా యువతను ఆలోచింపచేసినారని "తల్వార్ " పత్రిక "అభినవ భారత విప్లవ సమాజం అనే పత్రిక స్థాపించి తన రచనల ద్వారా స్వతంత్ర ఉద్యమం కి స్ఫూర్తిగా నిలిచారని దేశ ద్రోహం కింద బ్రిటిష్ ప్రభుత్వం ఆయనకు విధించిన జైల్ శిక్ష అండమాన్ నికోబార్ దీవుల్లో జైల్ శిక్ష అనుభవించిన జీనదీపించాలని ఆయన దేశ భక్తి యువత ఆదర్శం అవ్వాలని దేశం కోసం తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో న్యాయవాద పరిషత్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్ పిల్లి శ్రీకాంత్ శశిధర్ రెడ్డి ఉదయ్ కృష్ణ జయప్రకాష్ మధుసూదన్ గౌడ్ వెంకటేష్ అన్వేష్ అశోక్ ప్రకాష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అది విషం కాదు.. దివ్యౌషధం..
# లీటర్ ధరెంతో తెలిస్తే మైండ్ బ్లాంకే..







ఎక్కడైనా కోళ్లు, గొర్రెలు, మేకలు, పందులతో పాటు ఆవులు, గేదెలు వంటి పశువులను పెంచుకుంటారు. ఇంట్లో పిల్లి, కుక్క వంటి పెంపుడు జంతువులు కూడా ఉంటాయి. కొన్ని దేశాల్లో సింహాలు, పులులు వంటి వన్య మృగాలను స్కెతం పెంచుకుంటారు. కానీ విష ప్రాణులను ఎవర్కైనా పెంచుకుంటారా? సాధారణంగా పెంచుకోరు. పాములను ఆడిస్తూ జీవనం సాగించే వర్గాలు స్కెతం వాటిలో విషపు కోరలను పీకేసిన తర్వాతే పెంచుకుంటూ ఉంటారు. అయితే ఇప్పుడు తోకలో విషాన్ని నింపుకుని తిరిగే వృశ్చికం (తేలు) కోట్లు కురిపిస్తుందని మీకు తెలుసా? అవును. ఆ తేలు తోకలో ఉండే విషమే అద్భుతమ్కైన ఔషధంగా మారింది. కేన్సర్ సహా నరాలకు సంబంధించిన అనేక రుగ్మతలను నయం చేసే చికిత్సలో ఉపయోగపడుతోంది.

అందుకే.. ఒక లీటర్ తేలు విషం మిలియన్ డాలర్ల ఖరీదు చేస్తోంది. దీంతో తేళ్ల పెంపకంప్కె చాలా మంది దృష్టి పెట్టారు.

### విషమే ఔషధమ్కైన వేళ

విషం అంటే ప్రాణాలు తీస్తుంది. లేదంటే ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. కానీ తేలు విషంప్కె పరిశోధనలు చేసిన శాస్త్రవేత్తలు అందులో ఉన్న ఔషధ గుణాలతో కొన్ని రకాల వ్యాధులు, రుగ్మతలకు చికిత్స అందించవచ్చని తేల్చారు. ముఖ్యంగా కేన్సర్, న్యూరోలాజికల్ డిజార్డర్స్ (నరాల సంబంధిత రుగ్మతలు), కార్డియోవస్క్యులర్ డిసీజెస్ (హృదయం %-% రక్తనాళాలకు సంబంధించిన రుగ్మతలు)లను నయం చేయడంలో దివ్యౌషధంగా వినియోగించవచ్చని అనేక పరిశోధనలు తేల్చాయి. ఇప్పటికే పలు దేశాల్లో ఈ విషాన్ని ఔషధంగా మార్చి వినియోగిస్తున్నారు.

తేలు విషంలో ఉండే పెప్టైడ్ కేన్సర్ కణాలు వృద్ధి చెందకుండా అడ్డుకుంటాయని పరిశోధనల్లో నిరూపితమైంది. గ్లియోమాస్, ల్యుకేమియా, బ్రెయిన్ ట్యూమర్లు (మెదడు కణితులు), రొమ్ము క్యాన్సర్ సహా అనేక రకాల కేన్సర్‌కు చికిత్స అందించడంలో తేలు విషంలోని పెప్టైడ్ సమర్థవంతంగా పనిచేస్తుందని తేలింది. న్యూరోబ్లాస్టోమా, మెలనోమా వంటి అరుదైన నాడీ సంబంధ రుగ్మతలతో పాటు ఇతర నరాల వ్యాధులకు చికిత్సలో తేలు విషాన్ని ఉపయోగిస్తున్నారు. అలాగే రక్తనాళాలు %-% హృదయ సంబంధ వ్యాధుల చికిత్సలోనూ వృశ్చిక విషం విశేషంగా పనిచేస్తోందని గుర్తించారు.

కేవలం చికిత్సలోనే కాదు, వ్యాధినిరోధకంగానూ దీన్ని ఉపయోగించవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, అనాల్జిక్ ఔషధాల తయారీలోనూ తేలు విషాన్ని ఉపయోగిస్తున్నారు. పురుగు మందుల నివారణ, టీకాల తయారీలో సైతం తేలు విషం విశేషంగా ఉపయోగపడుతోంది. వీటన్నింటితో పాటు విషానికి విషమే విరుగుడు అన్నట్టుగా.. తేలు కాటు లేదా ఇతర విష పురుగుల కాటుకు గురైనప్పుడు ఆ విష ప్రభావాన్ని నిర్వీర్యం చేసే యాంటీ-వీనమ్ డ్రగ్స్ తయారీకి కావాల్సింది కూడా తేలు విషమే. అలాగే సౌందర్య సాధనంగానూ తేలు విషాన్ని వినియోగిస్తున్నారు.

### విషంతో ప్రయోజనమే కాదు.. లాభం కూడా

ఇంతటి ఔషధ గుణాలున్న తేలు విషానికి ఇప్పుడు అంతర్జాతీయంగా విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ప్రాణాంతక రోగాలకు చికిత్సను అందిస్తూ మృత్యువు నుంచి కాపాడుతున్న ఈ తేలు విషం కోసం కొన్ని దేశాల్లో తేళ్ల పెంపకం సాగిస్తున్నారు. 2016 నుంచి ఈ పెంపకం ఊపందుకుంది. కొన్ని రకాల తేళ్ల నుంచి సేకరించే విషం.. ఒక గ్యాలన్‌కు 39 మిలియన్ డాలర్లు (రూ. 325 కోట్లు) పలుకుతోంది. అంటే తేళ్ల పెంపకం ఎంత లాభదాయకమో అర్థం చేసుకోవచ్చు.

తేళ్ల పెంపకం, వాటి నుంచి విషాన్ని సేకరించడం ఎలా జరుగుతుందో ఈ వీడియో చూస్తే అర్థమవుతుంది.. తేలు విషం ఖరీదు కోట్లలో ఉంది కదా అని పూర్తిగా అధ్యయనం చేయకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోకుండా తేళ్ల పెంపకం సాగిస్తే.. అది ప్రమాదకరం, ప్రాణాంతకం కూడా కావొచ్చు. అందుకే తేళ్ల పెంపకం చేయాలనుకునేవారు ముందు లోతుగా అధ్యయనం చేయడం శ్రేయస్కరం..

# ఈ 2 మిడ్? రేంజ్? శాంసంగ్? గెలాక్సీ స్మార్ట్?ఫోన్స్?లో ఏది బెస్ట్??




శాంసంగ్ గెలాక్సీ ఏ36తో పాటు గెలాక్సీ ఏ56 భారత్?లో లాంచ్? అయ్యింది. కొత్త గెలాక్సీ ఏ సిరీస్?లో ఇన్?స్టెంట్? స్లో-మో, ఏఐ సెలెక్ట్, మెరుగైన సర్కిల్ టు సెర్చ్ వంటి అధునాతన ఏఐ ఆధారిత ఫీచర్లు ఉన్నాయి.ఇప్పటికీ విపరీతమైన పోటీ ఉన్న మిడ్-రేంజ్ స్మార్ట్?ఫోన్? మార్కెట్లో ఈ ఫీచర్లు గెలాక్సీ ఏ సిరీస్? ఆకర్షణను పెంచుతాయి. గెలాక్సీ ఏ56 గెలాక్సీ ఏ సిరీస్?కు అప్?గ్రేడ్ ఫీచర్లను తీసుకువస్తుండగా, ఎస్24 ఎఫ్?ఈతో ప్రీమియం ఎక్స్?పీరియెన్స్?ని పొందవచ్చు. ఈ నేపథ్యంలో ఈ రెండు స్మార్ట్?ఫోన్స్?ని పోల్చి, ఏది బెస్ట్?? అన్నది ఇక్కడ తెలుసుకుందాము..

శాంసంగ్ గెలాక్సీ ఏ56 వర్సెస్ గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ: డిజైన్ అండ్ బిల్డ్..

శాంసంగ్? గెలాక్సీ ఏ56లో లీనియర్ ఫ్లోటింగ్ కెమెరా మాడ్యూల్, 'రేడియెన్స్ ప్రేరేపిత కలర్ స్కీమ్'తో కొత్త డిజైన్ ఉంది. ఈ మోడల్ గెలాక్సీ ఏ సిరీస్?లో అత్యంత స్లిమ్?గా ఉంది. దీని థిక్?నెస్? కేవలం 7.4 ఎంఎం. గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ అల్యూమినియం ఫ్రేమ్?ని అందిస్తుంది. ట్రిపుల్ కెమెరా సెటప్?ని ఈ స్మార్ట్?ఫోన్? కలిగి ఉంది. ఇది బ్లూ, గ్రాఫైట్, గ్రే, మింట్, యెల్లో సహా వివిధ రంగులలో లభిస్తుంది. వినియోగదారులకు అనేక ఎంపికలను అందిస్తుంది.

శాంసంగ్ గెలాక్సీ ఏ56 వర్సెస్ గెలాక్సీ ఎస్24 ఎఫ్?ఈ: డిస్?ప్లే..

ఈ రెండు మోడళ్లు 6.7 ఇంచ్? డిస్?ప్లేను అందిస్తున్నాయి. గెలాక్సీ ఏ56లో 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, 1200 నిట్స్ పీక్ బ్రైట్?నెస్?తో ఫుల్? హెచ్?డీ+ సూపర్ అమోఎల్ఈడీ ఇన్ఫినిటీ-ఓ స్క్రీన్ ఉంది. గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈలో అమోఎల్ఈడీ డిస్?ప్లే ఉంది. ఇది 1900 నిట్స్? పీక్ బ్రైట్?నెస్? అందిస్తుంది. అలాగే 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్? కూడా ఉంది.

శాంసంగ్ గెలాక్సీ ఏ56 వర్సెస్ గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ: కెమెరా..

ఈ రెండు శాంసంగ్? స్మార్ట్?ఫోన్స్?లోని కెమెరా సెటప్? ఆకట్టుకునేలా ఉన్నాయి. గెలాక్సీ ఏ56లో 50 మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా, 12 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్?తో పాటు నైటోగ్రఫీ, లో- లైట్? పనితీరు కోసం లో నాయిస్ మోడ్ ఉన్నాయి. మరోవైపు, ఎస్24 ఎఫ్ఈ 50 మెగాపిక్సెల్ ప్రైమరీ కెమెరా, 12 మెగాపిక్సెల్ అల్ట్రావైడ్ లెన్స్, 3ఎక్స్ ఆప్టికల్ జూమ్?తో 8 మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్?తో వస్తుంది. ఇది బహుముఖ ఫోటోగ్రఫీకి బాగా సరిపోతుంది. సెల్ఫీల కోసం ఎస్24 ఎఫ్ఈలో 10 మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఉంది.

శాంసంగ్ గెలాక్సీ ఏ56 వర్సెస్ గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ: పర్ఫార్మెన్స్?..

గెలాక్సీ ఏ56 ఎక్సినోస్ 1580 చిప్సెట్?తో పనిచేస్తుంది. ఆరు సంవత్సరాల సెక్యూరిటీ అప్?డేట్లు, ఆండ్రాయిడ్ ఓఎస్ అప్?డేట్లను అందిస్తుంది.



8 జీబీ ర్యామ్, 256 జీబీ వరకు స్టోరేజ్ ఆప్షన్లు ఇందులో ఉన్నాయి. అయితే ఎస్ 24 ఎఫ్ఈ స్మార్ట్?ఫోన్?, దాని ఎక్సినోస్ 2400ఈ చిప్?సెట్?, సర్కిల్ టు సెర్చ్, నోట్ అసిస్ట్ వంటి ఫీచర్లతో సహా మెరుగైన ఏఐ అనుభవాన్ని అందిస్తుంది. రెండు ఫోన్లు ఒకే రకమైన ర్యామ్, స్టోరేజ్ కాన్ఫిగరేషన్లను అందిస్తాయి.

శాంసంగ్ గెలాక్సీ ఏ56 వర్సెస్ గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ: బ్యాటరీ లైఫ్..

శాంసంగ్? గెలాక్సీ ఏ56 45వాట్ ఫాస్ట్ ఛార్జింగ్ సపోర్ట్?తో 5000 ఎంఏహెచ్ బ్యాటరీని ప్యాక్ చేస్తుంది. గెలాక్సీ ఎస్ 24 ఎఫ్ఈలో 4,700 ఎంఏహెచ్? బ్యాటరీ ఉంటుంది.

శాంసంగ్ గెలాక్సీ ఏ56 వర్సెస్ గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ: ధర..

గెలాక్సీ ఏ 56 8 జీబీ ర్యామ్ ం 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ. 41,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇది మిడ్ రేంజ్ మార్కెట్లో ఆకర్షణీయమైన ఎంపిక. గెలాక్సీ ఎస్24 ఎఫ్ఈ 8 జీబీ ర్యామ్ ం 128 జీబీ స్టోరేజ్ వేరియంట్ ధర రూ.59,999గా ఉంది. దీని అధిక ధర దాని అధునాతన లక్షణాలను ప్రతిబింబిస్తుంది!



# కేటీఎం డ్యూక్? 125, ఆర్‌సీ 125 బైక్స్?
# డిస్కంటిన్యూ? ఈ వార్తల్లో నిజమెంత?





రెండు పాప్యులర్? 125సీసీ బైక్స్?ని కేటీఎం డిస్కంటిన్యూ చేస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. అవి.. కేటీఎం డ్యూక్? 125, కేటీఎం ఆర్?సీ 125. మరి ఈ వార్తల్లో నిజమెంతా?

ఈ రెండు కేటీఎం బైక్స్? డిస్కంటిన్యూ?

కేటీఎం డ్యూక్ 125, కేటిఎం ఆర్?సీ 125 బైక్స్? అమ్మకాలు ఏప్రిల్? 1 నుంచి నిలిపివేయాలని కేటిఎం నిర్ణయించినట్టు పలు నివేదికలు బయటకు వచ్చాయి. ఈ బైక్?లలో పనిచేసే 125సీసీ ఇంజిన్ ఓబీడీ -2డీ అప్?డేట్?లను పొందవని నివేదికలు చెప్పాయి. ఎందుకంటే ఈ అప్?గ్రేడ్ ఆర్థికంగా లాభదాయకం కాదని బైక్ తయారీదారు అంచనా వేసినట్టు వివరించాయి.



అయితే, ఈ వార్తల్లో నిజం లేదని కేటీఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రెండు బైక్స్?ని డిస్కంటిన్యూ చేస్తున్నట్టు తాము అధికారికంగా ఎక్కడా ప్రకటించలేదని, ఇది తప్పుడు సమాచారం అని, కేటీఎం ఆర్థిక పునర్నిర్మాణంతో సంబంధం లేదని స్పష్టం చేసింది.



"కేటీఎం కానీ, బజాజ్? ఆటోకానీ ఈ వార్తను అధికారికంగా ప్రకటించలేదు. ఇది తప్పుడు సమాచారం. కేటీఎం ఆర్థిక పునర్నిర్మాణానికి దీనితో సంబంధం లేదు," అని కేటీఎం ప్రకటనలో పేర్కొంది.

కేటిఎం 2018లో భారతదేశంలో డ్యూక్ 125ను విడుదల చేసింది. కొన్ని సంవత్సరాల తరువాత ఆర్?సీ 125ను విడుదల చేసింది. ఆ సమయంలో, ద్విచక్ర వాహన దిగ్గజం భారతదేశంలో ప్రీమియం, స్పోర్టీ 125 సీసీ మోటార్ సైకిళ్లకు మార్కెట్ ఉందని నమ్మింది. వాస్తవానికి, కంపెనీ మంచి సంఖ్యలో బైక్స్?ని విక్రయించగలిగింది. అయితే, యమహా ఆర్ 15, ఎంటీ 15 వంటి ప్రత్యక్ష ప్రత్యర్థులు చాలా ఎక్కువ సంఖ్యలో అమ్ముడయ్యాయి.

కేటిఎం కొన్ని మోడల్ ఇయర్ అప్?డేట్ల ద్వారా డ్యూక్ 125, ఆర్?సీ 125 బైక్లను భారత మార్కెట్లోకి తీసుకురావడానికి ప్రయత్నించింది. అయితే, ఈ వ్యూహం బ్రాండ్ కోసం పనిచేయలేదు. బదులుగా, బైక్ తయారీదారు 390 సిరీస్ మోడళ్లకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగించింది. ఇది 125 సీసీ మోడళ్ల కంటే పెద్ద ఇంజిన్, ఎక్కువ పవర్-ప్యాక్డ్ పనితీరు కారణంగా ప్రజాదరణ పొందింది. 125 సిరీస్ మోడళ్ల ప్రజాదరణ క్షీణించడంలో భారతీయ వినియోగదారులు పెద్ద, ప్రీమియం బైక్స్? పట్ల ఆసక్తి చూపడం కూడా కీలక పాత్ర పోషించింది.

వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని 125 సీసీ శ్రేణి మోటార్ సైకిళ్లలో ఇన్వెస్ట్ చేయడం, అప్?గ్రేడ్ చేయడం అర్థరహితమని కంపెనీ గుర్తించినట్టు తొలుత వార్తలు వచ్చాయి. కానీ ఆ వార్తలు నిజం కాదని సంస్థ స్పష్టం చేసింది. ఏప్రిల్? 1 నుంచి ఒకవేళ కేటిఎం డ్యూక్ 125, ఆర్?సీ 125లను సంస్థ నిజంగానే డిస్కంటిన్యూ చేసినా, ఈ బైక్స్? లభ్యత డీలర్?షిప్లలో కొంతకాలం ఉండవచ్చు! ఎందుకంటే స్టాక్?ని వీలైనంత త్వరగా తొలగించడం సాధ్యం కాదు. అలాంటప్పుడు, 125 సీసీ మోడళ్లపై క్యాష్ డిస్కౌంట్లు, ఇన్సూరెన్స్ బెనిఫిట్స్, వారంటీ ఆఫర్లు వంటి మంచి డీల్స్ ఉండొచ్చు.

**దీనిపై క్లారిటీ రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే!**

# గోల్డ్‌లోన్ అంత ఈజీ కాదు బాసూ..
# ఇకపై ఆర్బీఐ కఠిన నిబంధనలు.!



బంగారం అంటే కేవలం అలంకార ప్రియం మాత్రమే కాదు, ఆర్థికంగా ఆదుకునే భరోసా కూడా. సామాన్యుల నమ్మకం ఇదే. కష్టం వస్తే గోల్డ్ లోన్‌తో గట్టెక్క వచ్చు అనుకునే వాళ్లకు గడ్డు కాలం రాబోతుంది. భద్రం అని బ్యాంకుల్లో బంగారం తాకట్టు పెడితే..బ్యాంకు సిబ్బంది చేతివాటంతో అసలుకే ఎసరు వస్తోంది. కస్టమర్లు తాకట్టు పెట్టిన బంగారాన్ని దారి మళ్లిస్తూ మోసాలకు పాల్పడిన బ్యాంకు సిబ్బంది వైనాలు ఇటీవల సంచలనం రేపాయి.మరోవైపు దేశవ్యాప్తంగా గోల్డ్ లోన్స్ అడ్డగోలుగా పెరుగుతోన్న క్రమంలో వీటన్నింటికీ కళ్లెం వేసేందుకు నిబంధనలను మరింత కఠినతరం చేసే దిశగా ఆర్‌బిఐ చర్యలు చేపట్టబోతుంది. ఏ బ్యాంక్‌కు వెళ్లినా..ఏ ఫైనాన్షియల్ ఆఫీస్‌కు వెళ్లినా గంటలో అరగంటలో గోల్డ్‌లోన్ ఇవ్వబడును అని తాటికాయంత అక్షరాలతో ఆకర్షణీయపై ప్రకటనలు కన్పిస్తాయి. లోన్ మంజూరు కావాలంటే అప్రయిజర్లే కింగ్ మేకర్లు. బంగారాన్ని పరీక్షించి.. తూకం వేసి ఎంత రుణం ఇవ్వాలో నిర్ణయిస్తారు. అక్కడే మోసాలకు తెరలేస్తోంది. పైకం కొద్దీ లోన్ మంజరు చేయడం..కొన్ని సార్లు గిల్టు నగలను తాకట్టు పెట్టి బ్యాంక్‌లను బురిడీ కొట్టించడం వంటి మోసాలు కొకొల్లుగా జరిగాయి. జరుగుతున్నాయి. ఇట్టాంటి వాటిని కట్టడి చేసేందుకు ఆర్‌బీఐ కొరడా ఝులిపించబోతుంది. లోన్ తీసుకునేది ఎవరు? తాకట్టు పెట్టే బంగారం వారిదేనా? అని ఆరా తీయడం సహా అందుకు సంబంధించిన ఆధారాలను విధిగా సమర్పించాలనే నిబంధన తీసుకురాబోతుంది ఆర్‌బీఐ. గోల్డ్ లోన్ జారీ చేయాలంటే తాకట్టు బంగారం తమదేనని వినియోగదారులు కంపల్సరీగా ఆధారాలు ఇవ్వాలి. ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ సహా కస్టమర్ల బ్యాంక్ గ్రౌండ్‌ను వెరీఫై చేసుకున్నాకే రుణాలు ఇవ్వాలని బ్యాంక్‌లకు ఆర్‌బీఐ ఆదేశాలు జారీ చేయబోతుందని తెలుస్తోంది. ఇక నుంచి ఇలా బంగారం తాకట్టు పెట్టగానే అలా రుణం జారీ చేయడం ఉండదు. ఎవరు? ఏ అవసరం కోసం లోన్ తీసుకుంటున్నారు? తాకట్టు పెట్టే బంగారం వారిదేనా? ఇలాంటి వివరాలన్నింటిని విధిగా తీసుకోవడం సహా ఏ పర్పస్ కోసం లోన్ తీసుకుంటున్నారో..అందుకోసమే నగదు వాడుతున్నారా?లేదా ?అని చెక్ చేసేలా విధివిధానాలు రాబోతున్నాయి. గోల్డ్ లోన్ తీసుకునే వారికి 20వేలకు మించి నగదు చేతికి ఇవ్వవద్దని , 20వేలకు మించి బ్యాంక్ అకౌంట్ ద్వారా ట్రాన్సాక్షన్ జరగాలని ఇప్పటికే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ..%చీదీఖీజ%లను ఆదేశించింది ఆర్‌బీఐ. గోల్డ్ లోన్ మంజూరు చేసే క్రమంలో బంగారం విలువ నిర్ధరణతో పాటు ప్రాసెసింగ్ రుసుములు, వడ్డీ విషయంలో వేర్వేరు పద్ధతులను ఆర్థిక సంస్థలు అనుసరిస్తున్నట్లు ఆర్‌బీఐ దృష్టికొచ్చింది. ఒకే పాన్‌కార్డుపై ఒకే ఏడాది అనేకమార్లు గోల్డ్ లోన్ చేయడం, డిఫాల్టర్లకు సమాచారం ఇవ్వకుండానే వారు తాకట్టు పెట్టిన బంగారాన్ని వేలం వేయడం వంటి అంశాలను ఆర్‌బీఐ తీవ్రంగా పరిగణించింది. వీటన్నింటిపై సెవన్‌మెన్ కమిటీని ఏర్పాటు చేసింది. 16 నెలల పాటు సదరు కమిటీ గోల్డ్ రుణాల్లో జరుగుతున్న అవకతవకలను క్షుణ్ణంగా పరిశీలించింది. కమిటీ నివేదిక ఆధారంగా గోల్డ్ లోన్స్‌పై స్పష్టమైన గైడ్‌లైన్స్ ఇవ్వాలని నిర్ణయించింది ఆర్‌బీఐ. హోం లోన్ల మాదిరిగానే గోల్డ్ లోన్లకు కూడా టాప్ అప్ లోన్ల ఇవ్వడం సహా థర్డ్ పార్టీల జోక్యంపై ఆర్‌బీఐ ఆగ్రహం వ్యక్తం చేసింది.. గోల్డ్ లోన్ విషయంలో బ్యాంకులు ఆర్థిక సంస్థలు ఒకే తరహా విధానాలు పాటించడం లేదని గుర్తించింది . గోల్డ్ లోన్ , రికవరీకి సంబంధించి బ్యాంకులు,ఇతరాత్ర ఆర్థిక సంస్థలన్నీ ఒకే తరహా విధివిధానాలు పాటించేలా చర్యలకు సిద్ధమవుతోంది ఆర్‌బిఐ . గోల్డ్‌లోన్ జారీ లో జరుగుతోన్న అవకతవకాలను అరికట్టడం సహా కస్టమర్ల ప్రయోజనాలను పరిరక్షించాలే కొత్త విధివిధానాలపై ఆర్‌బిఐ దృష్టిసారించింది.కొత్త గైడ్‌లైన్స్ త్వరలోనే అమల్లోకి వచ్చే అవకాశం వుంది.

# ఇంట్రెస్టింగ్ గా 'కేరళ క్రైమ్ ఫైల్స్ -2' ట్రైలర్!




ఓటీటీ వేదిక ఆశ్చర్యపోయే కంటెంట్ తో అలరిస్తునంది. వెబ్ సిరీస్ లు...డాక్యుమెంటరీలతో హాలీవుడ్ సినిమాల్ని మించి తీస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్లు, సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ లకు మంచి ఆదరణ దక్కుతుంది.

దీంతో ఈ తరహా కంటెంట్ కి నవతంరం మేకర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. గత ఏడాది డిస్నీ హాట్ స్టార్ వేదికగా రిలీజ్ అయిన కేరళ క్రైమ్ ఫైల్స్ థ్రిల్లర్ ప్రియుల్ని ఓరేంజ్ లో అలరించింది. అహ్మద్ కబీర్ దర్శకత్వంలో రూపొందిన సిరీస్ ఆద్యంతం సరికొత్త అనుభూతిని పంచింది. అజు వర్గీస్, లాల్ , జిన్ షాన్, నివాస్ వాలిక్కును లాంటి నటులతో తమదైన నటనతో థ్రిల్లర్ ప్రియుల్ని అలరించారు. తాజాగా ఇప్పుడా సిరీస్ కు కొనసాగింపు గా - కేరళ క్రైమ్ ఫైల్స్ : ది సెర్చ్ ఫర్ సీపీవో అంబిలి రాజు 2 - సిద్ధమైంది. ఈసారి మరో సరికొత్త క్రైమ్ కథాంశంతో రూపొందింది.

తాజాగా ఈ సిరీస్ ట్రైలర్ జియో హాట్ స్టార్ లో రిలీజ్ అయింది. తిరువనతపురం జిల్లాలో ఐదుగురు ఎస్ హెచ్ వోలు వేర్వేరు స్టేషన్లలో 12 మంది సివిల్ పోలీసులు ఈరోజు సస్పెండ్ అయ్యారంటూ ఆసక్తికరంగా ట్రైలర్ మొదలవుతుంది. ఆ పోలీసులు ఎందుకు సస్పెండ్ అయ్యారు? వారంతా ఎవరిని వెతుకు తున్నారు? చివరికి వారు దొరికారా? లేదా? అన్నది కథగా తెలుస్తుంది. ప్రపంచం అంతే సర్. క్రిమినల్స్ మంచిగా ఉండాలని మనం అనుకోకూడదు? అంటూ సంస్పెడ్ అయిన పోలీస్ చెప్పే డైలాగ్ ట్రైలర్ చివర్లో ఆకట్టుకుంటుంది.

మంచికి...చెడుకి జరుగుతోన్న సారాశంగా ట్రైలర్ హైలైట్ అవుతుంది. బీజీఎమ్ ఆసక్తికరంగా ఉంది. కొత్త సిరీస్ లో అదనంగా చాలా కొత్త పాత్రలు కనిపిస్తున్నాయి.

వాటిని ముడిపెట్టిన తీరు రక్తి కట్టిస్తుంది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'రాజాసాబ్' టీజర్ డేట్ ఫిక్సయ్యిందా



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'రాజాసాబ్' అప్ డేట్ విషయంలో ఎదురు చూసి చూసి అభిమానులు కూడా నీరసించిపోయారు. ఏప్రిల్ లో రిలీజ్ అవుతుందన్న చిత్రం రిలీజ్ కాకపో వడంతో? ఆ సినిమా గురించి మళ్లీ పెద్దగా డిస్కషన్ కూడా జరగలేదు. రిలీజ్ అయినప్పుడే చూసుకుందాం అన్న ధోరణిలో అభిమానులంతా సైలెంట్ అయిపోయారు. చివరికి సన్నివేశం రాజుగారు అన్నట్లు 'గేమ్ ఛేంజర్' రిలీజ్ అయినప్పుడే అవుతుందులే అన్నట్లు మారిపోయింది. అప్పటి నుంచి సినిమా గురించి సోషల్ మీడియాలో కథనాలకు పుల్ స్టాప్ పడింది. చివరికి ఈ చిత్రం ఈ ఏడాది కూడా రిలీజ్ కాదని వచ్చే ఏడాదే రిలీజ్ అంటూ కొత్త కథనాలు మొదలయ్యాయి. తాజాగా 'రాజాసాబ్' అభిమానులకు ఓ గుడ్ న్యూస్. ఈ సినిమా టీజర్ జూన్ 6న రిలీజ్ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో టీజర్ ఎలా ఉండబోతుంది? అన్న ఆసక్తి అభిమానుల్లో మొదలవ్వడం ఖాయం.

మరి ఈ టీజర్ మారుతి ఎలా సిద్ధం చేస్తున్నాడు? అన్నది చూడాలి. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే ప్రభాస్ లుక్...కొన్ని గ్లింప్స్ రిలీజ్ అయ్యాయి. వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. మారుతి కంటెంట్ పై వాటితోనే బజ్ తీసుకొచ్చాడు. కానీ సినిమా డిలే అయ్యే సరికి ఆ బజ్ కూడా తగ్గిపోతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయిందా? లేదా? అన్నది కూడా సరైన క్లారిటీ లేదు. మేకర్స్ దీనిపై కూడా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.

రిలీజ్ కు కారణం పోస్ట్ ప్రొడక్షన్ ఆలస్యమంటూ మరో కారణం కూడా తెరపైకి వస్తుంది. దీంతో ఏది నిజమో? ఏది అబద్ధమో అర్థం కానీ సన్నివేశం ఏర్ప డుతుం ది. మరి టీజర్ రిలీజ్ తో నైనా సినిమాకి సంబంధించి పూర్తి అప్డేట్ ఇస్తారా? అన్నది చూడాలి.

# జాకీచాన్-శింబు కాంబినేషన్ ఊహించారా?




ఇటీవలే ముంబై వచ్చిన జాకీ చాన్ బాలీవుడ్ లో పూర్తిస్థాయిలో ఓ సినిమా చేయాలని ఉందని ఓపెన్ అయిన సంగతి తెలిసిందే. అయితే ఛాన్స్ బాలీవుడ్ లో రాలేదు కానీ మాలీవుడ్ లో మాత్రం వచ్చినట్లు కనిపిస్తుంది. జాకీ చాన్ - శింబు హీరోలుగా మాలీవుడ్ లో ఓ చిత్రం తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది.

దీనికి జ్యూడ్ అంథోనీ జోసెఫ్ దర్వకత్వం వహిస్తున్నాడు. ఇందులో ఓ కీలక పాత్రలో కంప్లీట్ స్టార్ మోహన్ లాల్ పోషిస్తున్నట్లు సమాచారం. ఆ సంగతి పక్కన బెడితే అనూహ్యంగా ఈ కాంబినేషన్ తెరపైకి రావడం నెట్టింట సంచలనంగా మారింది. భారతీయ చిత్రాల్లో నటించాలని ఉందని జాకీచాన్ చాలా సందర్భాల్లో ఇండియా వచ్చినప్పుడు చెప్పారు. కానీ సీరియస్ గా ఆయన ముంబైలో ఉండి ప్రయత్నాలు చేసింది లేదు. అయితే కొన్ని ఒకటి రెండు చిత్రాల కోసం జాకీచాన్ బాలీవుడ్ నిర్మాణ సంస్థల భాగస్వామ్యంలో చేసారు. కానీ అవి పెద్దగా ఆడలేదు.

ఆ తర్వాత ఆయన భారతీయ చిత్రాలపై దృష్టి పెట్టలేదు. తాజాగా కరాటే కిడ్ లెజెండ్స్ ప్రచారంలో భాగంగా హిందీ సినిమా ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలో రిలీజ్ చేస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళం, ఇంగ్లీష్ లో రిలీజ్ అవుతుంది. జాకీచాన్ అంటే భారత్ లో అన్ని భాషలకు సుపరిచితుడే.

విదేశీ నటుడైనా? గ్రామాల్లోనూ జాకీ చాన్ అంటే ప్రత్యేకమైన గుర్తింపు. అలాంటి నటుడితో శింబు కలవడం అన్నది ఆసక్తికరం. శింబు కెరీర్ విషయంలో సరైన అవకాశాలు ఇప్ప డిప్పుడే అందుకుంటున్నాడు. థగ్ లైఫ్ లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా తర్వాత శింబు ఇమేజ్ రెట్టింపు అవుతుంది అనే అంచనాలున్నాయి. ఇంతలోనే జాకీఛాన్ తో సినిమా శింబు సినిమా అనే ప్రచారం పీక్స్ కు చేరుతుంది.

# సినిమా చిత్రం

## హీరోలందరి టార్గెట్ 'జూన్'..ఎవరి దమ్మెంత?

సినిమా రిలీజ్ ల విషయంలో సన్నివేశం ఎలా ఉంటుందంటే? అయితే అతి వృష్టి లేకపోతే అనావృష్టి అన్నట్లే కనిపిస్తుంది. రిలీజ్ అయితే అన్ని సినిమాలు ఒకే సారి రిలీజ్ అవుతాయి. లేదంటే రిలీజ్ లు లేక థియేటర్లన్నీ వెలవెలబోతుంటాయి. ఇప్పటివరకూ థియేటర్ వెళ్లి చూద్దామంటే ఒక్క సరైన సినిమా కూడా కనిపించలేదు. రిలీజ్ లు అన్ని కూడా జూన్ లోనే ఉన్నాయి. సినిమా సినిమా కి వారం గ్యాప్ ఉన్నా? నెలంతా సినిమాలు ఉండటం అన్నది చాలా వరకూ నష్టంగానే ఉంటుంది. రిలీజ్ అనంతరం పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే జనాలంతా కుదిరిన రోజు సినిమా కు వెళ్లే అవకాశం ఉంటుంది. అదే అన్ని సినిమాలు హిట్ టాక్ తెచ్చుకుంటే? ఆ తర్వాత థియేటర్లు సర్దుబాటు కాక ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తలెత్తుంటాయి. హిట్ టాక్ తెచ్చుకున్న సినిమాలకు కలెక్షన్లు తక్కువగా ఉంటున్నాయి అంటే కారణం పోటీ ఉండటం...థియేటర్లు సవ్యంగా సర్దుబాటు కాకపోవడంతోనే అన్నది తెలిసిందే. తాజాగా రేపు బైరవం, షష్టిపూర్తి సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. .

మహేష్ 'ఖలేజా' కూడా రీరిలీజ్ అవుతుంది. ఈ సినిమాకు టికెట్లు బాగానే బుక్ అవుతున్నాయి. 'థగ్ లైఫ్' జూన్ 5న భారీ అంచనా ల మధ్య రిలీజ్ అవుతుంది. వారం రోజుల్లోనే 12న 'హరిహరవీరమల్లు' రిలీజ్ అవుతుంది.ఇది రిలీజ్ అయిందంటే 'థగ్ లైఫ్' కి థియేటర్లు తగ్గిపోతాయి.s ఆ ప్రభావం 'భైరవం' పై కూడా పడుతుంది. ఈ రెండు సినిమాలకు పాజిటివ్ టాక్ వచ్చినా వీరమల్లు కారణంగా కొన్ని మేజర్ థియేటర్లు కోల్పోవల్సి వస్తుంది.

అటుపై మరో వారంలో జూన్ 20న 'కుభేర' రిలీజ్ అవుతుంది. అప్పుడు పరిస్థితి మరింత జఠిలంగా మారుతుంది. ఈసినిమా కూడా భారీ అంచనాల మధ్య రిలీజ్ అవుతుంది. అప్పుడు వీరమల్లు కూడా లైన్ క్లియర్ చేయాల్సి ఉంటుంది. ఆపైవారం అంటే జూన్ 27న మంచు విష్ణు 'కన్నప్ప' పాన్ ఇండియాలో రిలీజ్ అవుతుంది. ఇలా జూన్ లో వరుసగా రిలీజ్ లు ఉండటంతో? థియేటర్ల సర్దుబాటు ఎలా జరుగుతంది? అన్నది ఆసక్తికరంగా మారింది.




## రెండు క్లైమాక్సులు కన్ఫ్యూజ్ చేయవా?



ఇటీవలే - హౌస్ ఫుల్ - ఫ్రాంఛైజీ నుంచి కొత్త సినిమా ట్రైలర్ విడుదలై బంపర్ హిట్టయింది. ఈ ట్రైలర్ సినిమాపై ఉత్కంఠను పెంచింది. ఒక గంటలోపు ఇది 9 లక్షల వీక్షణలను పొందింది. ఇది 163 నిమిషాల రన్‌టైమ్‌తో హౌస్‌ఫుల్ ఫ్రాంచైజీలో సుదీర్ఘ నిడివి ఉన్న చిత్రమని తెలుస్తోంది.

జూన్ 6న సినిమా రిలీజ్ కానుండగా, ఈ సస్పెన్స్ మిస్టరీ, కామెడీ డ్రామా సినిమాకి రెండు క్లైమాక్సులు ఉంటాయని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇందులో చివరి వరకూ హంతకుడు ఎవరు? అనేది ఎవరికీ తెలీదట. ఇలాంటి సస్పెన్స్ ఇంతకుమునుపు ఎన్నడూ ప్రేక్షకులు అనుభవించి ఉండరు అని చెబుతున్నారు. ఇందులో అక్షయ్ కుమార్, రితేష్ దేశ్‌ముఖ్ ,అభిషేక్ బచ్చన్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాని హౌస్‌ఫుల్ 5 , హౌస్‌ఫుల్ 5... అనే రెండు పేర్లతో రిలీజ్ చేస్తారట. ఈ చిత్రానికి రెండు క్లైమాక్సులు ఉన్న విషయాన్ని సాజిద్ నడియాడ్ వాలా స్వయంగా రివీల్ చేయడం ఆసక్తిని పెంచింది. ఒక రకంగా రెండు క్లైమాక్సులు అనే కాన్సెప్ట్ నిజంగా ఆశ్చర్యం కలిగించేది. మిస్టరీ థ్రిల్లర్ హాలీవుడ్ రేంజులో ప్రేక్షకుల్ని కుర్చీ అంచుకు కట్టిపడేస్తుందని చెబుతున్నారు. అయితే రెండు క్లైమాక్సులు దేనికి? అంటే...

కచ్చితంగా దక్షిణాది ప్రేక్షకుల్ని దృష్టిలో ఉంచుకుని క్లైమాక్స్ కి రెండో ఆప్షన్ ఇచ్చారా? అన్న చర్చా సాగుతోంది. ప్రేక్షకుల అభిరుచి మేరకే మేకర్స్ తెలివిగా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చు. మరో ఐదారు రోజులు ఆగితే దీనిపై థియేటర్లలోనే ఆడియెన్ కి క్లారిటీ వచ్చేస్తుంది. వెయిట్ అండ్ సీ..

## అందాల రష్మిక.. చీర ఎవరిచ్చారు? పిక్స్ ఎవరు తీశారు?



హీరోయిన్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తున్న విషయం తెలిసిందే. రకరకాల ఔట్ ఫిట్స్ లో ఫోటోలు దిగి సందడి చేస్తుంటారు. అటు ట్రెడిషనల్.. ఇటు మోడ్రన్ గా అలరిస్తుంటారు. రీసెంట్ గా ఆనంద్ దేవరకొండ సినిమా లాంచ్ ఈవెంట్ కు పసుపు, ఎరుపు, ఆరెంజ్ కలర్స్ ఉన్న చీరలో అటెండ్ అయ్యారు. ఆ తర్వాత అదే చీరతో దిగిన పిక్స్ ను షేర్ చేశారు రష్మిక. రకరకాల పోజులు ఇచ్చారు. అదే సమయంలో ఆమె ఇచ్చిన క్యాప్షన్ హాట్ టాపిక్ గా మారింది. "ఈ పిక్స్ లో నాకు ఇచ్చినవి, విలువైనవి అన్నీ ఉన్నాయి. ఇష్టమైన 3 రంగుల చీర, అది ఇచ్చిన స్పెషల్ లేడీ, ఫోటో తీసిన వ్యక్తి, ఇష్టమైన ప్లేస్ అన్నీ ఉన్నాయి" అని క్యాప్షన్ ఇచ్చారు. దీంతో ఇంకేముంది.. రష్మిక పిక్స్ తో మరోసారి ఆమె లవ్ మ్యాటర్ పై చర్చ ఊపందుకుంది. ఎందుకంటే విజయ్ దేవరకొండతో ఆమె ప్రేమలో ఉన్నారని ఎప్పటి



నుంచో ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటి వరకు ఇద్దరిలో ఎవరూ దానికి అంగీకరించలేదు. ఫ్రెండ్స్ అనే చెబుతుంటారు. అయినా అంతా లవర్స్ అని ఫిక్సయ్యారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. అదే సమయంలో రీసెంట్ గా రష్మిక.. సోఫాపై కూర్చుని పిక్స్ దిగారు. అదే ప్లేస్ లో ఇప్పటికే విజయ్, రష్మిక, దర్శకుడు పరశురామ్ దిగిన పాత పిక్ వైరల్ గా మారింది. దీంతో రష్మిక.. విజయ్ ఇంట్లోనే పిక్స్ తీసుకున్నారని క్లియర్ గా తెలుస్తోంది. అంతే కాదు ఆయనే తీసి ఉంటారని నెటిజన్లు చెబుతున్నారు. ఆ చీర కూడా విజయ్ మదర్ ఇచ్చి ఉంటారని అనుమాన పడుతున్నారు. వారిద్దరూ ప్రేమలో ఉండటం నిజమేనని అంటున్నారు. ఇంకెప్పుడూ చెబుతారని క్వశ్చన్ చేస్తున్నారు. ఇప్పటికే లేటైంది.. చెప్పండి అని అడుగుతున్నారు. మొత్తానికి రష్మిక పోస్ట్ చేసిన పిక్స్ అండ్ క్యాప్షన్ మరోసారి లవ్ కహానీ కోసం మాట్లాడేలా చేశాయని చెప్పాలి. కాగా,



విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న.. ఫస్ట్ టైమ్ గీతా గోవిందం మూవీలో నటించారు. అప్పట్లో ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. వారిద్దరి మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయింది. ఆ తర్వాత డియర్ కామ్రేడ్ మూవీ కోసం మరోసారి జతకట్టారు. అలా వారి కాంబినేషన్ కు స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉంది. వారంతా రీల్ కపుల్.. రియల్ కపుల్ గా మారాలని కోరుకుంటున్నారు. మరేం జరుగుతుందో వేచి చూడాలి.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620